TELUGU

VOLUME TWENTY SEVEN

# The Voice of Truth

# సత్యవాణి

## International


దేవుడొకరున్నారు ... 11

లేఖనముల అధికారము ... 30

దేవుని రాజ్యము ... 35

ఆ తొమ్మండుగురు ఎక్కడ? ... 57

ఇంతకు ముందు నుండి ... 74

మరణమనగా ... 85





వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, తూ॥గో॥జిల్లా., ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

**ఒక్క మాట:**

"యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను."


## STAFF :

***Editor*** : Byron Nichols
***Associate Editors*** : Jerry Bates, Louis Rushmore
***Layout Editors*** : Betty Burton Choate, Bonnie Rushmore
***Typesetting*** : Akash Printers
***Computer Consultant*** : Joshua Gootam
***Promotion*** : Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon
***Associate Editors for Foreign Editions*** :
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



The Voice of Truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation, U.S.A.

**వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్**

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader'srequests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
Woodson
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam


**THE CHURCHES OF CHRIST SALUTE YOU (Romans 16:16).**

## VOICE OF TRUTH INTERNATIONAL VOLUME - 27

# విషయ సూచిక


దేవుని గ్రంథము:

| | | |
|---|---|---|
| దేవుడొకడున్నారు | ... | 11 |
| దేవుడు | ... | 15 |
| పరలోకమందున్న మన తండ్రి | ... | 18 |
| దేవునికి అసాధ్యమైనది ఏమైనా యున్నదా? | ... | 20 |
| దూతలు | ... | 22 |

దేవుని వాక్యము

| | | |
|---|---|---|
| నీ వాక్యమే సత్యము | ... | 25 |
| మానవునికి అవుసరమైనవి | ... | 27 |
| లోపల నాటబడిన వాక్యము | ... | 28 |
| లేఖనముల అధికారము | ... | 30 |
| దేవుని వాక్యమును పాడుచేయవద్దు | ... | 32 |

సంఘము

| | | |
|---|---|---|
| దేవుని పునాది | ... | 34 |
| దేవుని రాజ్యము | ... | 35 |
| మనమేల క్రీస్తు సంఘ సభ్యులమైతిమి? | ... | 43 |
| ఆయనయందు మీరు సంపూర్ణులైయున్నారు | ... | 45 |

క్రైస్తవ జీవితము

| | | |
|---|---|---|
| దేవుని ప్రజలు ధరించవలసిన నామమేది? | ... | 47 |
| కలిసి పిలువబడితిమి | ... | 48 |
| ఆయన రాజ్యమును మొదట వెదకాలి | ... | 50 |
| నీ నామము స్తుతించెదను | ... | 53 |
| తేలిన ఫలితార్థమిదే | ... | 55 |
| ఆ తొమ్మండుగురు ఎక్కడ? | ... | 57 |
| సరియైన పద్ధతిలో | ... | 61 |

రక్షణ

| | | |
|---|---|---|
| నీ వినికిడి యెట్లున్నది? | ... | 63 |
| సిలువపైనున్న దొంగ బాప్తిస్మము పొందెనా? | ... | 64 |
| క్రీస్తును గూర్చి మీరేమనుకొనుచున్నారు? | ... | 66 |
| రొట్టె వలన మాత్రమే కాదు | ... | 68 |
| క్రైస్తవ్యమనగా యేమి? | ... | 70 |
| నేను మరచిపోను | ... | 72 |
| ఇంతకు ముందునుండిగాని..... | ... | 74 |

బైబిలు వ్యక్తులు


| | | |
|---|---|---|
| మనము యాజకులము | ... | 76 |
| యెహోవా సేవకుడు | ... | 78 |
| నిష్ప్రయోజకులైన దాసులా? | ... | 80 |
| దానియేలు | ... | 82 |

ప్రత్యేకాంశములు:

| | | |
|---|---|---|
| మరణము యొక్క అష్టచిత్రములు | ... | 83 |
| మరణమనగా | ... | 85 |
| సమృద్ధిజీవము | ... | 88 |
| జీవితముయొక్క విలువ గుర్తించుట | ... | 90 |
| దేవుని హస్తము | ... | 91 |
| నమ్మకమైన దేవుని బిడ్డలు | ... | 93 |
| ఇంతగొప్ప రక్షణను నిర్లక్ష్యము.... | ... | 94 |

**Editorials:**

| | |
|---|---|
| Decisions, Decisions ...... | 3 |
| God is not unjust...... | 5 |
| Left Behind..... | 8 |



# Decisions, Decisions

*Byron Nichols*

The Bible speaks of many decisions, some that have been made and others that have yet to be made. Some people make decisions much more swiftly than others. Some have the ability to weigh the "pros and cons" with more ease and confidence than the rest of us. Some are more observant of information that is pertinent to the decision at hand.

However, not all swift decision-makers use wisdom in reaching their decisions. Many, unfortunately, are overly impusive in making some decisions. We have all made some purchases rather hurriedly that we later regretted, haven't we? That isn't necessarily all bad, though, because if we will let them, our mistakes can help us to become more careful and less impulsive in our decision-making.

Then there are those folks who seem afraid to make a decision. It is difficult for them to make a purchase, but the same reluctance is true in deciding whether to seek or accept a new job, choose to remain single or to look for someone to marry, etc. Like it or not... there are many decisions in this life that we must make, and so we need to make those decisions with as much wisdom as possible.

**Decisions have to be made every day.** For example: How will I use this day? Will I attempt to encourage others? Will I give any attention to the needs of others? Will I try to grow spiritually myself?

**Some decisions are more serious or critical than others.** Whether I shave before or after breakfast is not as important as whether I show up for work at the appointed time. Checking whether the car needs to be washed is not as serious as making sure it has sufficient gas in the tank to get me to where I need to go.

Making decisions that can enhance the likelihood of my eternal salvation are much more vital than making decisions regarding my physical apperance. Please notice some crucial decision-making when Jesus

asked, ***"For what profit is it to a man if he gains the whole world, and loses his own soul? Or what will a man give in exchange for his soul?"*** (Matthew 16:26).

**Decisions carry consequences.** The choosing of our friends can have eternal consequences. Choosing God-fearing Christians as our friends can bear wonderful spiritual fruit, but choosing as close friends those who have little or no concern about God and who have no interest in serving Him can easily cause us to drift farther and farther away from the Lord.

We have a great deal to do with our own well-being and our relationship with God. James tell us, ***"Draw near to God and He will draw near to you"*** (James 4:8). Then in verse 10 he adds, ***"Humble yourselves in the sight of the Lord, and He will lift you up."***


The Bible likens our manner of life to a farmer sowing seed in preparation or in anticipation of a crop. It is our decision as to what kind of seed we sow, as well as to the quantity that we sow. We need to heed the words of Paul in Galatians 6:7-9, which read, **"Do not be deceived, God is not mocked; for whatever a man sows, that he will also reap. For he who sows to his flesh will of the flesh reap corruption, but he who sows to the spirit will of the spirit reap evelasting life. And let us not grow weary while doing good, for in due season we shall reap if we do not lose heart."**

Paul makes it quite clear that ***we*** make the decision as to what kind of seed we are going to sow. However, he makes it equally clear that regardless of which kind of seed we decide to sow, we ***will*** reap a harvest- either a harvest of earthly corruption or a spiritual harvest of everlasting life. I ask you, ***"How difficult should it be to make that decision?"***

Most folks want to be able to make their own decisions, to make their own choices. That's the way God made us, with freewill. That's just fine as long as we understand what a great responsibility we have in making our decisions. We must not forget that decisions carry consequences, and sometimes those consequences are irreversible; they cannot be undone.

When we lie down at night, we need to review our day and the decisions that we made in it, whether they were good, not so good, or even bad. They will have their consequences. Repentance and prayer can result in forgive ness of our sinful decisions, but that still does not eliminate all of the consequences that can result from our decisions.

Let's all pray fervently and frequently for wisdom as we make our decisions throughout our lives, here, so that we may be able to enjoy eternity.



# God Is not Unjust

*Jerry Bates*

In Hebrews 6:10, we find the inspired writer wrote some very encouraging words. **"For God is not unjust to forget your work and labor of love which you have ministered to the saints, and do minister."** The recipients of this letter were discouraged. Previously in this same chapter, the writer warned them of the dangers of apostasy. Then in verse 9, he expressed his confidence that they would continue living faithfully, and he penned words of encouragement. These words should encourage us as well, because they remind us of the faithfulness of God. Let us briefly think about these words.

**We find the assurance that God is not unjust.** God does not change His mind or revoke His promises. In contrast to man, God always keeps His promises. Man changes his mind for three main reasons. Since we cannot predict the future, we sometimes have to adapt to new situations. Nothing, however, takes God by surprise. Sometines our plans are hindered by someone or some thing more powerful. There is nothing more powerful than God, so this cannot be true of God. Thirdly, man changes his mind due to covetousness because he thinks he can get a better deal. Again, we see that this cannot be true of God . Moses wrote in Numbers 23:19, **"God is not a man, that He should lie, nor a son of man that He should repent. Has He said, and will He not do? Or has He spoken, and will He not make it good?" Furthermore, the psalmist penned, "My convenant I will not break, nor alter the word that has gone out of My lips"** (Psalm 89:34). God wants us to know that we can trust Him completely and the writer of Hebrews continued to emphasize

that in Hebrews 6:13-18.

**God in not unjust to forget.** This carries the idea of simply neglecting to do something. We know that man often forgets and needs to be reminded. Not only does man forget, but he frequently neglects to do what he knows he should do. We see this idea in the Book of Hebrews. These Christians were warned against neglecting their salvation (Hebrews 2:3). They had neglected to grow as they should have (5:12). They were encouraged not to neglect to show hospitiality (13:2). However, God does not forget. God sees even the smallest act of kindness and love, such as simply giving a cup of cold water in His name (Mathew 10:42), and He certainly will not simply neglect to keep His promises. Isaiah emphasized this fact when he compared God to a mother and her baby. **"Can a woman forget her nursing child, and not have compassion on the son of her womb? Surely they may forget, yet I will not forget you"** (Isiah 49:15).

On the other hand, God does forget some things. For instance, God forgets our past sins. **"I, even I, am He who blots out your transgressions for my own sake; And I will not remember your transgressions for My own sake; And I will not remember your sins"** (Isaiah 43:25). In Hebrews 8:12, the writer quoted Jeremiah 31:34, **"...their sins and their lawless deeds I will remember no more."** Thus, we can be assured that when God forgives, those sins are gone forever. This is often in contrast with the habits of men. Shakespeare once wrote, "The evil that men do lives after them; the good is oft interred with their bones." God remembers our good deeds and forgets our sins. What a blessing this is!

**God is not unjust to forget our labor of love.** These are deeds done out of love with no hope of recompense. This is love shown toward Christ; yet, the deeds are administered to fellow Christians in need. When one cares for fellow saints, he is also caring for Christ (Matthew 25:40). These Christians are called saints. One does not have to be dead to be a saint, nor does the word refer to a super-spiritual person. All Christians are saints, that is, one consecrated or set apart for God's service. These Christians had performed such loving service in the past and were continuing to do so, but they



needed words of encouragement, words to remain them that their labor was not in vain.

God would remember their loving kindness shown to fellow saints. ***"For the eyes of the Lord run to and fro throughout the whole earth, to show Himself strong on behalf of those whose heart is loyal to Him"*** (2 Chronicles 16:9). God took note of Cornelius' desire to please Him even in his unsaved state (Act 10:4). How much more will He take note of His children's efforts to serve Him? These words should encourage us as well. It is easy to get discouraged and wonder if it is all worthwile. We sometimes ask, "Does anyone care?". Man might not, but we can rest assured that God sees, and He cares. Never should we be discouraged by thinking that our deeds are being overlooked.

# Left Behind

*Louis Rushmore*



The real ***left behind*** are not the supposed post-premillennial rapture refuse of ungodly souls per that anti-biblical and unscriptural manmade, denomi national doctrine that has been and continues to be so popular with the majority of the religious crowd in Christendom. The **real left behind** are the survivors whose parents, children, spouses, other family members or friends have passed away. "We who are alive and remain". (1 Thessalonians 4:15) have been ***left behind,*** and we grieve. The severity of our grief varies from person to person, differs respecting who it is that left us behind (e.g., acquaintance, friend, grandparent, sibling, aunt or uncle, spouse, child, etc.,) and fluctuates in keeping with the depth of the relationship we enjoyed with the deceased (i.e., the closer the relationship and the more love exchanged). In any case, we grieve because we have been ***left behind*** by our loved ones.

We who have been ***left behind*** find ourselves overwhelmed with a myriad of often simultaneous and involuntary feelings. There is that biting, overshadowing umberella of loneliness and a sense of abandonment. At the same time there is the stifling and stuffy delirium of sadness and depression that leads us to throw away formely held human and earthly aspirations as though there is little left for which to live and expectation of ever enjoying anything again or even any longer maintaining a longing for life. Life, death and eternity become the only realities. An

embarrassing spontaneous bitterness arises, really with no one or anything toward which to direct it, though some mourners fashion the object of their resentment in the form of the departed loved one or even at God. Collectively, such an emptiness and void in the lives of those who are ***left behind*** is a dark, bottomless pit of misery.

What are we to do? **First,** acknowledge that the pain of our losses likely will never go away, but that with the passing of time the ***unbearable pain*** presently borne will eventually ***become more bearable.*** **Secondly,** observe that death has distinguished for us between things that don't really matter and what really matters (i.e., things spiritual and relating to eternity). **Thirdly,** filling one's life with Christian service and routine will provide automated purpose and direction to help us through the mumbling period when we lack sufficient ethusiasm to be thoughtful and reflective in our daily lives. Christian service, routine (e.g., exercise, time to eat, sit on the back porch before retiring for the night, etc.) and duty will get us out of our beds to which perhaps we would rather like to retreat and stay for the next hundred years.

**Fourthly,** look for the opportunities in the single life to accentuate one's value to our Lord Jesus Christ as fruitful servants.

**There is a difference between a wife and virgin. The unmarried woman cares about the things of the Lord, that she may be holy both in body and in spirit. But she who is married cares about the things of the world- how she may please her husband. And this I say for your own profit, not that I may put a leash on you, but for what is proper, and that you may serve the Lord without distraction."** (1 Corinthians 7:34,35 NKJV)

**Fifthly,** we who have been ***left behind*** can harbor an internal, personal hope of reacquainting ourselves with the souls who have parted from us. **"But now he is dead; why should I fast? Can I bring him back again? *I shall go to him,* but he shall not return to me"** (2 Samuel 12:23). Yet, the relationship will not be the same as it was; for instance,

there are no marriages in heaven (Mathew 22:24-30), but marriage is an earthly reationship dissolved at death (Romans 7:2). **Sixth,** ***"We who are alive and remain"*** can rejoice by remembering the years during which we were able to treasure the association with our loved one, thanking God for that. **Seventh,** some of us may find the sweet comfort of renewed companionship by entertaining a new- but not a repacement- love. For some, that will involve remarriage with God's blessing (Romans 7:2,3; 1 Corinthians 7:39; 1 Timothy 5:14). ***"Then Isaac brought her into his mother Sarah's tent; and he took Rebekah and she became his wife, and he loved her. So Isaac was comforted after his mother's death"*** (Genesis 24:67).


Eighth, we who have been ***left behind*** have every reason to take to heart more fully in our thoughts and plans the biblical phrase, *"if the Lord wills"* (James 4:15; 13-16). Make plans, but do so with the full realization that God may overrule us. **Ninth,** if not completely subsides in this life, our tears will be removed in the heavenly hereafter where there is no death (Revelation 21:4). **Tenth,** the sheer joy of heaven will sufficiently overshadow our current sorrows, no matter how deeply they are felt on this terrestrial sphere (Matthew 13:14).

Comparatively speaking, life is short (Job 14:1,2; Psalm 90:10;1 Peter 1:24). **It matters not as much how long we live,** but rather what we do with our lives as long as we live. We who are ***left behind*** need to live our lives fully and let God make the determination as to when we will finally be granted release (Philippians 1:20-24) to enjoy the foretaste of heavenly bliss (Luke 16:19-31). In the meantime, we who are ***left behind*** need to consign ourselves to Christian service, leaning on our Lord for the comfort that we so desperately need. That comfort is afforded to us through our Christian brethren. **"Blessed be the God and Father of our Lord Jesus Christ, the Father of mercies and God of all comfort, who comforts us in all our tribulation, that we may be able to comfort those who are in any trouble, with the comfort with which we ourselves are comforted by God"** (2 Corinthians 1:3,4).

# దేవుడొకడున్నారు!

## (There is a God)

***-Joshua Gootam***



"ఆదియందు దేవుడు భూ్యమ్యా కాశములను సృజించెను'' అను వాక్యముతో బైబిలు గ్రంథము ఆరంభమగుచున్నది. దేవుని ఉనికిని నిరూపించుటకు బైబిలు ప్రయత్నించుట లేదుగాని, చదువరి దేవుని యొక్క ఉనికిని సహజముగా అంగీకరించు వాడనే భావముతో అది లిఖించబడెను. దేవుని ఉనికిని అంగీకరించుట ఆమోదయోగ్య మైనది, న్యాయ సంబంధమైనది. ఏలయనగా "దేవుడు లేడని బుద్ధి హీనులు తమ హృదయములలో అనుకొందురు" అని అది చెప్పుచున్నది (కీర్తన 14:1).

## దేవుడు సృష్టికర్త

దేవుడు మన భౌతిక ప్రపంచాన్ని దానిలోని సమస్తాన్ని చేసారు. ఈ భౌతిక ప్రపంచమును పాలించుటకు గాను ఆయన భౌతిక సూత్రాలను, లేక ప్రాకృతిక చట్టాలను చేసారు. గనుక ప్రకృతి చట్టప్రకారమే చలించును. ఆలాగే ఆయన మానవుని నైతిక విలువల గల వ్యక్తిగా సృజించారు. అందువలన మానవుని పాలించుటకు గాను, లేదా మానవ లోకము సక్రమంగా చలించుటకుగాను ఆయన నైతిక చట్టాలను ఏర్పరచారు. దేవునితోను,

సాటిమానవులతోను సత్సంబంధము కలిగి జీవించుటకు సమైక్యత కలిగి జీవించుటకు మానవునికి నైతిక సూత్రములవుసరం. అయితే మానవుని కొరకు దేవుడేర్పరచిన ఈ నైతిక సూత్రములు పరిపూర్ణమైనవి, అధికార పూరితమైనవని మనం గ్రహించాలి. అందువలన వాటికి సంపూర్ణ విధేయత చూపించబడాలి. మానవునికేది శ్రేష్టమో దేవుడెరుగును గనుక, ఎప్పుడైనను, ఏకాలమందైనను కూడ మానవుడు దేవుని చట్టాలకు కలుపుట గాని, తీసి వేయుటగాని, మరొక దానిని వాటి స్థాన మందుంచుట గాని చేయరాదు.


ఆలాగే, దేవుని సృష్టిని కూడ మనం పరికించాలి. అందువలన ప్రతి మానవుడు, నేనెక్కడి నుండి వచ్చాను? దేవుని సృష్టమువలె ఈ లోకములో నేనేమి చేయాలి? నేను చనిపోయిన తరువాత నేనెక్కడికి వెళ్లుదును? నాకేమి జరుగును? అనే ప్రశ్నలకు జవాబును వెదుకుచున్న వాడే. గనుక వీటికి జవాబిచ్చుటకు ఈ పాఠములో పూనుకొందము. మొదటిగా, మానవుడు ఎంపిక చేసుకొనే వ్యక్తిగా దేవునిచే సృజింపబడిన వాడని తెలిసికొందము. దేవుని ఉనికిని ఒక యధార్థమైన వాస్తవంగా బైబిలు అంగీకరించుచున్నది. ఈ విశ్వము యొక్క గంభీరతను, దానిలో యున్న క్రమాన్ని, జీవాన్ని మనం గమనించునపుడు, యిదంతయు ఒక ఆకస్మిక సంఘటన వలనగాని, లేదా దానికదే వచ్చిపడెనని గాని అనుకొనలేము. ఎవరో ఒకరు మనలను చేసి యుండాలి. ఆ ఎవరో ఒకరు, లేదా ఏదో ఒకటి అత్యున్నత మేధావి (Supreme Intelligent Being) అయినా అయ్యుండాలి లేదా భౌతిక లోకంలో గొప్ప ఆకస్మిక సంఘటన అయినా అయ్యుండాలి. ఆ అత్యున్నత మేధావి దేవుడే అని నమ్ముట న్యాయ సంబంధమైనది. ఆయనే మానవుని సృజించిన కర్త.

## మానవుని దేవుడు సృజించారు

రెండవదిగా, ఆసృష్టికర్త, మానవుని సృజించారు: దేవుడు మొదట ఒక పురుషుని, ఒక స్త్రీని చేసారు. ఆయన ఆదాము హవ్వలను చేసారు. ఆయన వారిని తన స్వరూపమందు తన పోలిక చొప్పున చేసారు. "దేవుడు-మన స్వరూపమందు మన పోలికెచొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను ఆకాశపక్షులను పశువులను సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు వాని సృజించెను. స్త్రీనిగాని, పురుషుని గాను వారిని సృజించెను". అని బైబిలు చెప్పుచున్నది (ఆది.కా. 1:26, 27). దేవుడు భౌతిక కాయుడు కాదు గనుక, మరియు దేవుడు ఆత్మగనుక, దేవుని ఆత్మీయ స్వరూపములో మానవుడు

సృజింపబడ్డాడు (యోహాను. 4:24). దేవుని ఆత్మీయ స్వరూపముగల మానవుడు భావాలను, ఆత్మలను మేధస్సును కలిగినవాడు. అతడు ప్రేమిస్తాడు, సంతోషిస్తాడు, దీర్ఘ శాంతము, విశ్వాసము మొదలగు భావాలను కలిగియున్నాడు. అట్లే అతడు ద్వేషిస్తాడు, కోపిస్తాడు, దుఃఖిస్తాడు కూడ. మానవుని శరీరం భౌతికం. అందువలన, మానవుడు చనిపోయినప్పుడు, "మన్నయినది వెనుకటి వలెనే మరల భూమికి చేరును; ఆత్మదాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును'' (ప్రసంగి 12:7). అందువలన ఆదాము హవ్వలనుండి నేటి వరకు యున్న మానవులందరు దేవుని ఆత్మీయ స్వరూపమందు చేయబడినవారే.

దేవుని స్వరూప మందు చేయబడి యుండుటలో ఎంపిక చేసుకొనే శక్తి కూడ ఇమిడి యున్నది. మానవుడు ఏదో ఒక దానిని ఎంచుకొనగల వ్యక్తియై యున్నాడు. ఆదాము హవ్వలే గాని, మనమే గాని ఈ ఎంపిక శక్తిని వినియోగించుకొను లాగున, మనం జీవించుచున్న ఈ లోకంలో ఆయన మనకు తరుణముల నను(గహించారు, అలాగే ఈ భౌతిక ప్రపంచాన్ని చలింపజేయుటకుగాను ఆయన ప్రకృతి సూత్రాల నేర్పరచారు. మానవుని ప్రవర్తనను అదుపులో యుంచుటకు గాను ఆయన నైతిక సూత్రములు నిచ్చారు. ఆదాము హవ్వల ప్రవర్తనను గమనించుటకు గాను ఆయన వారికిచ్చిన సూత్రాలలో "ఏదేను తోటలో మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలము లను తినకూడదు" అని ఆయన వారికి



చెప్పారు. అయితే ఆదాము హవ్వలిద్దరు దేవుడిచ్చిన ఈ చట్టాన్ని ఉల్లంఘించారు. నిషేధింపబడిన ఫలమును తిన్నారు. అట్లు చేయుట వలన దేవుని ఆజ్ఞను అతిక్రమించారు. ఆయన ఆజ్ఞకు వ్యతిరేకముగా ప్రవర్తించారు.

## దైవాజ్ఞను మీరకూడదు

దేవుని ఆజ్ఞను వ్యతిరేకించుట పాపము. అందువలన ప్రప్రథముగా పాపము లోకములో ప్రవేశించింది. మానవుని ద్వారా పాపము లోకములో ప్రవేశించింది. "ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్త మాయెను" (రోమా 5:12). ఆదాము వలన లోకములోనికి పాపము ప్రవేశించెనని ఈ లేఖన భాగము చెప్పుచున్నది. ఆదాము పాపము చేసిన మొదటి మానవుడు గనుక యిది నిజము. మానవుడు పాపము చేయుట వలన దేవుని నుండి దూరమై ఆత్మీయ మరణము నొందాడు. యిది మానవుని మొదటి దుర్వార్త. పాపము అతనికి ఒక ఘోరమైన సమస్య అయ్యింది. "మీ దోషములు మీకును, మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగు పరచెను. గనుక ఆయన ఆలకింప కున్నాడు" అని ప్రవక్తయైన యెషయా అందుకే పలికెను (యెషయా 59:1, 2).

ఆదాము హవ్వలు పాపము చేయగా ఏదేను వనమునుండి దేవుడు వారిని పంపివేసెను. వారు జీవ వృక్ష ఫలములు కూడ తీసికొని తిని నిరంతరము జీవించకుండు నిమిత్తము దేవుడు వారిని ఏదేను నుండి పంపించివేసెను (ఆది. కా. 3:22-23). అందువలన ఆదాము యొక్క పాపము వలన భౌతిక మరణము కూడ సంప్రాప్తమాయెను. అది మానవులకందరకు సంక్రమించింది. ఏలయనగా మానవజాతి జీవవృక్షము నుండి వేరుచేయబడింది, "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27). మనమందరము భౌతిక మరణాన్ని ఎదుర్కొనుచున్నాము. యిదొక ఘోరమైన సమస్య. దీనినుండి మనం బయట పడుట ఎట్లు? అయితే దేవుడొక వాగ్ధానాన్ని ఆది.కా. 3:15లో చేసారు. మనకొక రక్షకుని ఆయన వాగ్ధానము చేసారు. ఆయనే యేసు క్రీస్తు. ఆయన యందు విశ్వాసముంచి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందినవారిని ఆయన రక్షిస్తారు. నీవు క్రీస్తులో యున్న రక్షణను పొంద గోరుచున్నావా?

-జాషువా గూటం

# దేవుడు
# (The Godhead)

*-Jean Jiles Barker*

దైవత్వము (దేవుడు) లో ముగ్గురు మూర్తులున్నారని దిగువలేఖనములు సూచించుచున్నవి.

యోహాను 1:1-2 లో వాక్యమునకు దేవునికి మధ్యయున్న సంబంధమును వర్ణించుటలో రెండు వేర్వేరు వ్యక్తులున్నట్లు తెలియజేయబడినది.

"ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను" (యోహాను 1:1-2).

1. 'దేవుని యొద్ద' అనుమాటలు, దేవుని ప్రక్కను, ఆయన దగ్గర అను దానిని సూచించుచున్నది.

2. గనుక వాక్యము, తండ్రియైన దేవుడు వేర్వేరు వ్యక్తులైయున్నారు.

### సృష్టి జరిగించబడినప్పుడు బహువచనము వినియోగించబడినది

అనగా ఒకరికంటె ఎక్కువమంది అందులో పాల్గొనిరి. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది.కా 1:1). దేవుడు అనుపదముకు హెబ్రీభాషలో ఎలోహిమ్ అను పదము వినియోగించబడెను. ఎలోహిమ్ ఒక బహువచన నామ వాచకము. అనగా ఆ మాటలో ఒకరికంటె ఎక్కువ వ్యక్తులున్నట్లు సూచించబడుచున్నది.

### దిగువ లేఖనాలలో వాడబడిన నామవాచకము దేవునిలో ఒకరికంటె ఎక్కువ మూర్తులున్నట్లు గ్రాహ్యమగుచున్నది.

"దేవుడు - మనస్వరూపమందు మన పోలికెచొప్పున నరులను చేయుదము" (ఆది కా 1:26).

"అప్పుడు దేవుడైన యెహోవా- ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు ఆదాము మనలో ఒకని వంటి వాడాయెను" అనెను (ఆది.కా 3:22).

"గనుక మనము దిగిపోయి వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండ అక్కడ వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను" (ఆది.కా 11:7).

"అప్పుడు నేను ఎవనిపంపెదను? మానిమిత్తము ఎవడుపోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని" (యెషయా 6:8).

## తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు వేర్వేరు వ్యక్తులుగా యేసు బాప్తిస్మము పొందినప్పుడు ప్రత్యక్షపరచబడిరి.

"యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలోనుండి ఒడ్డునకు వచ్చెను; ఇదిగో ఆకాశము తెరువబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తనమీదికి వచ్చుట చూచెను. మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను అనుయొక శబ్ధము అకాశము నుండి వచ్చెను" (మత్తయి 3:16:17).

## ఇక్కడ ఒక్క సందర్భములో దైవత్వములోని వ్యక్తులు వేర్వేరుగా ప్రత్యక్షమగుట చూడగలము

1. యేసు బాప్తిస్మము పొందుట (కుమారుడు)
2. పరిశుద్ధాత్ముడు దిగుట
3. తండ్రి ఆకాశమునుండి పలుకుట

## గొప్ప ఆజ్ఞలో తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు వేర్వేరు వ్యక్తులుగా కనబడుదురు:

"కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి" (మత్తయి 28:19).

ఈ లేఖన భాగములో తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు, వేర్వేరు వ్యక్తులుగా ఉదహరించబడిరి. వారు ముగ్గురు ఒకే వ్యక్తిగాక, వేర్వేరు ప్రత్యేక మూర్తులుగా యున్నారు. ఈ ముగ్గురు వ్యక్తులను సంబోధించుచు వారి యొక్కయు అను పదమువాడబడెను. అంటే ఒకరితో కలసి మరియొకరు, ఒకరి తరువాత మరియొకరు అనుభావము అందులో మిళితమైయున్నది.

## యేసు మోషే ధర్మశాస్త్రమును వినియోగిస్తు ఆయనకు ఇద్దరు వేర్వేరు సాక్షులు (తానును, తండ్రియు) వున్నట్లు, తన బోధ యధార్ధమనుటకు చెప్పెను:

"ఏ అపరాధమును గూర్చియేగాని, ఏ పాపమును గూర్చియేగాని ఒక సాక్షి యొక్క సాక్ష్యము అంగీకరింపకూడదు, ఇద్దరు సాక్షులమాటమీదనైనను ప్రతిసంగతి స్థిరపరచబడును" (ద్వితీ 19:15).

"మరియు ఇద్దరు మనుష్యుల సాక్ష్యము సత్యమని మీ ధర్మ శాస్త్రములో వ్రాయబడి యున్నది గదా. నన్ను గూర్చినేను సాక్ష్యము చెప్పుకొనువాడను; నన్ను పంపిన తండ్రియు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చు చున్నాడని" యేసు చెప్పెను (యోహాను 8:17-18).

యేసే తండ్రియై యున్నాడని చెబితే, ఆయన ఇక్కడ యిచ్చిన వివరణ నిష్ప్రయోజనము.

## ఐక్యత కొరకు యేసు చేసిన ప్రార్థనలో తండ్రియు, యేసును వేర్వేరు వ్యక్తులన్నట్లు ఆయన ప్రార్థించెను.

యోహాను 17:20-21లో తండ్రీ, నాయందు నీవును, నీయందు నేనును ఉన్నలాగున...నాయందు విశ్వాసముంచు వారందరు ఏకమై యుండవలెనని వారికొరకును ప్రార్థించుచున్నాననెను.

మనందరం వేర్వేరు వ్యక్తులమని మన మెరుగుదుము. తండ్రియు యేసును ఏకమై యున్నట్లు మనము కూడ ఏకమై యుండవలెనని ఆయన కోరుచున్నారు.

గనుక తండ్రికి, యేసుకు మధ్య యున్నట్టి ఏకత్వము వారి తలంపుల లోను, కార్యములలోను, సంకల్పములోను మరియు అన్ని విషయ ములలోను వారు ఐక్యత కలిగియుండిరి.

## I తిమోతి 2:5 దేవుడును, యేసును వేర్వేరు వ్యక్తులని చెప్పుచున్నది.

“దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసను నరుడు”.

ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యవహరించు వాడు మధ్యవర్తియగును. ఇక్కడ దేవుడు, నరులు వేర్వేరువ్యక్తులు. గనుక వీరిద్దరికి మధ్యవర్తిగయున్న ప్రత్యేక వ్యక్తి యేసు క్రీస్తు.

1. దేవుడు 2. మధ్యవర్తి (యేసుక్రీస్తు) 3. మానవుడు.

## యేసు తండ్రికి చేసిన ప్రార్థనలో ముగ్గురు వేర్వేరు వ్యక్తులు సూచించబడ్డారు.

“నేను తండ్రిని వేడుకొందును. మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణ కర్తను అనగా సత్య స్వరూపియైన ఆత్మను మీ కనుగ్రహించును” (యోహాను14:16,17).

1. యేసు తండ్రిని ప్రార్థించు చున్నారంటేనే తండ్రియు, యేసును వేర్వేరు వ్యక్తులని సూచించుచున్నది.

2. యేసు వేరొక ఆదరణకర్తను పంపుమని తండ్రిని వేడుకొన్నారు. వేరొక అనగా ఇంకొక వ్యక్తి అని యర్థము.

3. గనుక యేసు చేసిన ప్రార్థనలో ముగ్గురు వేర్వేరు వ్యక్తులు మనకు కనబడుచున్నారు.

కుమారుడు ప్రార్థించుచున్నాడు తండ్రి వేరొక ఆదరణ కర్తను అనుగ్రహించు చున్నారు. వేరొక ఆదరణకర్త సత్యస్వరూపి యైన పరిశుద్ధాత్మడే.

“ప్రభువైన యేసు క్రీస్తు కృపయు, దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మసహ వాసము. మీకందరికిని తోడైయుండును గాక!” (2 కొరింథీ 13:14).

– జీన్ బార్కర్

# పరలోకమందున్న మన తండ్రి

## (Our Father in Heaven)

***-Charles Box***



తన శిష్యులకు యేసు ఒక మాదిరి ప్రార్థన నేర్పుతు "పరలోకమందున్న మా తండ్రీ నీ నామము పరిశుద్ధ పరచ బడునుగాక..." (మత్తయి 6:9) యని ప్రార్థించుమని నేర్పెను. దేవుడు తండ్రియని యేసు కనీసం 160 మారులు నేర్పించెను లేక బోధించెను.

### దేవుడు తండ్రివంటి హృదయముగలవారు

"తండ్రి తన కుమారుల యెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును" (కీర్తన 103:13). దేవుడు

తన బిడ్డల యెడల జాలిపడును. భౌతిక తండ్రుల కంటే ఆయన వారికి ఎంతో ఎక్కువ చేయును. తన బిడ్డలయెడల దేవుడు జాలిగొనునప్పుడు తండ్రివలె ఆయన కనికరము ప్రకాశించును.

## దేవునికి తండ్రివంటి గృహమున్నది

"నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును" అని యేసు చెప్పెను (యోహాను 14:2). తండ్రియైన దేవుని యొద్ద క్రైస్తవులకు ఒక నివాసము కలదు. తండ్రి యింట మన కొరకు దాచియుంచబడిన ఆశీర్వాదములు మన ఊహకు అందవు. గాని విశ్వాస నేత్రము ద్వారా వాటిని గ్రహించుకోగలము.

## దేవునికి తండ్రివంటి ప్రేమయున్నది

"దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయననుగ్రహించెను". (యోహాను 3:16). పాపుల యెడల దేవునికున్న ప్రేమను బట్టి ఆయన వారికొకరు తన ఏకైక కుమారుని బలియిచ్చెను. యిది ఆయన వారికిచ్చిన గొప్ప బహుమానము. మన జీవిత ప్రతి ఘడియలోను దేవుని ప్రేమను గ్రహించుకోగలము. పరమందలి తండ్రి యొక్క ప్రేమ అది.

## దేవుడు తండ్రివంటి కనికరముగలవాడు


"సహించిన వారిని ధన్యులను కొనుచున్నాము గదా? మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొనియున్నారు". (యాకోబు 5:11). దేవుడు జాలి కనికరము దయతో నిండియున్నారు. "మన దేవుని మహావాత్సల్యమును బట్టి వారి పాపములను క్షమించుటవలన తన ప్రజలకు రక్షణ జ్ఞానమునుగ్రహించెను" (లూకా 1:78).

మానవుల యెడల మన తండ్రియైన దేవుని యొక్క వాత్సల్యమును బట్టి క్రీస్తు యొక్క మరణము ద్వారా ఆయన మనకు క్షమాపణ ననుగ్రహించారు. "ఆ ప్రియుని యందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధము లకు క్షమాపణ మనకు కలిగియున్నది (ఎఫెసీ 1:1-7).

నీవు వినయ విధేయలతో దేవునికి లోబడిన యెడల ఆయన నీకు తండ్రియగును (హెబ్రీ 5:8,9; మార్కు 16:16), దేవుడు తండ్రివంటి హృదయము, తండ్రివంటి గృహము, తండ్రివంటి ప్రేమ, తండ్రివంటి కనికరము కలిగియున్నారు. ఆయన నీ పరలోకపు తండ్రియని నీవు నిజముగా చెప్పగలవా?. - చార్ల్స్ బాక్స్

# దేవునికి అసాధ్యమైనది యేదైనా యున్నదా?
## (Is anything too hard for the Lord?)

*-Dan Wheeler*



తాను కుమారుని కనబోవుచున్నదని చెప్పబడిన ప్రవచనమును శారా శంకించినందున, "యెహోవాకు అసాధ్యమైనది యేమైనా కలదా? మీదటికి ఈ కాలమున నిర్ణయకాల మందు నీ యొద్దకు తిరిగి వచ్చెదను. అప్పుడు శారాకు కుమారుడు కలుగునని" ఆమె హెచ్చరింపబడెను (ఆది. కా. 18:14). దేవుడు చెప్పిన రీతిగనే ఆయన వాక్యము నెరవేరెను. మరుసటి

సంవత్సరమునకు ఇస్సాకు జన్మించెను. దేవుడు అబ్రాహాముకు వాగ్దానము చేయుసరికి అతడు సంతాన హీనుడైనను, అతడు గొప్ప జనాంగమాయెను (ఆది. కా. 12:2; 15:3,4).

పై ప్రశ్నకు ఇతరులు జవాబును కనుగొనిరి; నీవు శంకించుచున్నయెడల దిగువ వాస్తవములను గమనించుము.

-గొప్ప జల ప్రళయము నుండి నోవహును అతని కుటుంబము మాత్రమే ఓడద్వారా రక్షింపబడిరి (ఆది.కా.6-8 అధ్యా).

- యోర్దానులో ఏడుమారులు మునిగి శుద్ధుడైన నయమాను ( 2 రాజులు 5).

- యేసు ప్రభువు సమస్తమును బాగుచేయుచున్నాడని గుర్తించిన ప్రజలు (మార్కు 7:37)

- తమ సోదరుడు మృతుడైనను తిరిగి జీవింపజేయబడుట చూచిన మార్త, మరియలు (యోహాను 11అధ్యా).

- యేసును గూర్చి బొంకినను, పేతురును యేసు క్షమించుట (యోహాను 21:15-17).

- తిరిగి లేచిన యేసును చూచిన సహోదరులు (I కొరింథీ 15:5.8).

- ప్రతివాడు తన స్వభాషతో సువార్త బోధింపబడుట వినిన జనసమూహములు (అపొ.కా. 2. అధ్యా).

- పరిశుద్ధ పరలోక పట్టణమును చూచిన అపొ. యోహాను (ప్రకట 21).

నరకముకు పోవుచున్న జారులు, వ్యభిచారులు, దూషకులు, హింసకులు, హంతకులు మొ॥నవారిని దేవుని రాజ్యమునకు వారసులుగా దేవుడు చేస్తారు. యిది పరిశుద్ధాత్మ పని ద్వారా సాధ్యమగును (I కొరింథీ 6-9-10). మనము పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందితే యిది సాధ్యమగును.

దేవుడు అంతశక్తివంతుడైతే ఆయన మనకు కావలసినవన్ని ఎందుకు చేసేయరు? అల్లావుద్దీన్ అద్భుత దీపము కథవలె అన్నీ ఆయన మనకు ఎందుకు చేయరు? మన సమస్యలు ఎందుకు తీరడంలేదు? నిర్లక్ష్యముగా యున్న ప్రజలతో యెషయా ఇట్లు చెప్పుచున్నాడు; "రక్షింపనేరకయుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు. మీ దోషములు మీకును మీదేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయున ముఖమును మీకు మరుగు పరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు" (యెషయా 59:1-2).


"దేవుడు కోరికలు తీర్చువాడుకాడు. అయినను దేవుని ప్రేమించువారికి మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగును" (రోమా 8:28).

- డేన్ వీలర్

# దూతలు

# (Angels)

*- Betty Choate*



ఏంజెల్స్ (దూతలు) అను పదమును మనం వేర్వేరు భావాలతో వాడుచుయుంటాము. "నీవొక దేవదూతవు" అని మనకు మంచి చేసిన వారిని సంబోధిస్తాము. దేవదూత ప్రాథమికముగా సృజింపబడిన ఒక ఆత్మయై యున్నాడు. దేవుని సింహాసనము చుట్టూయున్న దేవదూతల సమూహమును గూర్చి మనం చదువుతాము. మరియు సాతానును అనుసరించి పడద్రోయబడిన దూతలను గూర్చి కూడా మనం చదువుతాము.

మరల 'ప్రభువు దూతను' గూర్చి కూడ గ్రంథములో మనకు కనబడ్తాది. అజాగ్రత్తగా చదివితే యిది కూడ సృజింపబడిన దూతయే అని

అనుకొంటాము. గాని 'ప్రభువు యొక్క దూత'' దైవత్వములోని వ్యక్తులలో ఒకరైయున్నారు. దేవునికి మానవునికిని మధ్యవర్తిగా ఆయన పని చేసారు. ఈయనే వాక్యమైన దేవుడు. ఆయన యేసుక్రీస్తుగా ఈ లోకములో ఉద్భవించారు. ఆయన దేవుని కుమారుడు, మనుష్యకుమారుడు. దిగువ లేఖన భాగములను చదువుము. యోహాను 1:3; నిర్గమ 3, యోహాను 8:58–59; నిర్గమ 14:19; 23:20; 33:2–5, 14; యెహోషు 5:13,14;I కొరింథీ10:1–4.

'దూత' అనగా వార్తావాహుడు అని యర్థము. దూతలు దేవునిచే సృజింపబడినవారు. వారు పరిచర్యచేయు ఆత్మలు. వీరు విధేయులు, అవిధేయులైన దూతలుగా మనకగుపడుదురు. అయితే ఎవరు యేసు మాటలకు లోబడరో వారు కూడ అవిధేయులైన ఆత్మల వలె ఘోరశిక్ష ననుభవింతురు; ''అప్పుడాయన ఎడమవైపున ఉండువారిని చూచి – శపింపబడినవారలారా నన్ను విడిచి అపవాదికిని, వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి" అని చెప్పును (మత్తయి 25:42).

అయితే విధేయులైన ఆత్మల సంగతియేమిటి? వారిపని యేమిటి? దేవుని సింహాసనము చుట్టూ యుండి నిత్యము వారాయనను స్తుతించుచు యుంటారా? వారికి ఇంకా యేమైనా పని అప్పగింపబడెనా?

'దూతలు' అనే అంశము ప్రకృతికి అతీతమైనది గనుకను అద్భుతములు జరిగించే యుగము గతించిపోయినందునను (I కొరింథీ 12:30–31; 13:8–13), దూతలు చేయు ఏపనియైనను అద్భుతమే యగును. అట్లే మానవులు కూడ అద్భుతములు నేడు చేయలేరు. లేఖనములు ఇట్లు బోధించుచున్నవి.

మనమధ్య దూతలున్నారా? మానవ చర్యలలో వారు జోక్యము కలిగించుకొనుచున్నారా? బైబిలునుండి కొంత సమాచారము సేకరింతము. దూతల పనిని గూర్చి బైబిలు చెప్పుదానిని తెలిసికొందాము.

దానియేలు 10:18–20, "అతడు మరల నన్ను ముట్టి, నన్ను బలపరచి. నీవు బహుప్రియుడవు, భయపడకుము, నీకు శుభమగునుగాక, ధైర్యము తెచ్చుకొమ్ము అనినాతో చెప్పెను.... అతడు నేనెందుకు నీ యొద్దకు వచ్చితినో అది నీకు తెలిసినదిగదా. నేను పారసీకుడగు అధిపతితో యుద్ధము చేయుటకు మరల పోయెదను, నేను బయలుదేరుచుండగానే గ్రేకేయులదేశము యొక్క అధిపతి వచ్చును" (దానియేలు 10:18–20). ఇక్కడ దాని యేలుకు దూత కనబడి ఒక సమాచారము తెలియజేసెను. అది అద్భుతము.

అపో.కా. 12:23: "అతడు దేవుని మహిమపరచనందున వెంటనే ప్రభువు దూత అతని మొత్తెను గనుక పురుగులు

పడి ప్రాణము విడిచెను". హేరోదు యిట్లుమరణమాయెనని చరిత్రలో లిఖించబడియున్నది గాని జరిగిన అద్భుతమును గూర్చి అక్కడ వ్రాయబడలేదు. అయితే అతని దుష్టజీవితముకు ప్రతి ఫలముగా ప్రభువుదూత అతని మొత్తుట వలన అతడు చనిపోయెను.

అపొ.కా 8:26: "ప్రభువు దూత నీవు లేచి దక్షిణముగా వెళ్ళి యెరూషలేము నుండి గాజాకుపోవు అరణ్యమార్గమును కలసి కొమ్మని ఫిలిప్పుతో చెప్పగా అతడు లేచి వెళ్ళెను" మరల ప్రభువు దూత ఫిలిప్పుకు కనబడి సమాచారము నిచ్చుట అద్భుతమే. ఈ రోజులలో కూడా రక్షణవార్తవిను వారికవుసరమగు వర్తమానము నందించుటకు దేవుడు సహాయము చేయుచున్నారు. పలుమార్లు వర్తమానము నిచ్చుట మనము చూడగలము.

లూకా 16:22 "ఆదరిద్రుడు చనిపోయి దేవదూతల చేత అబ్రహాము రొమ్మున ఆనుకొనుటకు కొనిపోబడెను". లేఖనములు నిత్యత్వము యొుక్క తెరనుపైకెత్తి, చనిపోయిన వాని ఆత్మ కొనిపోబడుటను ఇక్కడ తెలియజేయు చున్నవి.

మత్తయి 18:10 "ఈ చిన్నవారిలో ఒకనినైనను తృణీకరింపకుండ చూచుకొనుడి. వీరిదూతలు పరలోక మందున్న నాతండ్రి ముఖమును ఎల్లప్పుడు పరలోకమందు చూచుచుందు రని మీతో నిశ్చయముగా చెప్పు చున్నాను". లేఖనముల ప్రకారము మానవులను కాపాడు బాధ్యత దూతల కప్పగింపబడియున్నది.

హెబ్రీ 1:14 "వీరందరు రక్షణయను స్వాస్థ్యమును పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?". హెబ్రీ 13:1 "సహోదర ప్రేమ నిలువరముగా ఉండనీయుడి. ఆతిధ్యము చేయ మరవకుడి; దానివలన కొందరు ఎరుగయే దేవదూతలకు ఆతిధ్యము చేసిరి".

ఈ లేఖనములలోని వర్తమానము ఎంత ఆదరణకరమైనదో! అద్భుతములు జరుగని ఈ రోజులలో కూడ దేవుని పరిచారకులైన దూతలు ఆయన బిడ్డల దరపున పనిచేయుచున్నారు.

యేసు చెప్పినట్లు నిజముగా ఆయన మనలను అనాదలనుగా విడిచి వెళ్లలేదు (యోహాను 14:18).

-బెట్టి ఫోట్



# నీ వాక్యమే సత్యము

## (Thy word is Truth)

*- Hugo McCord*

యోహాను 14:6 లో యేసు తానే సత్యమని చెప్పారు గాని యోహాను 17:17లో యేసు లేఖనములు సర్వ సత్యమని, "నీ వాక్యమే సత్యమని" పలికారు. పాత క్రొత్త నిబంధనలు రెండు కలిసి "సత్య వాక్యమై" యున్నవి (కీర్తన 119:43; 2 కొరింథీ 6:7, ఎఫెసీ 1:13; కొలస్స 1:5; 2 తిమో 2:15; యాకోబు 1:18).

"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించు చున్నది" (హెబ్రీ 4:12). దేవుని వాక్యము దిగువ ప్రశస్తసంగతులను సాధించును.

1. మన హృదయాలలో విశ్వాసము కలిగించును. "కాగావినుట వలన విశ్వాసము కలుగును" (రోమా 10:17).

2. ప్రతిష్టచేయును. "సత్యమునందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీవాక్యమే సత్యము" (యోహాను 17:17).

3. ప్రాణమును తెప్పరిల్ల జేయును; "యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యదార్థమైనది, అది ప్రాణమును తెప్పరిల్ల జేయును" (కీర్తన 19:7).

4. మన ఆత్మలను రక్షించును: "లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి" (యాకోబు 1:21).

5. నూతన జన్మనిచ్చును: ఈయన "సత్యవాక్యము వలన మనలను తనసంకల్ప ప్రకారము కనెను" (యాకోబు 1:18).

6. శిశువులు ఎదుగునట్లు చేయును: "మీరు క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగునట్లు ఆపాలను అపేక్షించుడి" (I పేతురు 2:2).

7. మనలో నివసించును: "చిన్న పిల్లలారా మీరు బలవంతులు. దేవుని వాక్యము మీయందు నివసించుచున్నది" (I యోహాను 2:14).

8. కార్యసిద్ధికలుగ జేయును: "మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మా వలన అంగీకరించినప్పుడు....మేమును మానక కృతజ్ఞతా స్తుతులు చెల్లించు చున్నాము. ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగ జేయుచున్నది"

(I థెస్స 2:13).

9. మనలో నివసించును: "చిన్న పిల్లలారా మీరు బలవంతులు. దేవుని వాక్యము మీయందు నివసించుచున్నది" (I యోహాను 2:14).

10. "నీ వెలుగును సత్యమును బయలుదేర జేయుము; అవినాకు త్రోవ చూపును" (కీర్త 43:3).

11. పాపము చేయకుండా కాపాడును: "నీ యెదుట నేను పాపము చేయ కుండు నట్లు నాహృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను" (కీర్తన 119:11).

12. "యౌవనస్థులు దేనిచేత తమ నడతను శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా? (కీర్తన 119:9).

13. జ్ఞానము పుట్టించును: "యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది అది ప్రాణమును తెప్పరిల్ల జేయును. యెహోవా శాసనము నమ్మ దగినది అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును" (కీర్తన 19:7).

14. "నీ ఉపదేశము వలన నాకు వివేకము కలిగెను, తప్పు మార్గముల న్నియు నా కసహ్యములాయెను" (కీర్తన 119:104).

15. "నీ వాక్యము నన్ను బ్రదికించి యున్నది. నా బాధలో ఇదేనాకు నెమ్మది కలిగించుచున్నది" (కీర్తన 119:50).

16. "మనుష్యుడు రొట్టెవలన మాత్రము జీవించడుగాని, దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాటవలన జీవించును" (మత్త 4:4).

17. "నీవిచ్చిన వాక్యము మనుష్యులలో నీ భయమును పుట్టించుచున్నది. నీ సేవకునికి దాని స్థిరపరచుము" (కీర్తన 119:38).

18. "నీశాసనములు నాకు సంతోష కరములు, అవినాకు ఆలోచన కర్తలై యున్నవి" (కీర్తన 119:24).

19. "నీ శాసనములను నేను ధ్యానించుచున్నాను, కావున నా బోధకు లందరి కంటె నాకు విశేష జ్ఞానము కలదు" (I కొరింథీ 4:6).

20. "లేఖనములను అతిక్రమింప కూడదు" (I కొరింథీ 1:3).

21. "ఈయన దైవ శక్తి జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నింటిని మనకు దయ చేయుచున్నది" (2 పేతురు 1:3).

22. "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కారమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుట కును ఖండించుటకును తప్పుదిద్దుటకును నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజన కరమై యున్నది" (2 తిమో 3:16-17).

– హ్యూగో మెకార్డ్.

# మానవునికి అవసరమైనవి

# (Man's Needs)

***-Perry N. Hall***

దేవుడు చేసిన సమస్తము అవసరమే. ఆయన గాలి ఆహారము, నీరు చేసారు. ఇవన్నీ మానవునికి అవసరమే. అవి లేకుండా మనం జీవించలేము. అవి 'అవసరము లేదు' అని చెప్పే వారెవరు వుండరు. గాలి, నీరు, ఆహారము లేకుండా బ్రదుకవలెనని ఎవరు మనలను బలవంతపెడితే ఇష్టపడము. అవి లేకుండా బ్రదుకలేమని మనందరికీ తెలియును.

"మనుష్యుడు రొట్టెవలన మాత్రము జీవించడు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతిమాట వలన జీవించును" అని యేసు చెప్పారు. (మత్తయి 4:4). అవును దేవుడు మానవునికి బైబిలును యిచ్చారు ఏలయనగా అది గాలి నీరు ఆహారము వలె మానవుని ప్రత్యేక అవసరమును తీర్చును. మానవుని పాపమునుండి రక్షించునది బైబిలు ఒక్కటి మాత్రమే. అది అతనికి ఆత్మీయ జీవము నిచ్చును (యాకోబు 1:21; I పేతురు 1:22-25). దేవతార్చన చేయు ప్రజలు దేవుని గూర్చిన జ్ఞానము తమకు అక్కర లేదనుకొన్నప్పుడు వారు దుష్టత్వములో పడిపోయిరి.


"దుర్నీతిచేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను దుర్నీతి మీదను దేవుని కోపము పరలోకము నుండి బయలు పరచబడుచున్నది. ఎందుకనగా దేవుని గూర్చి తెలియ శక్యమైనదేదో అది వారి మధ్య విశదమై యున్నది; దేవుడు అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్య లక్షణములు అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నది గనుక వారునిరుత్తరులై యున్నారు. మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు. కృతజ్ఞతా స్తుతులు చెల్లింపలేదుగాని తమ వాదములయందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అంధకారమయ మాయెను; తాము అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యుల యొక్కయు పక్షుల యొక్కయు చతుష్పాద జంతువుల యొక్కయు పురుగుల యొక్కయు ప్రతిమాస్వరూపముగా మార్చిరి" (రోమా 1:18-32).

దేవుని ప్రజలు ఆయనను మరచినప్పుడు నాశనముగాకుండా యున్న కాలము యేదీ లేదు. ఆయనను నిరాకరించువారికి నాశనము ఎదురు చూచును. మానవులను నిత్యశాంతిలోనికి నడిపించు మార్గదర్శి బైబిలు ఒక్కటి మాత్రమే. యదార్థ విశ్వాసుల నేత్రములకు అది ప్రకాశింపకుండ ఎన్నడులేదు (ఎఫెసీ 1:18). - పెర్రి హాల్

# లోపల నాటబడిన వాక్యము

## (The engrafted word)

*- Jimmy Clark*



"అందుచేత సమస్త కల్మషమును, విస్తరించుచున్న దుష్టత్వమును మాని లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తి గల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి" (యాకోబు 1:21). యాకోబు పత్రికలో దేవుని వాక్యము పలువిధములుగ వర్ణించబడినది. అది సత్యవాక్యము అనబడినది (యాకోబు 1:18). స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియమమని దాన్ని గూర్చి చెప్పబడినది (యాకోబు 1:25), అది ధర్మశాస్త్రమని, ధర్మశాస్త్రమంతయు అని, స్వాతంత్ర్యము నిచ్చు నియమము (యాకోబు 2:12), లేఖనము (2:23; 4:5), సత్యము (3:14:5:19) మరియు పైనుండి వచ్చు జ్ఞానము (3:17) అని చెప్పబడినది.

యాకోబు ఇక్కడ లోపలనాటబడిన వాక్యము అనగా మనుష్యుని హృదయాంతరములోనుండు వాక్యమును గూర్చి చెప్పుచున్నాడు. హృదయము లోపల నాటబడిన వాక్యమును గూర్చి అనేక సంగతులు మనము నేర్చుకొనవచ్చును.

**దానివలన అభ్యంతరములను అధిగమించవచ్చును:** దేవుడు అపేక్షించు

ఫలితమును సాధించుటకు వాక్యము శక్తిగలదియే అయినను (యెషయా 55:10-11; రోమా 1:16), అది సరియైన హృదయములో నాటబడాలి. విత్తువాని ఉపమానములో వర్ణించబడిన నేలలు దీనిని చక్కగా వర్ణిస్తాయి. (లూకా 8:5-15). సమస్తమైన కల్మషము అను పదము నైతిక మాలిన్యమును గూర్చి చెప్పబడినది. పౌలు కొరింథీయులకు చెప్పిన దానిని అది మనకు జ్ఞాపకము చేయును. "ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి. గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసి కొనుచు శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి పవిత్రులనుగా చేసి కొందము". (2 కొరింథీ 7:1).

ఈ రెండు చోట్ల వాడబడిన గ్రీకు పదములు వేరుగాయున్నను, వాటి భావము ఒక్కటే. పవిత్రమైన దేవుని వాక్యమును (యాకోబు 3:17) ఈ లోకమాలిన్యముతో మిళితము చేయకూడదు. విర్రవీగుచున్న దుష్టత్వము అనుమాట, ఈలోకసంబంధమైన కల్మషములను ఇంకా తమ హృదయములో యుంచుకొని తత్ప్రకారము ప్రవర్తించువారిని గూర్చి చెప్పుచున్నది. ఈ లోకమాలిన్యము తన కంటకుండా చూచుకొనుట అతి ప్రాముఖ్యము (యాకోబు 1:27).

**సాత్వికముతో వాక్యమును అంగీకరించాలి:** వాక్యమును అంగీకరించుటయనగా దానిని స్వాగతించుట. సాత్వికము అనగా మృదువైన హృదయము. అట్టి హృదయములో వాక్యము నిలుచును. దానిని అంగీకరించువానికి సత్యవాక్యము ఎంత ప్రత్యేకమైనదో (యాకోబు 1:18). కొర్నేలీ, ఇతియొపీయనపుంసకుడు, తార్సువాడైన సౌలు, లూదియ, ఫిలిప్పీ చెరసాల అధిపతి ఈ విషయంలో మనకు మాదిరిగా యున్నారు.


**రక్షించుటకు దానికున్న శక్తిని గుర్తించాలి:** ఆ వాక్యము మనలను రక్షించుటకు శక్తిగలదియని యాకోబు ప్రత్యేకముగా చెప్పుచున్నాడు. దేవుడు ఎల్లప్పుడు తన రక్షణ శక్తిని వాక్యము ద్వారానే వినియోగిస్తారు (రోమా 1:16). మానవుడు దేవుని నోటనుండి వచ్చుమాటవలన జీవించును (మత్తయి 4:4). అతడు తన్ను గూర్చియు తన బోధను గూర్చియు జాగ్రత్తగా యుండవలెను (2 తిమో 4:16). బైబిలు లేకుండ మానవుడు తండ్రియైన దేవుని, కుమారుడైన క్రీస్తును, పరిశుద్ధాత్ముని గూర్చి ఎరుగలేడు. క్రైస్తవుడగుట యెట్లో, క్రైస్తవ జీవితమును జీవించుట ఎట్లో, ఆరాధించుట యెట్లో మొదలగునవి ఎరుగలేడు. దేవుని వాక్యము నిజముగా మన పాదములకు దీపమైయున్నది (కీర్తన 119:105; 2 తిమోతి 1:10).

–జిమ్మీ క్లార్క్

# లేఖనముల అధికారము

## (The Authority of Scriptures)

***- David Deffenbaugh***



బైబిలుయొక్క అధికారము అనే అంశము అన్నికాలములలోను చాల ప్రాముఖ్యమైనది. ఈయంశమును గూర్చి ఒకడు ఎట్లు నిశ్చయించుకొనునో దానిపై అతని ఆత్మీయ ఉనికి ఆధారపడి యున్నది. బైబిలు దేవుని అధికారమైతే ఒకని జీవితం ఎట్లు నడిపించ బడునో నిశ్చయించ బడును. లేఖనములకు భావార్థము చెప్పుట, వివరించుట తదుపరి జరుగును నిజమే, అయినను అది దీనికి సంబంధించిన అంశమే. అయితే బైబిలు అధికారము లేకపోతే, అది చెప్పునది ప్రాముఖ్యము కాదు. అది కేవలం ఆసక్తిని మరియు పురాతన ఆసక్తిని రేపునది మాత్రమే యగును.

లేఖనములు దేవుని వాక్యమై యున్నవనే భావముతో వాటి అధికారమును వివరించవలసియున్నది. ఆ వాక్యము మూడు ప్రాముఖ్య విధములుగా బయలుపరచబడి యున్నది.

**మొదటిగా అది దేవుడే నేరుగా మాటలాడుటవలన బయలు పరచ**

**బడెను. సృష్టి క్రమములో యిది మొదట బయలు పరచబడెను.** దేవుడు కలుగును గాక యని పలుకగా అది అట్లాయెను. సృష్టి జరిగిన ఆరు దినములలోను ఆయన చెప్పిన మాట చొప్పున ఆయెను. దేవుని నోట నుండి వచ్చిన వాక్యము యొక్క అధికారము తిరస్కరింపబడనిది. ఇంతకు ముందు లేని దానిని ఆయన ఉనికి కలిగియుండు దానిగా తన నోటిమాట చొప్పున చేసెను.

**రెండవదిగా దేవుని వాక్యము శరీరాకారముగా ప్రత్యక్షమాయెను.** "ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను" అని యోహాను చెప్పెను (యోహాను 1:14). వాక్యమైన యేసుక్రీస్తు సంపూర్ణాధికారమునకు మాదిరియై యుండెను. దానిని ఆయన అనేక విధములుగా నిరూపించెను. ఆయన మాట పలుకగానే ప్రకృతి లోబడెను (మార్కు 4:41). ఆయన మాట వినగానే మృతులు విని సజీవులైరి (యోహాను 11:43). ఆయన భూలోక యాత్ర ముగియునరికి "ఇహమందును పరమందును నాకు సర్వాధికారమీయబడి యున్నది" యని చెప్పెను (మత్తయి 28:18).

**మూడవదిగా, దేవుని వాక్యము లిఖిత పూర్వకముగా మనకు ప్రత్యక్షమాయెను.** ఇక్కడ లేఖనములు దైవావేశములనే ప్రాముఖ్యాంశమును గుర్తించవలసి యున్నది. బైబిలు ఎక్కడ నుండి లేక ఎవరినుండి కలిగినదోయను అంశము నకు దైవావేశము జవాబుగా యున్నది. అది దేవునివలన కలిగెనా? లేక మానవుని వలన కలిగెనా? దానిని నిరూపించుటకు ఈ వ్యాసము చాల సంకుచితమైనదే అయినను, లేఖనములు దైవావేశములని నమ్ముటకు చాలినంత ఆధారములు న్నవని గ్రహించుకోవలెను. నిజానికి, బైబిలు లిఖిత పూర్వక దేవుని వాక్యమని స్థాపించగలిగితే, అది దేవుడు నోటితో పలికిన మాటయని, అధికార పూరిత దైవ వాక్కు అని నిర్ధారణ యగుచున్నది.

నిజానికి మనం అడుగవలసిన ప్రశ్నయేమంటే, మానవుడు దేవుని పరిపూర్ణ అధికారమునకు ఎప్పుడు విధేయుడవుతాడు? అతడు కావాలంటే ఈ రోజే దేవుని వాక్యమునకు విధేయుడు కావచ్చును. తద్వారా వాగ్దానము చేయబడిన గొప్ప రక్షణను పొంద వచ్చును. లేదా, అతడు తీర్పు దినము వరకు కనిపెట్టుటకు నిశ్చయించు కొనవచ్చును (యోహాను 12:48). మనం ఆయనకు విధేయుల గుటకు ఎప్పుడు నిశ్చయించుకొనినను, ప్రతివాని మోకాలు ఆయన నామమున వంగు ననియు, ప్రతి వాని నాలుక ఆయన నామమును ఒప్పుకొనునని యు లేఖనములు చెప్పుచున్నవి (రోమా 14:11).

**– దేవిడ్ డిఫెన్‌బాగ్**

# దేవుని వాక్యమును పాడుచేయవద్దు

## (Don't Corrupt God's Word)

*- Ken Tyler*




"మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలె యుండలేదు" అని అపో. పౌలు 2 కొరింథీ 2:17 లో చెప్పాడు. ఈ వచనమును బట్టి పౌలుకాలములో దేవుని వాక్య మునకు కలిపి చెరిపే వారనేకులున్నట్లు గ్రహించుకో గలము. క్రైస్తవ లోకము అనేక శాఖలుగా విడిపోయియున్న ఈనాడు గనుక పౌలు ఉండియుంటే అతడేమి చెప్పునో గదా! శతాబ్దాలు గడిచే కొలదీ జనాభా పెరుగుదల ఎక్కువై, ప్రజలు దేవుని వాక్యమునుండి క్రమముగా దూరమగుచూ వచ్చిరి. మతము పేరునుబట్టి తాము ఏమైనా చేసుకోవచ్చును, ఏమైనా బోధించు కోవచ్చుననుకొనే వారు ఎక్కువైపోయారు, యిది ఆశ్చర్యము. మతము పేరున అత్యాచారాలు, హత్యలు మరింత ఎక్కువై పోయాయి.


2 కొరింథీ 2:17లో చెప్పబడిన మాటలు ప్రతివాని చెవులలోను గింగురుమనాలి. పౌలు చెప్పినట్లు మనందేవుని వాక్యమును పాడు చేయకూడదు. "మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలె యుండము" యని పౌలు చెప్పాడు. దేవుని వాక్యమును

నమ్మి అది నిలబడు చోటునే నిలబడు వారు మనకు ఈనాడు అవసరము. స్వలింగ సంపర్క జాతి నేడు ఎక్కువై సమాజమును శాసించ యత్నించు చున్నారు. భక్తిపరులమని చెప్పుకొనే వారు ఇట్టి ప్రవర్తనను ఖండించకపోవడం శోచనీయం. ఇట్టి ప్రవర్తనను ప్రదర్శించు అన్య జనుల అలవాట్లను పౌలు ఖండించాడు. అతడిట్లు చెప్పాడు. "అందువలన దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు వారిని అప్పగించెను. వారి స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి. అటువలె పురుషులు కూడ స్త్రీయొక్క స్వాభావిక ధర్మమును విడిచి పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు తమ తప్పిదమునకు తగిన ప్రతిఫలమును పొందుచు ఒకరి యెడల ఒకరు కామ తప్తులైరి" (రోమా 1:26-29).

నేటి మన పరిస్థితిని గూర్చి అలనాడెప్పుడో యెషయా ఇట్లు పలికాడు: "కీడు మేలనియు మేలు కీడనియు ఎంచుకొని, చీకటి వెలుగనియు, వెలుగు చీకటనియు ఎంచుకొను వారికి శ్రమ. చేదు తీపి అనియు తీపి చేదు అనియు ఎంచుకొనువారికి శ్రమ" (యెషయా 5:20). తమ విలువలను తారుమారు చేసికొన్న వారిని గూర్చి ప్రవక్త ఇక్కడ పలికెను. మేలు కీడని, కీడు మేలని వారు చెప్పుచున్నారు. యిది ఈనాడు ఎంత సత్యము!

దేవుని వాక్యముతో అందరు నిలబడాలని నా ప్రార్థన. దేవుని వాక్యాన్ని మనం చదవాలి, నమ్మాలి, దానికి లోబడాలి. దానిని గౌరవించాలి. దానిని కలిపి చెరుపవద్దు. నీ పరిస్థితికి అనుకూలముగా దానిని మల్చవద్దు. అట్లు చేస్తే నీవు దీవించబడుదువు.

– కెన్ టేలర్



# దేవుని పునాది

## (The Foundation of God)

*-Tom Holland*

ఏ భవనమునకైనా పునాది ముఖ్యము. విద్యాబోధనలో పునాది చాల ముఖ్యము. ఒకని జీవితంలో మంచి పునాది అవుసరము. త్వరిత గతిని మారిపోవుచున్న సమాజములో, "దేవుని పునాది స్థిరముగా యున్నదని" తెలిసి కొనుట మంచిది (2 తిమో 2:19).

మొదటి శతాబ్ధములోయున్న మన సహోదరులు నేడున్న మనవలెనే అబద్ధబోధలతో సతమతమయ్యేవారు. సత్యము విషయమై తప్పిపోయిన బోధకులు ఉపదేశకులు వారి మధ్య యుండిరి (2 తిమో 2:18). ఒకడు గ్రహించుకోలేనంత అయోమయముగా సత్యములేదు. సత్యమునుండి తప్పి పోయిన వారు దేవుని పునాదిని కదిలించ లేకపోయారు. దేవుని పునాది స్థిరమైనది.

ప్రభువు తనవారి నెరుగును (2 తిమో 2:19). ప్రభువును ఎరిగిన ప్రజలున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది దేవుని బిడ్డలైన ప్రజలున్నారు (గలతీ 3:26, 27). క్రీస్తునందు నిలిచియున్న నమ్మకమైన ప్రజలున్నారు (యోహాను 15:4). ఎన్ని శ్రమలు, శోధనలు, బాధలు ఎదురైనా క్రీస్తుకు నమ్మకముగా యున్న ప్రజలున్నారు. దేవుని పునాది స్థిరమైనది.

ప్రభువు తనవారినెరుగును (2 తిమో 2:19). ప్రభువును ఎరిగిన ప్రజలున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మముపొంది దేవుని బిడ్డలైన ప్రజలున్నారు (యోహాను 15:4). ఎన్ని శ్రమలు, శోధనలు బాధలు ఎదురైనా క్రీస్తుకు నమ్మకముగాయున్న ప్రజలున్నారు.

ప్రభువు తన వారినెరుగునను మాట ధైర్యమునిచ్చుచున్నది. దేవుడు తన ప్రజలను ప్రేమించుచున్నారు. దేవుడు తనవారినెరుగును. వారిని ప్రేమించును, సహాయము చేయును, కాపాడును దీవించును.

తీర్పు దినమున కొందరిని ఆయన చూచి నేను మిమ్ములను ఎన్నడు ఎరుగను అని చెప్పును. అది ఎంత విచారమో (మత్తయి 7:23). అయితే ఆయన మనలను చూచి తన వారిగా నిత్యము గుర్తించుట ఎంత ఆనందదాయకమో ఆలోచించుకొనుము.


– టామ్ హాలెండ్



# దేవుని రాజ్యము

## (The Kingdom of God)

***- Dan Jenkins***




దేవుడు ఈ విశ్వాన్ని సృజింపక ముందునుండే రాజ్యమేలుచున్నారు. ఎవరిమాటలవలన భూమిపై వెలుగు కలిగెనో, ఎవరి జ్ఞానము వలన సూర్యుడు చంద్రుడు నక్షత్రములు, జంతువులు ఆకారము దాల్చెనో ఆయన పాలించుచున్నారు! ఆయన తనను గూర్చి ప్రకటించుకొనెను (నిర్గమ 6:3). భూమి

మీద రాజులెవరు లేనప్పుడు ఆయన అన్నిటికంటె అందరికంటెపైగా నున్నవాడు. ఈ లోకములో ఉద్భవించిన ప్రతివానికి ఆయన రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నారు. ఇట్టి భావముతోనే దేవుడు ఎల్లప్పుడు ప్రభుత్వమును ఆధిపత్యమును కలిగియున్నారు. మరియు తన సంకల్పమును బయలు పరుచుచు ఒకానొక కాలమందు భూమిపై తన రాజ్యమును స్థాపింతునని తెలియజేసారు. దేవుడు వాగ్దానము చేసిన, తన కుమారుడు స్థాపించిన ఆ నిత్య రాజ్యమును గూర్చి మనం దృష్టి యుంచాలి. ఆ రాజ్యముయొక్క ప్రాముఖ్యతను సూచిస్తు యేసు "మొదట ఆయన రాజ్యమును నీతిని వెదకాలని" బోధించారు (మత్తయి 6:33).

## పాత నిబంధనలో దేవుని ఏలుబడి

సృష్టి జరిగించుటలో దేవుడు తన సర్వశక్తిని ఆధిపత్యమును తన సృష్టముపై ప్రదర్శించుటయేగాక, నోవహు కాలములో దేవుడు జలప్రళయమును రప్పించినప్పుడు భూమిపై ఆయన ఆధిపత్యము నేరుగా ప్రత్యక్షమాయెను. నీతిమంతులు, అనీతిమంతులు, మానవజాతి అంతా ఆయన ఏలుబడిని అనుభవించిరి. ఆగొప్ప విపత్తు ద్వారా దేవుడు లోకమును ఏలుచున్నట్లు మానవ జాతి అంతా తెలిసికొనాలని ఆయన కోరారు. "యెహోవా ప్రళయ జలముల మీద ఆసీనుడాయెను. యెహోవా నిత్యము రాజుగా ఆసీనుడైయున్నాడు'' అని దావీదు పలికెను (కీర్తన 29:10). ఆయన అప్పుడు ఇప్పుడుకూడ రాజుగా ఆసీనుడైయున్నారు.

ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి నిష్క్రమించినపుడు దేవుడు ఆయన ఏలుబడి యొక్క మరియొక విశిష్టతను చూపించారు. మోషేకు సీనాయి కొండ మీద ఆయన మనసులోయున్న దానిని బయలు పరిచారు. "మీరునాకు యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని'' ఆయన ఇశ్రాయేలీయులకు తెలియజేసారు (నిర్గమ 19:6). నలుబది సంవత్సరముల తరువాత తన జీవిత తుది సమయంలో సీనాయి కొండ మీద యేమి జరిగిందో అతడు ఇశ్రాయేలీయులకు తెలియజేసాడు. మోషే వారిని ఆశీర్వదించాడు. "మోషే మనకు ధర్మశాస్త్రము విధించెను. అది యాకోబు స్వాస్థ్యము. జనులలో ముఖ్యులును ఇశ్రాయేలు గోత్రములును కూడగా అతడు యెషూరూనులో రాజు ఆయెను'' (ద్వితీ 33:4-5). యెషూరూను అనగా ఇశ్రాయేలు (యెషయా 44:1-2). దేవుడు వారిరాజై యున్నారు. దేవుడు ఒక జనాంగమును తన కొరకు ప్రత్యేకించు కొన్నారు. ఆ జనాంగముతో సర్వశక్తుడగు దేవుడు ప్రత్యేకసంబంధము నేర్పరచుకొన్నారు. అయినను ఆయన మనసులో వేరొక



రాజ్యముండెను. అది అన్ని విషయములలో ఇశ్రాయేలు రాజ్యముకు మించియుండును.

ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశములో ప్రవేశించినప్పుడు వారిని నడిపించుటకు న్యాయాధిపతులు ఎంచుకొనబడిరి, గాని దేవుడు వారి రాజైయుండెను. గిద్యోను దీనిని బాగుగా గ్రహించుకొనెను. రాజుగా తమను ఏలుమని ఇశ్రాయేలీయులు అతని కోరగా "అందుకు గిద్యోను– నేను మిమ్మును ఏలను, నా కుమారుడును మిమ్మును ఏలరాదు, యెహోవా మిమ్మును ఏలునని చెప్పెను" (న్యాయా 8:23). వారి రాజు దేవుడే. వారాయన రాజ్యము. అయినను అంతకంటె గొప్ప రాజ్యమును గూర్చి దేవుడు సంకల్పించియుండెను.

కొన్ని సంవత్సరముల తరువాత యూదులు దేవుని సంకల్పమును నిరాకరించి, భూసంబంధ రాజ్యమును, రాజును, సింహాసనమును కోరుకొనిరి. వారి తలంపులను సమూయేలు ఖండించెను. అతడు దేవునికి తెలియజేయగా యెహోవా సమూయేలునకు సెలవిచ్చినదేమనగా – "వారు నిన్ను విసర్జింపలేదుగాని తమ్మును ఏలకుండ నన్నే విసర్జించి యున్నారు" (I సమూ 8:7).

గనుక దేవుడు వారికి తమ మొదటి రాజును అనుగ్రహించెను. మొదట సౌలు రాజాయెను. తదుపరి దావీదును అతని సంతతివారును రాజులైరి. దావీదు సంతతివారు యూదా దేశముపై వందలాది సంవత్సరములమట్టుకు రాజులుగా యుండిరి. అయినను దేవుడు స్థాపింప బూనుకొనిన నిత్యరాజ్యము అది కాదు. అది ఇంకను రావలసియున్నది.

## దేవుని రాజ్యము రాబోవుచున్నదనే వాగ్దానము

పైన చెప్పబడిన భూరాజుల కాలములో దేవుడు తన ప్రవక్తల ద్వారా రాబోవు నిత్య రాజ్యమును గూర్చి తరచు చెప్పుచు దాని వివరములు తెలియ జేయుచుండెను. దావీదు మరణించిన తరువాత అతని సంతతిని హెచ్చించి రాజ్యమును అతనికి స్థిర పరచెదనని, "అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను" అని దేవుడు వాగ్దానము చేసెను (2 సమూ 7:12-13). ఒకానొక దినమందు దావీదు రాజ్యము అంతమగును. గాని దేవుడొక నిత్యరాజ్యమును గూర్చి చెప్పారు. పెంతెకొస్తునాడు పేతురు తన ప్రసంగములో అది యేసు క్రీస్తు యొక్క

పునరుత్థానమును గూర్చినదని చెప్పాడు (అపో.కా 2:29-31). ఆ నిత్య రాజ్యము రాబోవుచున్నది. క్రీస్తుదానికి రాజు.

రాబోవుచున్న రాజ్యమును గూర్చి యెషయా ప్రవచించాడు. కన్యక గర్భవతియై ఇమ్మాను యేలును కనునని అతడొక సమయాన్ని గూర్చి ప్రవచించాడు (యెషయా 7:14). ఆయన రాకను గూర్చి గాబ్రియేలు దూత తెలియజేస్తు, "ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకిచ్చును. ఆయన యాకోబు, వంశస్థులను యుగ యుగములు ఏలును; ఆయన రాజ్యము అంతము లేనిదై యుండునని చెప్పెను" (లూకా 1:31-33). సమాధానకర్తయగు అధిపతిని గూర్చి యెషయా చెప్పినప్పుడు, "ఇది మొదలుకొని మితి లేకుండ దానికి వృద్ధియు క్షేమము కలుగునట్లు సర్వకాలము దావీదు సింహాసనమును రాజ్యమును నియమించును, న్యాయము వలనను నీతి వలనను రాజ్యమును స్థిరపరచుటకు అతడు సింహాసనాసీనుడై రాజ్యపరిపాలన చేయునని" పలికెను (యెషయా 9:6-7). మనుష్యకుమారుడు జన్మించినప్పుడు ఒక క్రొత్త రాజ్యము స్థాపించబడును, అది నిత్యము వుండునని జనులు తెలిసికోవాలని దేవుడు కాంక్షించారు.

రాబోవు రాజ్యమును గూర్చి యెషయా తన రెండవ అధ్యాయములో వివరించాడు. ఈ లోక జనాంగములను కొండలగా యెషయా వర్ణించాడు. మరియు అంత్య దినములలో దేవుడొక జనాంగమును స్థిరపరచును, అన్ని జనాంగములు దానిలో ప్రవేశించునని అతడు ప్రవచించాడు (యెషయా 2:2-4). అది జరిగినప్పుడు యెరూషలేములోనుండి ధర్మశాస్త్రము బయలు వెళ్లును, జనాంగములన్నియు దానిలోనికి ప్రవేశించును. ఇశ్రాయేలు అప్పటికే ఒక జనాంగముగా యుండిరి, వారికొక ధర్మశాస్త్రముండెను. గాని దానికంటె గొప్ప దానిని గూర్చి యెషయా ప్రవచించాడు. యెరూషలేము నుండి ధర్మశాస్త్రము బయలువెళ్లునను సంగతి బైబిలు అంతటిలో ఇక్కడ మాత్రమే చెప్పబడెను (యెషయా 2:3). ప్రభువైన యేసు ఆరోహణము కాకముందు యెరూషలేము మొదలుకొని లోకమంతయు పాపక్షమాణ ప్రకటింపబడునని తన శిష్యులకు చెప్పారు (లూకా 24:45-48), క్రొత్త పరిపాలనను, క్రొత్త నిబంధనను కలిపి యేసు చెప్పారు. యెషయా 2:1-4 యొక్క నెరవేర్పు అపొస్తలుల కార్యములలో మనకు కనబడ్తాది. యెరూషలేములో సంఘము ఆరంభమాయెను. అక్కడనుండియే సువార్త వ్యాపించెను.

దానియేలు గ్రంథములోని ప్రవచనములు మరింత గమనించ

దగినవి. దేవుడు తన నిత్యరాజ్యమును గూర్చిన సంగతులను మరింతగా విస్తరించి తన ప్రవక్తల ద్వారా తెలియజేసారు. క్రీస్తుపూర్వము ఆరు వందల సంవత్సరములకు దేవుడు దానియేలు ద్వారా ఆయన నిత్యరాజ్యము ఎప్పుడు ఆరంభమగునో తెలియజేసారు. బబులోను చక్రవర్తియైన నెబుకద్నెజరు నాలుగులోహములతో తయారు చేయబడిన బ్రహ్మాండమైన ప్రతిమనొక దానిని తన కలలో చూచెను. దేవుడు తన రాజ్యమును స్థాపించినప్పుడు ఆ ప్రతిమ తుత్తునియలుగా చేయబడినట్లు అతడు చూచెను. దేవుని రాజ్యమైతే ఎన్నడునూ నాశనముకాదు సరిగదా అది భూతలమంతా వ్యాపించెను (దానియే 2:1-44). ఈ లోకమును పాలించు నాలుగు సామ్రాజ్యములకు గురుతుగా ఆ నాలుగు లోహములు వుండెను (దానియే 2:39). ఆ ప్రతిమ యొక్క మేలిమి బంగారు శిరస్సు బబులోను సామ్రాజ్యమును, నెబుకద్నెజరును అని దానియేలు అతని కలయొక్క భావము తెలిపెను (దానియే 2:37). తదుపరి వెండి వేరొక సామ్రాజ్యమును, ఇత్తడి ఇంకొక సామ్రాజ్యమును సూచించెను. ఇవి ఒక దాని తరువాత ఇంకొకటి ఆధిపత్యమును చెలాయించెను. నాలుగవ భూసామ్రాజ్యము యినుముకు గురుతుగా యుండెను. ఆ రాజ్యము వచ్చిన తరువాత యేమి జరుగునో దాని యేలు సూచించాడు. "ఆ రాజుల కాలములో



పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును దానికెన్నటికిని నాశనము కలుగదు" (దానియే 2:44).

ఆనాలుగు రాజ్యములు యేమిటి? మొదటి మూడు రాజ్యముల పేర్లను దాని యేలు తెలియుజేసాడు. మొదటిది బబులోను. మాదీయపారసీకులవలన బబులోను నాశనముగావించబడింది (దానియే 5:18-34). మాదీయ పారసీక సామ్రాజ్యమును గ్రీకులు నాశనము గావించిరి. దేవుడు ఆ మొదటి మూడు సామ్రాజ్యముల పేర్లను ప్రత్యేకముగా తెలియజేసారు గనుక వాటి విషయమై అనుమానం యేమిలేదు (దానియే 2:38; 8:20-21). గ్రీకు సామ్రాజ్యము తరువాత రోమా సామ్రాజ్యము యేలుబడి చేసెనని చరిత్ర నెరిగిన ప్రతివాడు ఎరుగును. గనుక ఈ నాలుగవ భూ

సామ్రాజ్యకాలములో దేవుని నిత్య రాజ్యము స్థాపించబడునని దేవుడు తెలియ జేసారు. రోమీయులు పాలించు కాలములో దేవుని రాజ్యము రావలసి యుండెను. యేసు ఈ లోకమునకు వచ్చి రాజ్యమును గూర్చి బోధించినప్పుడు రోమా సామ్రాజ్యము ఏలుబడిలో యుండెనని గమనించుము.

## మొదటి శతాబ్దములో యున్నవారికి రాజ్యము వాగ్దానము చేయబడెను.

దేవునివలన పంపబడిన అనేక వర్తమానికుల సాక్ష్యముతో కొత్తనిబంధన ప్రారంభమగుచున్నది. వారు దేవుడు వాగ్దానము చేసిన నిత్యరాజ్యము స్థాపింపబడబోవుచున్నదని మొదటి శతాబ్ధములో యున్నవారికి వాగ్దానము చేసిరి. దాని ఆవిష్కరణమును గూర్చి ప్రకటించిన వారిలో బాప్తిస్మమిచ్చు యోహాను మొదటివాడు. "మారు మనస్సు పొందుడి, దేవుని రాజ్యము ఆసన్నమైయున్నదని" అతడు ప్రకటించెను (మత్తయి 3:2). రాజ్యమును గూర్చి పాతనిబంధనలో దేవుడు చేసిన వాగ్దాన నెరవేర్పు కొరకు యూదులు ఆశతో ఎదురుచూచుచుండిరి. యోహాను మాటలను బట్టి అది సమీపముగానే యున్నదని వారికి విశదమాయెను.

రెండవ సాక్ష్యము ఇంకా గొప్పగా యున్నది. దానిని మనము అపార్ధము చేసి కొనలేము. గలిలయలో యేసు ప్రకటించుచు, "కాలము సంపూర్ణమై యున్నది, దేవుని రాజ్యము సమీపించి యున్నది" యని చెప్పుచుండెను (మార్కు 1:14-15). అయితే దేనికి కాలము సంపూర్ణమైయుండెను?

దానియేలు ప్రవచించిన ప్రకారము రోమీయులు రాజ్యమేలు చుండిరి. రోమా సామ్రాజ్యము అంతము కాక ముందు దేవుని రాజ్యము స్థాపించబడ వలసియుండెను. గనుక వాగ్దానము చేయబడిన రాజ్యము స్థాపించబడుట కుండుటకు అడ్డుపడేది యేదీలేదు.

వాగ్దానము చేయబడిన నిత్యరాజ్యము మొదటి శతాబ్ధములోనే స్థాపించబడె ననుటకు యేసు చెప్పిన ఈ మాటలు గమనించుము. "ఆయన-ఇక్కడ నిలిచియున్నవారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచిచూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని" యేసు పలికెను (మార్కు 9:1), యిది జరిగిందా? లేదా? మొదటి శతాబ్ధపు కాలములో బ్రదికియున్నవారి జీవిత కాలములోనే ఆ రాజ్య స్థాపన జరిగిందా, లేదా? ఆయన రాజ్యము రాకముందు దానిని గూర్చి దేవుడు పాతనిబంధన ప్రవక్తలద్వారా తెలియజేసారు. అది వచ్చే కాలమును గూర్చి కూడ ఆయన వారికి తెలియజేసారు. అది వారి జీవిత కాలములోనే జరుగునని యేసుచెప్పారు.

యేసు 12 మంది అపొస్తలులను ఏర్పరచుకొని వారిని ఇశ్రాయేలీయుల

యొద్దకు పంపుచు, "పరలోక రాజ్యము సమీపించియున్నదని చెప్పుడి" యని ఆజ్ఞాపించెను (మత్తయి 10:3). తదుపరి డెబ్బదిమంది శిష్యులను పంపుచు, "దేవుని రాజ్యము మీయొద్దకు వచ్చియున్నదని చెప్పుడి" యనెను (లూకా 10:9).



ఈ వాస్తవములను గమనించుము. దేవుడు ఎల్లవేళలా పాలించెను. ఆయన ఇశ్రాయేలును పాలించెను. అయినను రాబోవు నిత్య రాజ్యమును గూర్చి వారికి పదే పదే తెలియజేస్తు యుండెను. అది వచ్చు సమయమును ఆయన వారికి ప్రకటించెను. రాజ్యము స్థాపింపబడక ముందు ఆయన 84మంది వర్తమానికుల ద్వారా సాక్ష్యమిప్పించెను. వారిలో యేసు క్రీస్తేగాక, బాప్తిస్మమిచ్చు యోహాను కూడ యుండెను. ఇప్పుడు మిగిలియున్న ప్రశ్న అంతా రాజ్యమును గుర్తించుటే.

## రాజ్యమనగా యేమిటి?

మొదటి శతాబ్ధములో దేవుని రాజ్యము స్థాపించబడలేదనువారు దేవుని వాక్యముతో తమ భావములను ఎట్లు సమన్వయిస్తారు? యేసు వచ్చినప్పుడు దేవుడు రాజ్యమును స్థాపించాలనుకొన్నారుగాని, యూదులు యేసును రాజుగా స్వీకరించనందున దానికి బదులు ఆయన సంఘముగా మార్చుకొని క్రీస్తు రెండవరాకడలో దానిని స్థాపించునని వారు చెబుతారు. దేవుని నిత్య రాజ్యము, క్రీస్తు సంఘము ఒక్కటేయను ప్రాముఖ్య సత్యమునువారు విస్మరింతురు.

సంఘము రాజ్యము ఒక్కటేయను నాలుగు వాస్తవములను మనము గమనించవచ్చును. యేసు రాజ్యమునకు సంఘమునకు యేమీ వ్యత్యాసమున్నట్లుగా బోధించలేదు. (మత్తయి 16:13-19). క్రీస్తు తన సంఘమును కట్టుదునని, రాజ్యము యొక్క

తాళములను పేతురుకిత్తునని వాగ్దానము చేసెను. ఆయన ఆ రెంటికి యేమీ వ్యత్యాసము చూపలేదు. మేడగదిలో ఆయన రాజ్యములో ప్రభురాత్రి భోజనముండునని ఆయన వాగ్దానము చేసెను (మత్తయి 21:29). గాని ప్రభురాత్రి భోజనమును సంఘములో యుంచెను (I కొరింథీ 11:20-24). గనుక సంఘమే రాజ్యమైయున్నది. మరియు క్రీస్తు మరలవచ్చునప్పుడు ప్రభు రాత్రి భోజనము అంతమగును. ఆయన తన రాజ్యమును తండ్రికి అప్పగించును (I కొరింథీ 11:24-26).

యేసు రాజ్యమును వాగ్దానము చేసారు గనుక అదియేమాయెను? అయన రాజ్యమైన సంఘమాయెను! గనుక సంఘమే దేవుని రాజ్యమై యున్నది. మరల పెంతెకొస్తుకు ముందున్న లేఖనములన్నియు రాజ్యము కొరకు ఎదురుచూచుచుండెను. పెంతెకొస్తు తరువాత సంఘము/రాజ్యము స్థాపించబడియున్నట్లు అవి సూచించుచున్నవి.

కొలస్సయలో క్రీస్తు సంఘములో యున్నవారు అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదల చేయబడితాను ప్రేమించిన తనకుమారుని యొక్క రాజ్య నివాసులుగా చేయబడితిరని హెచ్చరింపబడిరి (కొలస్స 1:13). గనుక ఈ మొదటి శతాబ్ధపు క్రైస్తవులకు రాజ్యము భవిష్యత్తులో లేదు. వారు దానిలోనే యుండిరి! యోహాను ఆసియా లోని ఏడు సంఘములకు వ్రాయుచు అతడు రాజ్యములో వారితో పాలి భాగస్థుడనని చెప్పెను (ప్రక 1:9). హెబ్రీక్రైస్తవులు రాజ్యమును పొంది యుండిరని హెచ్చరింపబడిరి (హెబ్రీ 12:28). అది భవిష్యత్తులో కాదు, ఇప్పుడేవారు అందులో యున్నారు. రాజ్యమును స్థాపింతునని దేవుడు వాగ్దానము చేసారు. సంఘములో యున్నవారు ఆయన రాజ్యపౌరులు. దేవుని మనస్సులోయున్న రాజ్యమే క్రీస్తు సంఘము!

## ముగింపు

ఆ రాజ్యమునకేమి జరుగును? యేసు మరల వచ్చినప్పుడాయన తన రాజ్యమును తండ్రికి అప్పగించును, అప్పుడు అంతము వచ్చును (I కొరింథీ 15:24). యేసు ఇప్పుడు రాజులకు రాజుగా పాలించుచున్నారు. కడవరి శత్రువగు మరణము నశింప జేయబడువరకు ఆయన పాలించుచునే యుండును (I కొరింథీ 15:24,I కొరింథీ15:26). నిత్యత్వము నుండి దేవుడొక సంకల్పము కలిగి యుండెను. అది ఆయన రాజ్యమును స్థాపించుటే. క్రీస్తుసంఘ సభ్యులందరు ఆయన రాజ్య పౌరులైయున్నారని తెలిసికొనుట ఎంత ఆశీర్వాదమో! ఆయన నిత్యసంకల్పములో మనము భాగస్థులమై యున్నాము!

–డేన్ జెన్‌కిన్స్

# మనమేల క్రీస్తు సంఘసభ్యులమైతిమి?

## (Why are we members of the church of Christ?)

*-Owen D. Olbricht*

మీరు క్రీస్తు సంఘ సభ్యులుగా ఎందుకున్నారు? అని కొందరు ఆసక్తిపరులు మనలను ప్రశ్నిస్తు యుంటారు. యిది మంచి ప్రశ్న గనుక బైబిలునుండియే జవాబిచ్చుటకు సిద్ధపడియుండుడియని పేతురు చెప్పాడు (I పేతురు 3:11).

### క్రీస్తు సంఘస్థులమైతిమి ఏలయనగా...

ఒకే ఒక్క శరీరమున్నదని క్రొత్తనిబంధన బోధించుచున్నది (రోమా 12:5;I కొరింథీ 10:17; 12:10; ఎఫెసీ 3:6; 4:4; కొలస్స 3:15). ఆ శరీరమే సంఘము (ఎఫెసీ 1:20-22; కొలస్స 1:18, 24). క్రీస్తు శరీరమైన ఆసంఘములోనికి బాప్తిస్మముద్వారా మనము చేర్చబడితిమి (Iకొరింథీ 12:27). ఇంకొక మాటలో బాప్తిస్మము ద్వారా మనం ఆయన శరీరములో ఒక అవయవముగా చేర్చబడితిమి (రోమా 6:3; గలతీ 3:27). ఈరీతిగా ఆయన శరీరములో ఒక్కొక్కరము అవయవములుగా ఏర్పడితిమి. ఆశరీరమే క్రీస్తు సంఘము (I కొరింథీ 12:20, 27; రోమా 12:5).

యేసు బోధించిన ఒకే ఒక్క బాప్తిస్మము (ఎఫెసీ 4:4) మనలను ఆయన శరీరములోని అవయవములుగా చేయును (మార్కు 16:16; I కొరింథీ 12:13). బాప్తిస్మము పొందక ముందు మనము సువార్తను విని విశ్వసించాలి (అపో.కా 8:12), మారుమనస్సు పొంది ఆయననామమును ఒప్పుకొనాలి. (అపో.కా. 2:38; రోమా 10:9-10). ఆ ఒకే బాప్తిస్మము మనలను క్రీస్తు శరీరములో చేర్చును.

### ఆ సంఘములో యుండుటకు మనం ఎందుకు ఎంచుకొన్నాము?

యేసుకు ఆయన సంఘముకు యున్న సంబంధము వలన మనం ఆయన సంఘ సభ్యులమై యున్నాము. ఏలయనగా:

- క్రీస్తే సంఘమును నిర్మించినవాడు (మత్తయి 16:18)
- సంఘముకొరకు ఆయనేతన స్వ రక్తముచిందించారు (అపో.కా 20:28).
- సంఘములో ఆయనకే మహిమ (ఎఫెసీ 3:21).

- సంఘముకు శిరస్సు ఆయనే (ఎఫెసీ 5:23, 24).
- దాని రక్షకుడు ఆయనే (ఎఫెసీ 5:23).
- దానికొరకు తన్నుతాను అప్పగించు కొనెను (ఎఫెసీ 5:25)
- వాక్యము ద్వారా ఉదకస్నానము చేత సంఘమును పవిత్రపరచెను (ఎఫెసీ 5:26).
- దానికి ముడతగాని, కళంకముగాని యేమీ లేకుండా ఆయన దానిని పవిత్రపరచును (ఎఫెసీ 5:27).
- ఆయన సంఘములో యున్నవారి పేర్లు పరలోకములో వ్రాయబడి యున్నవి (హెబ్రీ 12:22, 23).

క్రీస్తుతో మనకు గల సంబంధమును బట్టి మనకు కలుగు ఆశీర్వాదముల వలన మనం ఆయన సంఘ సభ్యులమై యున్నాము.


## అతి ప్రాముఖ్య కారణము

పైన చెప్పబడిన ఆఖరికారణమువలన బహుశమనం ఆయన సంఘములో సభ్యులమై యున్నాము. సంఘము జ్యేష్టుల సంఘమై యున్నది. పాతనిబంధనలో జ్యేష్ట కుమారుడు ఎట్లు ఆశీర్వదించ బడేవాడో అట్లే క్రీస్తు సంఘ సభ్యులు కూడాను (హెబ్రీ 12:22, 23).

క్రీస్తు సంఘ సభ్యులుగా మనము క్రొత్త పరలోక యెరుషలేములో ప్రవేశింతుము (ప్రక 21:2). మన పేర్లు గొర్రెపిల్ల జీవ గ్రంథములో వ్రాయబడియున్నవి (ప్రక 21:27). మన పేర్లు అందులేకపోతే శిక్షింపబడుదుము. “ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్లు కనబడని యెడల వాడగ్నిగుండములో పడవేయబడును (ప్రక 20:15).

మనము క్రీస్తు సంఘములోనికి బాప్తిస్మము పొందితివిు గనుక సంఘములో యున్నాము. మనలో ఎవడు అగ్ని గంధకములతో మండు గుండములో పడవేయుటకు ఇష్టపడడు. మనము క్రీస్తు సంఘములో యున్నందున దాని ఆశీర్వాదములననుభవింతుము మరియు యేసు ప్రభువుతో నిత్యము జీవింపగోరుచున్నాము.

– ఓవెన్ ఆల్‌బ్రిక్ట్



# ఆయనయందు మీరును సంపూర్ణులైయున్నారు
## (Complete in Him)

***-Fred Dillon***



"మరియు ఆయన యందు మీరును సంపూర్ణులై యున్నారు; ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సైయున్నాడు" (కొలస్స 2:10).

మానవుడు జీవితంలో ఎప్పుడు సంపూర్ణుడగుతాడు? అతడు జీవించిన సంవత్సరములు సుదీర్ఘములయితే, మెతూషెల అందుకు అర్హుడే. అతడు భూమిపై 969 సంవత్సరములు బ్రదికినట్లు లేఖనములు చెబుతాయి. అయితే అతని గూర్చిన యితర సమాచారము యేమిలేదు. అతడు బ్రదికాడు, చనిపోయాడు.

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ఈ భూమిపై శరీరాకారముగా 33 సంవత్సరములు మాత్రమే బ్రదికారు. అయినను "యేసు చేసిన కార్యములు ఇంకను అనేకములు కలవు. వాటిలో ప్రతిదానిని వివరించి వ్రాసిన యెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైన చాలదని నాకు తోచుచున్నదని" యోహాను వ్రాసాడు (యోహాను 21:25).

గనుక ఈ లోకములో ఎంత కాలము జీవించామను దానిని బట్టిగాక, సర్వసృష్టికర్తతో మనకున్న సంబంధము పై మన సంపూర్ణ జీవితము ఆధారపడియుండును (యోహాను 1:3). ఈ లోకంలో మన క్రియాజీవితము, అది ఆర్థిక సాంఘిక, రాజకీయంగా ఏదైనను దానిని దేవుని చిత్తమునకు మనము చూపించు విధేయతతో పోల్చినప్పుడు అది నిమిత్తమాత్రముగా అగుపడును. (రోమా 12:1-2).

నేను అనేకులైన ప్రముఖులతో పరిచయముగలవాడను వారిలో ఎవరు క్రైస్తవులు కారు. వారు సాధించిన

విషయములను బట్టి ఈలోకం వారిని గుర్తించవచ్చును. గాని వారి జీవితములు సంపూర్ణములా? ప్రభువు ఒక్కడు మాత్రమే దానిని నిశ్చయించు అధికారము గలవాడు.

యేసు తన జీవనకాలములో "జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను" (లూకా 2:52). మనందరము ఆయనవలె అన్ని విషయములలో ఎదుగవలెనని ప్రభువు కోరుచున్నారు. ఆయన శిరస్సయి యున్నాడు (ఎఫెసీ 4:15). అట్లు కాకపోతే దేవుని దృష్టిలో మన జీవితములు సంపూర్ణములు కావు.

విశ్వాసము, మారుమనస్సు, బాప్తిస్మముల ద్వారా మనము యేసు క్రీస్తునందు సంపూర్ణులమగునట్లు క్రొత్తనిబంధనను మనకు ఇచ్చియున్నారు. క్రైస్తవ లక్షణములను మనము అలవరచుకొనవలసియున్నది (2 పేతురు 1:5-11). దేవుని యొక్క సర్వాంగ కవచమును మనము ధరించుకొనవలసి యున్నది (ఎఫెసీ 6:10-17). మన దైనందిన జీవితంలో ఆత్మఫలములను మనము ఫలించవలసియున్నది (గలతీ 5:22-23). మనము ఆత్మతో నడుచుచు, శరీర కార్యములను త్యజించవలసి యున్నది (గలతీ 5:16). అది మరణ పర్యంతము నమ్మకముగా యుండవలసి యున్నది (ప్రక 2:10; I కొరింథీ 15:58).

అది దాసుని జీవితం జీవించవలసి యున్నది. ఆయనలో సంపూర్ణులమై యుండగోరిన యెడల వినయము విధేయత గలిగి జీవించవలసియున్నది. "కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్దనుండి పారిపోవును. దేవుని యొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును. పాపులారా మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి" (యాకోబు 4:7-8). "ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును" (యాకోబు 4:10). నీవు సంపూర్ణ జీవితమును కాంక్షించు చున్నావా? అయితే:

సువార్తను వినుము (యోహాను 6:45). యేసు క్రీస్తుకు లోబడుము (2 థెస్స 1:7:9; హెబ్రీ 5:8-9). ఆత్మను బట్టి నడుచుకొనుము (గలతీ 5:25)

అప్పుడు నీ జీవితము సంపూర్ణము కాగలదు. ఏలయనగా ఆత్మీయాశీర్వాదములన్నీ క్రీస్తునందే యున్నవి (ఎఫెసీ 1:3). ఆయనలో మనకు రక్షణ యున్నది (2 తిమో 2:10). ఆయనలో మనకు రక్షణ, మన పాపములకు విమోచన యున్నది (కొలస్స 1:13-14). ఆయనలో మనకు నిత్యజీవితమున్నది (I యోహాను 5:11).

– ఫ్రెడ్ డిల్లాన్

# దేవుని ప్రజలు ధరించవలసిన నామమేది?

## (What is the Name that God's People are to wear?)

*-I.D. Byars*

పేరులో యేమీలేదని కొందరు అనాలోచితంగా మాటలాడతారు. గాని దానిని ఎవరు నమ్మరు. అలాగని ఎవరైనా చెబితే అతని పేరు దయ్యమని చెప్పిచూడుము! వెంటనే అతని కోపము ఎట్లు వస్తాదో చూడుము! పేరులో యేమీ లేకపోతే దయ్యము అనే పేరు పెట్టుకొంటే పోయేది ఏమున్నది?

మత సంబంధమైన అనేక బిరుదులను నేడు ప్రజలు ధరించుకొనుచున్నారు. దానిలో యేదీ బైబిలులో కనబడదు. దేవుని వాక్యములో యున్నట్లు గాక మానవ కల్పిత నామమును ధరించుకొనుట వింతకాదా? "అంతియొకయలో శిష్యులు మొట్టమొదట క్రైస్తవులనబడిరి" (అపొ.కా. 11:26). అపొ. పేతురు, "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధననుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను'' అని చెప్పాడు (I పేతురు 4:16). పౌలు అగ్రిప్పను క్రైస్తవునిగా చేయజూచాడు (అపొ.కా 26:28). నేడు యిది మనకు చాలదా?

క్రైస్తవుడు అను నామము దేవునిచే ప్రతిష్ఠింపబడిన నామము. ఆయన ప్రజలు ఆ పేరును ధరించుకొనవలెను. యేసు క్రీస్తు యిచ్చు రక్షణలోనికి అన్యజనులు కూడ సంఘములోనికి వచ్చినప్పుడు ఆనామము ఇయ్యబడవలసి యుండెను (యెషయా 62:2;65:15). అది అపొస్తలుల కార్యములు 10వ అధ్యాయముకు ముందు ఇయ్యబడి యుండలేదు. అప్పటికింకా అన్యజనులు రక్షణలో ప్రవేశించలేదు. దాని తరువాత అధ్యాయములోనే అనగా అపొ.కా. 11:26 లో క్రైస్తవుడు అను నామము ఇయ్యబడుట ప్రాముఖ్యము కాదా?

పురాతనమైన ఘనమైన, ప్రత్యేకమైన నామము ఏదైనాయుంటే ఆత్మావేశముగల ప్రవక్తద్వారా చెప్పబడిన నామముకు అది సాటిరాదు. అపొస్తలుల కాలములో తన ప్రజలను క్రైస్తవులని పిలుచుట దేవుని అభీష్టమాయెను. ఆయన కిష్టమైనన నామము నేడు కూడ అదే. క్రైస్తవుడు అను పేరును బట్టి మనము దేవుని ఘనపరుచుదుమని ఎన్నడు మరచి పోరాదు. అంతకన్న ఎక్కువకాదు, తక్కువ కాదు, సంఘము క్రీస్తు యొక్క వధువై యున్నది. అది తన భర్త యొక్క నామమును ధరించవలసియున్నది.

–ఐ.డి. బ్యార్స్

# కలిసి పిలువబడితిమి
# (Called out and Called together)

*-Royce Frederick*



"నా సంఘమును నేను కట్టుదును" (మత్తయి 16:18). పురుషులారా, మీరును మీభార్యలను ప్రేమించుడి... ఆయన సంఘమును ప్రేమించి దాని కొరకు తన్నుతాను అప్పగించుకొనెను (ఎఫెసీ 5:25-29).

సంఘము అను పదముకు పిలువబడినవారని యర్థము. ఎక్లీషియా అను గ్రీకుపదము యొక్క భావము అది. ఎక్లీషియా అంటే బయటకు పిలువబడిన వారని యర్థము.

అయితే మనయిష్టానుసారమైన మార్గములో పోవుటకు మనము పిలువబడలేదు. ఎక్లీషియా అనుపదము లో సమాజముగా కూడు కొనుట (assemble) అనే భావము కూడ యున్నది. మొదటి శతాబ్ధములో ఒక పట్టణముయొక్క సంగతులను చర్చించు

టకుగాను కొందరు పట్టణములోనుండి పిలువబడేవారు.

అట్లే క్రైస్తవులు కూడ క్రీస్తు మనలను పిలిచి సమావేశపరిచారు. ప్రపంచ మందంతటా సువార్తకు లోబడిన వారందరు ఆత్మీయమైన ఆయన శరీరముగా యుండుటకు పిలువబడి యున్నారు. "శరీర మొక్కటే". "సంఘ మను శరీరమునకు ఆయనే శిరస్సు" అని దైవవేదము చెప్పుచున్నది (ఎఫెసీ 4:4; కొలస్స 1:18).

ఈ భూమిపై మనం ఎక్కడవున్నా స్థానిక సంఘముగా మనము కూడుకొనాలని వాక్యము బోధించు చున్నది (రోమా 16:1, 5, 23). స్థానిక సంఘములన్నియు క్రీస్తు సంఘములే (రోమా 16:16). ఆయన సంఘమును నిర్మించారు. దాని కొరకై చనిపోయారు. మరియు ఆయన దానికి శిరస్సయి యున్నారు.

స్థానికంగా మిగతా క్రైస్తవులతో సమావేశమగుటలోయున్న అనేక ఆశీర్వాదములను, ప్రయోజనములను క్రీస్తు మనకు చూపించుచున్నారు. అభివృద్ధి జెందుటకు మనం కూడుకొం దుము. "వారు అపొస్తలుల బోధయందు ఎడతెగక నిలకడగా యుండిరి (అపొ.కా. 2:42)". వాక్యోప దేశము పొందుటకు ఒకచోట కూడుకొనుట వలన ఆత్మీయముగా మనం ఎదుగుదుము. "వారు కలిసియొక సంవత్సరమంతయు సంఘములో యుండి బహుజనులకు వాక్యము బోధించిరి''. (అపొ.కా. 11:26; 13:1; I కొరింథీ 1:10; 4:17; 2 పేతురు 3:16-18).

సహవాసము కొరకు మనము కూడుకొందుము. "వారు సహవాస మందు ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:42). దేవుని కుటుంబములో మనము సోదర సోదరీలము, సహచరులము, ఒకరి సుఖదుఃఖాలను ఒకరు పంచుకొందుము. ''విశ్వసించిన వారందరు ఏకముగా కూడితమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చర స్థిరాస్థులను అమ్మి అందరికిని వారి వారి అక్కర కొలది పంచి పెట్టిరి'' (అపొ.కా. 2:45-46; 4:33-37). "కాగా ఒక అవయవము శ్రమ పడునప్పుడు అవయవములన్నియు దానితో కూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత పొందుచున్నప్పుడు అవయవములన్నియు దానితో కూడ సంతోషించును" (I కొరింథీ 12:26). ప్రతి ఆదివారము కానుక లిచ్చుట ద్వారా మనము దేవుని పనిలో సహకరింతుము (I కొరింథీ 16:1, 2; 2 కొరింథీ 9:7). దేవుని కృప వలన మనము కలిసిపనిచేతుము, ఆయన మహిమార్థమై ఎక్కువ సాధింతుము (రోమా 12:4-15; I కొరింథీ 12:14-27; 15:58).

– రోయస్ ఫ్రెడరిక్

# ఆయన రాజ్యమును మొదట వెదకాలి

## (The Kingdom Must be First)

*-Neal Pollard*

యేసు ప్రభువు గొప్ప ప్రసంగము చేయుచు, "మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును" అని చెప్పారు (మత్తయి 6:33). ఆ రోజులలోను, ఈ రోజులలోను కూడా యిది నిర్లక్ష్యము చేయుచున్న ఆజ్ఞయైయున్నది. అయితే మన జీవితములో దేవుని రాజ్యము అత్యంత ప్రాధాన్యమైనదై యుండాలి.

రాజ్యము యొక్క ప్రాముఖ్యతను గూర్చి బోధించుచూ మత్తయి సువార్త 13వ అధ్యాయములో యేసు అనేక ఉపమానములు వినియోగించారు. ఈ బోధ మధ్యలో దాని భావమును గూర్చి తన శిష్యులకు చెప్పారు (మత్తయి 13:36-43). గురుగులను గూర్చి చెప్పిన ఉపమానములో దానిలోని భాగములను వివరించారు. గోధుమలు గురుగులు విభిన్నములు. క్రొత్త నిబంధన యంతటితో కలిసి ఈ ఉపమానము నిత్య ప్రాముఖ్యతను కలిగియున్న ఒకే ఒక్క సంస్థ యున్నది యని బోధించుచున్నది. గనుక దేవునికి ప్రీతికరముగా యుండగోరువాని హృదయములో దానికి మాత్రమే స్థానము ఉండాలి. మొట్ట మొదట ఆయన రాజ్యము మన హృదయాల్లో ఉండాలి.

క్రీ॥పూర్వము 600 సం॥లో 18 సంవత్సరముల వయస్సుగల దానియేలు యూదా జనాంగములో బబులోనులో బానిసత్వములో యుండెను. అతడు రాజవంశీయుడు. దేవునిచేత అనుగ్రహింపబడిన జ్ఞానమును సకల శాస్త్ర ప్రవీణతను కలిగి యుండుటయే గాక దానియేలు సకల విధములైన దర్శనములకు స్వప్నములకు భావము చెప్పే జ్ఞానము కలిగియుండెను (దానియేలు 1:17). దానియేలు గ్రంథము రెండవ అధ్యాయములో నాలుగు భూసామ్రాజ్యములు, మాదీయ పారసీక సామ్రాజ్యములు, బబులోను గ్రీకు సామ్రాజ్యము, రోమా సామ్రాజ్యము అనునవి. ఆ నాల్గవ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దాని కెన్నటికి నాశనము కలుగదు అని అతడు ప్రవచించెను (దానియేలు 2:44). అది నాశనము లేనిది, అపజయము నొందనిది నిత్యము వుండునట్టిది!

అయితే దానియేలు చెప్పిన రాజ్యము

యేంది? దానిని గూర్చి మత్తయి 16:13-19లో చెప్పబడినది. అక్కడ రాజ్యము - సంఘము అను పదములు సరి సమానముగా యేసు ఉపయోగించెను. ఒకడు రాజ్యములో ప్రవేశించుటకు అదే చేయవలెను. సంఘములో యున్న వారు ఎట్లు రక్షింపబడుదురో, రాజ్యములో యున్నవారు అట్లే రక్షింపబడుదురు. అందువలన రాజ్యము క్రీస్తు రక్తముచే కొనబడిన సంస్థయై యున్నది (అపో.కా. 20:28). అది క్రీస్తు యొక్క ప్రశస్త శరీరము (ఎఫెసీ 1:22-23), దేవుని యొక్క కుటుంబము (I తిమో 5:1-2) సరియైన ఫలములు ఫలించు ద్రాక్షతీగయై యున్నది (యోహాను 15:1-4).

సంఘము రాజ్యమై యున్నందున, దాని కొక ప్రత్యేకమైన రాజు ఉన్నాడు (క్రీస్తు), ప్రత్యేకమైన భూభాగమున్నది (సంఘము-విశ్వవ్యాప్తము), ప్రత్యేక పౌరులున్నారు (క్రైస్తవులు) ప్రత్యేక రాజ్యాంగము (క్రొత్తనిబంధన) యున్నది. రాజ్యము సామాన్యమైనది కాదు, భూసంబంధమైనది కాదు. క్రైస్తవుడైన వాడు సంఘముతో తనకేమి పనిలేదని చెబితే, రాజ్యము యొక్క ప్రాముఖ్యతను ఎరిగినవాడు కాదు.

### అదిక్రీస్తుది గనుక ప్రాముఖ్యమైనది

రాజ్యము క్రీస్తుకు చెందుతాది (అపో.కా. 20:28). అది దైవికమైన పరలోక రాజ్యము (యోహాను 18:36). అది ఈ లోకములో యున్నదిగాని దాని అధికారమంతయు పరలోకములో యున్నది. అందువలననే క్రైస్తవుని జీవితంలో అది మొట్టమొదటయుండాలి.

నీవెరుగని వాడెవడైన నీవు అనుసరించుటకు కొన్ని నియమముల నిచ్చియుండిన యెడల, వాటిని బహుశ నీవు మనస్కరించి యుండక పోవచ్చును. నీ భార్య యిస్తే జాగ్రత్తగా ఆలోచిస్తావు. అయితే ప్రభుత్వ ఉద్యోగి గాని, పోలీసు అధికారిని గాని వాటిని యిస్తే, అనుసరించక పోవుట వలన కలుగు పర్యవసానములను బట్టి వాటికి లోబడుదువు. క్రీస్తు యొక్క సంఘములో యున్నవారు అనుసరింపదగిన సూత్రములను ఏ మానవుడు ఇయ్యలేదు. రాజ్యము క్రీస్తుకే చెందును. ఆయన తన పవిత్ర రక్తము వలన మానవుని రక్షించారు. గనుక అతని జీవితంలో ఆయన సంఘమైన రాజ్యము మొదట యుండాలి.

### అది స్థాపించబడిన కారణములను బట్టి ప్రాముఖ్యమైనది:

నశించకుండా రక్షింపబడి సురక్షితమైన స్థావరములో యుండగోరు వారందరికి దేవుడు సంఘమును సంకల్పించారు (యోహాను 3:5). ఈ లోక పొలములో ఉన్న ఏకైక మంచి విత్తనములు రాజ్య నివాసులు, రాజ్యములో లేనివాడు నిస్సారమైన, నిష్ఫలమైన విత్తనము. వ్యక్తిగత రక్షణను కోరువాని క్షేమార్థము

దేవుడు తన రాజ్యమును స్థాపించెను.

రక్షింపబడిన వారు యేసు యొక్క సువార్తను ప్రకటించాలి. అది రక్షణ సువార్త. పాపము నుండి రక్షింపబడిన వాడు స్వార్థపరుడై ఆ రక్షణను తన యొద్దనే ఉంచుకొనరాదు. యేసుకు పనివారు అవుసరము (లూకా 10:2). ఆయన శిష్యులు సర్వలోకమునకు సువార్త బోధించాలని ఆయన ఆజ్ఞాపించారు. (మార్కు 16:15).

గాయపరచబడిన వారికి వైద్యశాలగా దేవుడు సంఘమును సంకల్పించారు (యాకోబు 1:27; గలతీ 6:10). సంఘము సాంఘిక పరిచర్యచేయు ఒక సంస్థకాదు. గాని ఆపదలలోయున్నవారికి అది సహాయము చేయును. ఆపదలలో యున్న వారిని చూచియు సహాయము చేయకపోతే అది క్రియలు లేని విశ్వాసమగును (యాకోబు 2:14-18). దేవుని చిత్తమును నెరవేర్చుచు దాని ప్రయోజనమును పూర్ణము చేసిన యెడల దేవుడు ఘనపరచబడును.

**సంఘము యొక్క గమ్యమును బట్టి అది ముఖ్యమైనది.**

క్రీస్తుమరల వచ్చినప్పుడు ఆయన రాజ్యమును తండ్రియైన దేవుని కప్పగించును. అప్పుడు అంతము వచ్చును అని పౌలు తెలియజేసాడు (I కొరింథీ 15:24). మనము బ్రదికి యుండగా రాజు కొరకు పనిచేయాలి. ప్రతి క్రైస్తవుడు క్రీస్తువలె "పగలున్నంత వరకు నన్ను పంపిన వాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయ లేడు" అని చెప్పగలగాలి (యోహాను 9:4). భూమిపై నున్న ప్రతి వ్యక్తికి ఒక జీవితము, కొన్ని తలాంతులు ఇయ్య బడ్డాయి. ఒకన్ని జీవితం అంతమయ్యే సరికి అతడు పని చేసే టైమ్ ముగియును. గాని పునరుత్థాన దినమొకటి వచ్చును. (యోహాను 5:28-29). అప్పుడు అందరు రాజు యొక్క సింహాసనము యెదుట నిలువ బడుదురు (మత్త 25:31-34).

చివరగా రాజ్యము తండ్రికి అప్పగించబడినను, రాజ్యములోయున్న వారందరు రక్షింపబడుదురు అని I కొరింథీ 15లో బయలుపరచబడినది. గోధుమల నుండి గురుగులను దూతలు పోగుచేసి నిత్య నరకాగ్నిలో వాటిని కాల్చివేతురు. నీతిమంతులైతే సూర్యుని వలె తేజరిల్లుదురు. రాజ్యము నిశ్చలమైనది, అది నాశనము లేనిది (హెబ్రీ 12:28; దానియేలు 2:14).

రాజ్యము ఏమైయున్నదో, అది ఎవరిదో, ఎందువలన అదియున్నదో, ఎక్కడికి వెళ్ళుచున్నదో గమనించిన తరువాత దానిని మన జీవితంలో మొదట యుంచాలి. రాజ్యము యొక్క రాజే మనలను దానిలోనికి ఆహ్వానించు చున్నందున దానిలో ప్రవేశింపకపోతే అది ఎంతో దౌర్భాగ్యము! - నీల్ పోల్లార్డ్

# నీ నామమును స్తుతించెదను

## (I will praise Thy Name)

*- Loy Mitchell*



యెహోవాకు స్తుతి కలుగునుగాక! ఆయన ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునైయున్నారు. "శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి యుక్త కాలములయందు ఆ ప్రత్యక్షతను కనుబరుచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నారు" (I యోహాను 20:28).

మనము ప్రభువును ఘనపరచి స్తుతించువారలము. అను దినము మనం పాడే స్తుతిగీతముల ద్వారా యిది జరుగును. హెబ్రీ పత్రిక లేఖకుడిట్లు హెచ్చరించుచున్నాడు; "కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించుదము" (హెబ్రీ 13:15). పేతురు ఇట్లనుచున్నాడు. "అయితే మీరు చీకటిలోనుండి

"యెహోవా నీవేనా దేవుడవు. నేను నిన్ను హెచ్చించెదను, నీ నామమును స్తుతించెదను. నీవు అద్భుతములు చేసితివి, సత్య స్వభావము ననుసరించి నీవు పూర్వకాలమున చేసిన నీ ఆలోచనలు నెరవేర్చితివి" (యెషయా 25:1).

ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయ ములను ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశు ద్ధజనమును దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు" (I పేతురు 2:9). భక్తి, పరిశుద్ధ జీవితముద్వారా ఆయనను ఘనపరుచుము. సంఘముగా కూడి వచ్చినప్పుడాయనను స్తుతించుము. ఆయన స్తుతినొంద దగినవాడు.

## ఆయన ఆశ్చర్య కార్యములు చేసినారు

1. ఆయన భూమిని, మానవుని సృజించారు (ఆది కా 1).
2. ఆయన నోవహును అతని కుటుంబమును జల ప్రళయము నుండి రక్షించారు.
3. ఆయన ఇశ్రాయేలీయులను బానిసత్వమునుండి రక్షించారు.
4. ఆయన ఇశ్రాయేలీయులకు కానానుదేశమునను గ్రహించారు.
5. ఆయన మన పాపముల నిమిత్తము తన కుమారుని బలియిచ్చారు (2 కొరింథీ 5:21).
6. ఆయన యేసును మృతులలో నుండి లేపారు (I కొరింథీ 15:1-4).
7. ఆయన మనకు రక్షణ మార్గము ననుగ్రహించారు (యోహాను 14:6; మార్కు 16:16).

## ప్రభువు యొక్క ఆలోచనలు యదార్థము


పరలోకమందున్న దేవుడు యదార్థవంతుడు. ఆయన నమ్మకమైన దేవుడు. ఆయన నమ్మదగిన వాడు. ఆయన శాసనములను, మాటలను మనము నమ్మవచ్చును. యేసు పరమందున్న తండ్రికి చేసిన ప్రార్థనలోని మాటలను గమనించుము. "సత్యము నందు వారిని ప్రతిష్ఠించుము; నీ వాక్యమే సత్యము'' (యోహాను 13:13). మానవుని పాపమునుండి సత్యము వేరుచేయగలదు. "మీరు సత్యమును గ్రహించెదరు, అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:32). సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారై యుండి యొకనినొకడు హృదయ పూర్వకముగాను మిక్కుటముగాను ప్రేమించుడి" (I పేతురు 1:22). మన రక్షణ కర్తయైన దేవుని ఎలప్పుడు స్తుతింతుము గాక!

**-లోయ్ మిచ్చెల్**




# తేలిన ఫలితార్థమిదే
# (The Conclusion of the whole Matter)

*- Wayne Barrier*



మానవుడు తన జీవితంలో కార్యసిద్ధి కొరకు, వినోదము, సుఖము సంతోషము భద్రతల కొరకు చేయు ప్రయత్నము లన్నియు కష్టతరములే. మీరెవరిని అడిగినా తాము ఈ జీవితంలో సంతృప్తిగాలేమనియే చెబుతారు. సైన్సులోను, టెక్నాలజీలోను అభివృద్ధి జెందిన కాలములో మనమున్నను, రోజులు ఇంకా బాగుండాలని అందరు కోరుకొంటారు. తమ జీవితంతో సంతృప్తిజెందియున్న వారు బహు కొద్దిమందియే. ఈ నిరాశను అధిగమించ గలమా? ఈ భూమి మీద జీవించిన మానవులందరిలో జ్ఞానుడైన సొలొమోను తన జ్ఞానమును బట్టి సంపదను శక్తిని సంపాదించుకొన్నాడు. వీటిని బట్టి తాను కోరుకొన్న రీతిగా పరిపూర్ణ సంతోషమును సంతృప్తిని వెదుకజూచాడు గాని అది అతనికి సాధ్యపడలేదు. తాను కనుగొన్న అనుభవాలు కొన్ని పాతనిబంధన గ్రంథములో ప్రసంగి గ్రంథములో మనకు దాచబడి యున్నాయి. మానవుని విధియంతటిని అతడు సంగ్రహించి చెబుతాడు. తన ధనసంపత్తిని, పేరు



ప్రఖ్యాతులను వినియోగించి అన్ని రీతులుగా ఆనందమునతడు వెదికినా అది అతనికి వ్యర్థమే యనిపించింది. ప్రసంగి 12: 8-14లో అతడు చెప్పిన దానిని గమనించుము.

“సమస్తము వ్యర్థమని ప్రసంగి చెప్పుచున్నాడు. సమస్తము వ్యర్థము. ప్రసంగి జ్ఞానియై యుండెను. అతడు జనులకు జ్ఞానము బోధించెను. అతడు ఆలోచించి సంగతులు పరిశీలించి అనేక సామెతలు అనుక్రమపరచెను. ప్రసంగి యింపైన మాటలు చెప్పుటకు పూనుకొనెను, సత్యమును గూర్చిన మాటలు యదార్ధభావముతో వ్రాయుటకు పూనుకొనెను. జ్ఞానులు చెప్పు మాటలు ములు కోలలవలెను చక్కగా కూర్చబడి బిగగొట్టబడిన మేకులవలెను ఉన్నవి. అవి ఒక్క కాపరి వలన అంగీకరింప బడినట్టున్నవి. ఇదియుగాక, నా కుమారుడాహితోపదేశములు వినుము; పుస్తకములు అధికముగా రచింపబడును, దానికి అంతము లేదు; విస్తారముగా విద్యాభ్యాసము చేయుట దేహమునకు ఆయాసకరము”.

“ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్ధమిదే దేవుని యందు భయంభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుచుండవలెను. మానవ కోటికి ఇదియే విధి. గూఢమైన ప్రతి యంశమును గూర్చి దేవుడు విమర్శ చేయునప్పుడు ఆయన ప్రతిక్రియను అదిమంచిదేగాని చెడ్డదేగాని తీర్పులోనికి తెచ్చును”.

దేవునియందు నమ్మక ముంచి ఆయన చిత్తమును జరిగించుటయే మానవుని యొక్క జ్ఞానము. ఈ జీవితావసరములను గూర్చిమనం చింతించనవసరంలేదని యేసు వాగ్దానము చేసారు (మత్తయి 6:25-34; 11:28-30). మనం దేవుని చిత్తానికి సమర్పించుకొని జీవిస్తే సుఖము, సంతోషము, సంతృప్తి అన్నీ లభిస్తాయి.

**- వేయిన్ బేరియర్**



# ఆ తొమ్మండుగురు ఎక్కడ?

## (Where are the Nine?)

*- Leroy Brownlow*

"యేసు ప్రభువు ఒక గ్రామములోనికి వెళ్లుచుండగా పదిమంది కుష్టురోగులు ఆయనకు ఎదురుగా వచ్చి దూరమున నిలిచి యేసుప్రభువా, మమ్ము కరుణించుమని కేకలు వేసిరి. ఆయన వారిని చూచి-మీరు వెళ్లి యాజకులకు కనుపరుచుకొనుడని వారితో చెప్పెను. వారు వెళ్లుచుండగా శుద్ధులైరి. వారిలో ఒకడు తనకు స్వస్థత కలుగుట చూచి గొప్ప శబ్దముతో దేవుని మహిమ పరుచుచు, తిరిగివచ్చి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, ఆయన పాదముల యొద్ద సాగిలపడెను; వాడు సమరయుడు. అందుకు యేసు-పదిమంది శుద్ధులైరి కారా; ఆ తొమ్మండుగురు ఎక్కడ? ఈ అన్యుడు తప్ప దేవుని మహిమపరుచుటకు తిరిగి వచ్చిన వాడెవడును అగపడలేదా అని చెప్పి-నీవు లేచి పొమ్ము; నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెనని వానితో చెప్పెను" (లూకా 17:12-19).

ఆ రోజులలో శుద్ధుడైన కుష్టురోగి సమాజములో తిరిగి ప్రవేశించుటకుగాను యాజకునికి కనబరచుకోవాలి (లేవీ. కా. 14:1-32). అందువలననే యేసు ఆ కుష్టురోగులను యాజకులకు కనబరచుకొనుడని చెప్పెను. ఆ పది మంది కుష్టురోగులు స్వస్థపరచ బడినను, వారిలో ఒక్కడు మాత్రమే కృతజ్ఞతగా స్తుతులు చెల్లించుచు యేసు నొద్దకు తిరిగి వచ్చాడు. అతడు సమరయుడు అంటే యూదుడు కాని అన్యజనుడు. సాధారణంగా కృతజ్ఞత భావము కలిగియుండని జనములోనుండి వచ్చినవాడు. ఒక్కోసారి ఎవరిని మనం తక్కువగా అంచనా వేస్తామో వారే ఎక్కువ చేస్తారు. ఎవరినుండి ఎక్కువ అపేక్షిస్తామో వారే చతికిల బడతారు. ఆ ఒక్కడే తిరిగివస్తే యేసు "పదిమంది శుద్ధులైరి కారా; ఆ తొమ్మండుగురు ఎక్కడ?" అని అడిగారు (లూకా 17:17). నేడు కూడా ఆ ప్రశ్న సరియైనదే.

### కృతఘ్నత (ingratitude) ఒక ఘోర పాపము

దేవుని మరచిన ప్రజలను కృతఘ్నత వర్ణిస్తాది: "వారు దేవునినెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు; **కృతజ్ఞతా స్తుతులు చెల్లింపను లేదు** గానితమ వాదముల యందు వ్యర్థులైరి" (రోమా 1:21).

అంత్యదినములలో తిరుగుబాటు చేయు ప్రజలను కృతఘ్నత వర్ణిస్తాది. "అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. ఏలయనగా మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షులు, బింకములాడువారు, అహంకారులు, దూషకులు, తలిదండ్రుల కవిధేయులు, కృతజ్ఞత లేనివారు, అపవిత్రులు, అనురాగ రహితులు అతిద్వేషులు, అపవాదకులు అజితేంద్రియులు, క్రూరులు, సజ్జన ద్వేషులు, ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు, దేవుని కంటే సుఖానుభవమును ఎక్కువగా ప్రేమించువారు" (2 తిమో 3:1-4).

కృతజ్ఞతలేని ఇట్టి స్వభావమును గూర్చి దేవుడు మనలను హెచ్చరించారు. "ఆయన మీ కొరకు ఎన్ని గొప్ప కార్యములు చేసెనో అది మీరు తలంచు కోవాలని" ఆయన కోరుచున్నారు (1 సమూ 12:24). కృతజ్ఞత లేకపోవడం మన యొక్క ఘోరబలహీనత, గొప్ప పొరబాటు. అది లేకపోతే ఆదర్శ ప్రవర్తన కవుసరమైన లక్షణం లేకపోయినట్లే.

## మానవుని యెడల మానవునికి కృతజ్ఞత లేకపోవుట

మానవులకు మానవులకు మధ్య కృతజ్ఞత లేక ప్రవర్తించిన సందర్భాలు బైబిలులో పెక్కు కలవు.

1. యాకోబు చేసిన దీర్ఘకాల పరిచర్యకు లాబాను కృతజ్ఞత యేమీ చూపలేదు. ఈ సంగతిని యాకోబు ఎరిగినవాడై లాబాను కుమార్తెలైన లేయా, రాహేలులతో ఇట్లన్నాడు: "మీ తండ్రికి నా యావచ్ఛక్తితో కొలువు చేసితినని మీకు తెలిసేయున్నది. మీ తండ్రి నన్ను మోసపుచ్చి పదిమార్లు నా జీతము మార్చెను" (ఆది.కా 31:6-7).

2. ఫరో సేవకుడగు పానదాయకుల అధిపతి యెడల యోసేపు దయగలిగి ప్రవర్తించి అతని కలకు సరియైన భావము తెలియజెప్పినను, ఆ కృతజ్ఞతహీనుడు రాజు తన ఉద్యోగమును తిరిగి తనకిచ్చి నప్పుడు "అతడు యోసేపును జ్ఞాపకము చేసికొనక అతని మరచిపోయెను" (ఆది.కా. 40:1-23).

3. ఇశ్రాయేలీయులను మోషే ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించెను. గాని కొద్ది దినములలోగానే, విడుదల పొందిన యూదులు మోషే మీద సణగిరి, రాళ్లు రువ్వి అతని చంపుటకు సయితము సిద్ధపడిరి (నిర్గ 17:1-4).

4. దావీదు సౌలు రాజును చంపకుండ విడిచిపెట్టెను (1 సమూ 24 అధ్యా). గాని కృతజ్ఞతలేని సౌలు దావీదును చంపుటకే సంకల్పించు కొనెను.

5. అబ్షాలోము తన తండ్రియైన దావీదు రాజుకు ఎంత కృతజ్ఞత కలిగియుండెనంటే, ఆ దేశపు ప్రజల

హృదయాలను రాజువైపుగాక తనవైపే త్రిప్పుకొనెను (2 సమూ 15:1-6). ఎంత కృతఘ్నత! ఎంత స్వార్థము!

## దేవుని యెడల మానవునికి కృతజ్ఞత లేకపోవుట

1. ఈ విషయంలో ఇశ్రాయేలీయులే ఒక గొప్ప ఉదాహరణ. దేవుని ప్రజలుగా వారు ప్రత్యేకముగా దీవించబడినను, వారు దేవుని మరచిపోయారు. మోషే వారిని గూర్చి చెబుతు, "నిన్ను పుట్టించిన ఆశ్రయ దుర్గమును విసర్జింతివి. నిన్ను కనిన దేవుని మరచితివని" చెప్పెను (ద్వితీ 32:18).

2. సౌలుకు పేరు ప్రఖ్యాతులు లేనప్పుడు అతడు దేవునికి విధేయుడైన సేవకునిగా యుండెను గాని దేవుడతనికి పేరు ప్రఖ్యాతులనను గ్రహించేసరికి, తన ఆశీర్వాదమునకు కారకుడైన వానిని మరచాడు (1 సమూ 15:10-26). ధన సమృద్ధి తరచు కృతఘ్నతకు దారితీస్తాది. ధనహీనతను, నిరుపేద స్థితిని అనుభవించే వరకు వారికి కృతజ్ఞతా భావములు ఉత్పన్నము కావు. తమ పెరటిలో యున్న బావి ఎండిపోతేనే గాని దాని ప్రయోజనమును మనుష్యులు తెలిసి కోలేరు.

### అయితే ఆ తొమ్మండుగురు ఎక్కడ?

పై సందర్భములను బట్టి మనం ఈ ప్రశ్న వేసుకోక తప్పదు; ఆ తొమ్మండుగురు ఎక్కడ?

అనుదినం శారీరకంగాను, ఆత్మీయం గాను వేలాది దీవెనలతో మనం దీవించ బడుచున్నాము (ఎఫెసీ 1:3; యాకోబు 1:5,17). గాని తరచు మనకు అన్నం పెట్టిన వారినే మరచిపోతాము! అనేకులు అన్నం తింటారుగాని, దాన్ని దయచేసిన దేవునివైపు చూడనే చూడరు.

రోగము నుండి, వ్యాధి బాధలనుండి విడుదల పొందిన వారిలో ఎవడో ఒకడు ఆరాధనకు వచ్చి కృతజ్ఞత చెల్లించుచుండవచ్చును, గాని మిగతా తొమ్మండుగురు ఎక్కడ?

అగ్ని ప్రమాదము నుండి, ఏక్సిడెంటు నుండి, యుద్ధము నుండి రక్షింపబడి సజీవుడుగా యున్నవాడెవడో ఒకడు ఆరాధనలో పాలుపొంది కృతజ్ఞత చెల్లించుచుండ వచ్చును గాని ఆ తొమ్మిది మంది ఎక్కడ? వారికి కృతజ్ఞత లేదు! అభినందనలేదు!!

మనం పనిచేసుకొను నిమిత్తం సోమవారం నుండి శనివారం వరకు దేవుడు మనకు ఆరు రోజులు మట్టుకు జీవాన్ని, తరుణాలను యిచ్చారు. (అపో. కా. 17:25; నిర్గ 20:9). గాని వారంలో మొదటి దినాన్ని యేమి చేశాము? ప్రభువు దినాన్ని ఎట్లు గడుపుచున్నాము? ప్రభువు దినాన్ని కృతజ్ఞతా భావముతో గడపాలని చెబుతు, చైనా దేశీయుడైన బోధకుడు ఒక ఉదాహరణ చెప్పాడు. ఒక మనుష్యుడు తన జేబులో ఏడురూపాయ నాణెములతో

బజారుకు వెళ్లాడు. అక్కడొక బిక్షగాని దుస్థితి చూచి వానికి ఆరు రూపాయలు దానం చేసేసాడు. గాని అతను వెళ్లుచుండగా వెనుక నుండి ఆ బిక్షగాడు వచ్చి ఆ ఏడో రూపాయిని, కూడా దొంగిలించేసాడు. వాడెంత హీనుడో! అవునని నీవను కొనేలోగా, నీవు కూడా అంతే హీనుడవని నిన్ను నీవే తీర్పు తీర్చుకొనుచున్నావు. కృపగల దేవుని చేతినుండి నీవు ఆరు దినములు పొందియున్నావు. దానితో సంతృప్తి చెందక ఏడోదినాన్ని కూడా నీవు ఆయన నుండి దొంగిలించు చున్నావు గనుక ఆరాధన సమయంలో కానుక లెత్తుచుండగా, "ఆ తొమ్మిది మంది ఎక్కడ?" (1 కొరింథి 16:1-2).

ఆత్మల రక్షణ కొరకై స్థానిక సంఘము చేయు కృషిలో, "ఆ తొమ్మండుగురు ఎక్కడ?". ఇతరులను రక్షించడానికే మనము రక్షింపబడ్డాము. అపొ.పౌలు సువార్తను గూర్చి ఇతరులకు రుణపడి యున్నానని తలంచాడు. "గ్రీసు దేశస్తులకును, గ్రీసు దేశస్థులుకాని వారికిని జ్ఞానులకును మూఢులకును నేను ఋణస్థుడను; కాగా నావలన నైనంత మట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను. సువార్తను గూర్చి నేను సిగ్గుపడు వాడనుకాను" అని అతడు చెప్పాడు (రోమా 1:14-15).

## కృతజ్ఞత కలిగి యుండుడి

"మరియు కృతజ్ఞులైయుండుడి" యనునది దేవుని ఆజ్ఞ (కొలస్స 3:15). "ప్రతి విషయమునందును కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి" (1 థెస్స 5:18). "ప్రార్థన యందు నిలకడగా యుండి కృతజ్ఞత గలవారై దాని యందు మెలకువగా ఉండుడి" (కొలస్స 4:2).

మనదైనందిన జీవితంలో దేవునికి తోటి మానవులకు కృతజ్ఞత కలిగియుండు సంగతులనేకములున్నాయి. తినడానికి తిండి, కట్టుకొనడానికి బట్ట, ఉండడానికి వసతి,చేయడానికి పని, మంచి భార్య/ భర్త, పిల్లలు, మిత్రులు, సంఘము వగయిరాలన్నిటి కొరకు దేవునికి కృతజ్ఞత కలిగి యుందము.

"కాగా దేవునిచేత ఏర్పరచబడిన వారును, పరిశుద్ధులును ప్రియులునైన వారికి తగినట్లు మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయ మును సాత్వికమును దీర్ఘశాంతమును ధరించుకొనుడి" (కొలస్స 3:12). కృతజ్ఞత కలిగియుండుడి. ఆ తొమ్మండు గురివలె యుండకుడి. స్వస్థత పొంది కృతజ్ఞతా స్తుతులు చెల్లించుటకు యేసు నొద్దకు తిరిగి వచ్చిన ఆ సమరయుని అనుకరించుడి.

- లీరోయ్ బ్రౌన్లో

# సరియైన పద్ధతిలో
## (In Due Order)

***- Maxie B. Boren***



ఉజ్జాను గూర్చియు నిబంధన మందసమును గూర్చియుయున్న సందర్భమును బైబిలు చదువువారందరు ఎరిగియే యుందురు. దేవుడతనని మొత్తగా అతడు మరణించెను (2 సమూ 6:6-7). అతనిది సదుద్దేశమే అయినను దేవుని మందసమును ముట్టుకొనగానే దేవుడతని చంపెను. యిది తీవ్రమైన, కఠినమైన శిక్షగా మనకగుపడుచున్నను, ఆ విషయాన్ని గూర్చి బైబిలునందు పరిశోధిస్తే దాని ప్రత్యేకత మన కగుపడును.

లేవీయ వంశమువారు దేవుని మందసమును మోయవలెనని మనము తెలిసికొందుము (ద్వితీ 10:8). మరీ ముఖ్యముగా లేవీయులలో కహాతీయుల వంశము వారికి ఆ బాధ్యత అప్పగించ బడెను (సంఖ్యా 3:20). అహరోను కుమారులు దానిని సరిగా కప్పినతర్వాత కహాతీయులు దానిని మోయవలెను. దానిని ముట్టుకొనువాడు చచ్చునని దేవుడు ముందుగనే వారిని హెచ్చరించెను (సంఖ్యా 4:15). మందసము ప్రక్కన అమర్చబడిన ఉంగరముల గుండా

దూర్చబడిన మోతకర్రల సహాయముతో దానిని మోసికొనిపోవలెను (నిర్గమ 24:14,15).

2 సమూయేలు 6:1-7ను మరియు I దినవృత్తాంతములు 15:1-5లో యున్న సందర్భమును మనం చదివితే దావీదును తనతోయున్నవారును దేవుని మందసమును ఆయన చెప్పిన రీతిగా గాక వేరే విధముగా మోసికొని పోవుటయేగాక, దేవుడు చెప్పనివారి చేత అది తీసికొనిపోబడుచుండెనని మనము గ్రహించగలము. ఆ మందసమును మోతకర్రల మీదుగా గాకుండా ఇంకొక విధానములో ఒక బండిపై దానినుంచిరి. దానిని మోసిన వారు లేవీయులుకాదు. దేవుని విధానమును వారు నిర్లక్ష్యము చేసిరి. దేవుడిచ్చిన ఆజ్ఞ పాటించ నక్కర్లేదని వారనుకొంటిరి.

దేవుని ఖచ్చితమైన తీర్పు వలన కలిగిన విఘాతము తరువాత ఆ విషయమై దావీదు ఆలోచింపసాగాడు. అతడు సత్యమును తెలిసికొని, "లేవీయులు తప్ప మరిఎవరును దేవుని మందసమును ఎత్తకూడదని'' అజ్ఞయిచ్చెను. (I దినవృ 15:2). "ఇంతకు ముందు మీరు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా మందసమును మోయక యుండుటచేతను, మన దేవుడైన యెహోవా యొద్ద విధిని బట్టి విచారణ చేయకుండుటచేతను ఆయన మనలో నాశనము కలుగజేసెను'' అని అతడు ప్రజలకు తెలియజేసెను (I దినవృ 15:13). "తరువాత లేవీయులు యెహోవా సెలవవిచ్చినమాటను బట్టి మోషే ఆజ్ఞాపించినట్టు దేవుని మందసమును దండెలతో తమ భుజముల మీదికి ఎత్తుకొనిరి" (I దినవృ 15:15).

దేవుడు చెప్పినట్లు చేయుటకు వారు నిశ్చయించుకోగా అంతాసజావుగానే యుండెను. నేడును అట్లే, "దేవుని వాక్యమును విని దానినిగైకొనువారు ధన్యులు" (లూకా 11:28). అయితే దేవుని వాక్యమును చులకనగా చేయువారు తీవ్రమైన సమస్య నెదుర్కొందురు.

అందుకే దేవుని వాక్యము చొప్పున చేయాలనే మన విజ్ఞాపన ఎల్లప్పుడు సమయోచితమైనదే. దేవుని మనము సరియైన రీతిలో వెదుకవలెను. దానికి భిన్నముగా ప్రవర్తించితే వినాశనమేయని ప్రజలను మనం హెచ్చరించాలి (మత్తయి 7:21; 15:19). ఆయనకు లోబడితే దేవుడు సంతోషించును. సత్యమునకు భిన్నముగాను ఎన్నడు ప్రవర్తింపరాదు. దేవుని క్రమపద్ధతి గ్రంథములో బయలు పరచబడియున్నది. దానిని చులకన చేయరాదు. చులకన చేస్తే ఉజ్జాయొక్క గతియే మనకును కలుగును. "ఏలయనగా మనకు నిరీక్షణ కలుగుటయై పూర్వ మందు వ్రాయబడినవన్నియు మనకు బోధకలుగు నిమిత్తము వ్రాయబడెను" (రోమా 15:4).

**– మేక్సీ బోరెన్**

# నీ వినికిడి ఎట్లున్నది?

## (How is your Hearing?)

"కలిగిన వానికి ఇయ్యబడును, లేనివాని యొద్దనుండి తనకు కలదని అనుకొనినది కూడ తీసివేయబడును. గనుక మీకేలాగు వినుచున్నారో చూచుకొనుడని" యేసు హెచ్చరించెను (లూకా 8:18)

కొందరు యేసు మాటలను సంతోష ముతో వింటారు : "సామాన్య జనులు ఆయన మాటలు సంతోషముతో విను చుండిరి. "(మార్కు 12:37). ఆయన మాటలను సంతోషముతో విను వారు వెంటనే స్పందిస్తారు. "కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి; ఆదినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి" (అపో. కా. 2:41).

కొందరు యేసు మాటలను వింటూనే యుంటారు: "మృతుల పునరుత్థానమును గూర్చి వారు వినినప్పుడు కొందరు అపహాస్యము చేసిరి; మరికొందరు దీనిని గూర్చి నీవు చెప్పునది ఇంకొకసారి విందుమని చెప్పిరి. అయితే కొందరు మనుష్యులు అతని హత్తుకొని విశ్వసించిరి" (అపో.కా 17:32-33).

"ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనైయుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను" (అపో.కా. 20:7).

యేసు మాటలను వినుచున్నవారు నేడుకూడ యున్నారు. అయితే ఆయన మాటలకు లోబడక, ఇంకా వినాలి, ఇంకావినాలి యనుచు ఆయనకు అవిధేయులై యున్నారు. వారు వినుచునే యుంటారు గాని లోబడరు, గాని అటుయిటు ఆకర్షింపబడతారు.

కొందరు వాదించుటకు యేసు మాట లను వింటారు: "శాస్త్రులును పరిసయ్యు లును ఆయన మీద నిండ పగబట్టి ఆయన మీద నేరము మోపవలె నని యుండి ఆయన నోటినుండి వచ్చు ఏమాటనైనను పట్టుకొనవలెనని పొంచి వెదకుచు చాలా సంగతులను గూర్చి ఆయనను మాటలాడింపసాగిరి" (లూకా 11:54). తాము ముందుగనే నిర్ణయించు కొన్న అభిప్రాయములతో కొందరు యేసు మాటలను వింటారు. దురభిమాన ద్వేషముతో ఆయన మాటలు వింటారు. వారు వాదిస్తారు, ఎదురిస్తారు. పారం పర్యములనే పట్టుకొని వ్రేలాడతారు. లోబడరు.


యేసు మాటలను నీవెట్లు వినుచు న్నావు? లేఖనములతో వాదించుదువా? లేక యోగ్యమైన మంచి మనస్సుతో అంగీకరించి లోబడుదువా?

***- H to H***

# సిలువపైనున్న దొంగ బాప్తిస్మము పొందెనా?

## (Was the thief on the cross Baptised?)

*-Keith Parker*



నీవెప్పుడైనా దొంగను చూచావా? నీవెప్పుడైనా దొంగల బారిన పడ్డావా? ఏమైనా కోల్పోయావా? అట్లయితే దొంగను ప్రేమించడం కష్టమే.

ఒక సందర్భములో యేసు ఒక దొంగకు తన ప్రేమను ప్రకటించారు. "నేడు నీవు నాతో పరదైసులో యుందువని" ఆయన అతనికి చెప్పారు.

బాప్తిస్మము పొందకుండా రక్షింపబడవచ్చునని కొందరు ఈ దొంగ యొక్క ఉదాహరణ మనకు చెబుతారు. "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడునని" ఆయన మార్కు 16:16లో చెప్పినను వారు ఆ దొంగను చూడండి యని అంటారు.

ఆ దొంగ బాప్తిస్మము పొందాడా? అతడు బాప్తిస్మము పొందిన విశ్వాసియని ఒకాయన చెప్పారు. బైబిలును చదివితే అతడు బాప్తిస్మము పొందాడని చెప్పడానికే ఎక్కువ రుజువులున్నాయి. అతడు బాప్తిస్మము పొందియుండవచ్చు అనడానికి 5 రుజువులను గమనించుము.

**1. అతడు బాప్తిస్మము పొందలేదని** బైబిలు చెప్పుటలేదు. అతడు దొంగ, దోచుకొనువాడు, పాపియని బైబిలు అతని వర్ణించుచున్నది. నేనొక పాపిని, బాప్తిస్మము పొందిన విశ్వాసిని. అలాగే ఆ దొంగ బాప్తిస్మము పొందిన విశ్వాసి యగు పాపియై యున్నాడు.

**2. ఆదొంగ దేవునికి భయపడిన వాడు.** ఇంకొక దొంగ యేసును నిందిస్తుయుంటే అతని గద్దించి "నీవు కూడ అదే శిక్షావిధిలో యున్నావు గనుక దేవునికి భయపడవా?"యని చెప్పాడు (లూకా 23:40).

**3. ఆ దొంగ పరలోక రాజ్యమును గ్రహించుకొన్నాడు:** అతడు ఆయనను చూచి, "యేసూ నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను" (లూకా 23:42). యేసు భూ సంబంధమైన రాజ్యమును స్థాపించునని అనేకులు తలంచారు (నేడును కొందరు అట్లే తలస్తారు). అయితే యేసుయొక్క ఆత్మీయ రాజ్యమునుగూర్చి అతనికెట్లు తెలుసు? బహుశా అతడు యేసుబోధలను విన్నాడు, సరిగ్గా అర్థము చేసికొన్నాడు.

**4. ఆ దొంగ రెండవ నేరస్థుని గద్దించాడు:** మత్తయి 27:44లోను మార్కు 15:32లోను ఆ యిద్దరు నేరస్థులు యేసును దూషించినట్లు చెప్పబడినది. అయితే సిలువ మీద వ్రేలాడుచు చనిపోబోతున్న వానికి క్రైస్తవమనస్తత్వము యేమీవుండదు. అయితే లూకా 23:40లో అతడు ఇంకొక నేరస్థుని యేసును గూర్చి గద్దించినట్లు చెప్పబడినది. యేసు యొక్క ప్రభావము అతని జీవితంలో యేమీ ఉండకపోతే అతడు రెండవ వానిని ఎందుకు గద్దిస్తాడు?

**5. తాను పాపము చేసినట్లు ఆ దొంగ ఎరుగును:** "మనకైతే యిది న్యాయమే; మనము చేసిన వాటికి తగిన ఫలము పొందు చున్నాము. గాని యీయన ఏ తప్పిదమును చేయలేదు" అని అతడు చెప్పాడు (లూకా 23:41). ఆ దొంగ ఇక్కడ మారుమనస్సు పొందుచుండెనా?

పరిసయ్యులు "యోహానుకంటె యేసు ఎక్కువమందిని శిష్యులనుగా చేసికొని వారికి బాప్తిస్మమిచ్చుచున్న సంగతి" వినిరియని యోహాను 4:1లో చెప్పబడినది. యోహాను ఎంతమందికి బాప్తిస్మమిచ్చెను? మనకు తెలియదు. మత్తయి 3:5-6ను బట్టి అనేకులు బాప్తిస్మము పొందారు గాని యేసు అంతకంటే ఎక్కువమందికి బాప్తిస్మమిచ్చెను. ఆలాగున బాప్తిస్మము పొందిన వారిలో ఈ దొంగ లేడని ఎవరు చెప్పగలరు?

– కీత్ పార్కర్

# క్రీస్తును గూర్చి మీరేమనుకొనుచున్నారు?

## (What do you think of Christ?)

*-Charles R. Rose*

మత్తయి 22:36-40లో యేసు ధర్మశాస్త్రములోని రెండు ప్రధాన ఆజ్ఞలను గూర్చి చెప్పుటను గమనించగలము. మొదటిది దేవుని మన పూర్ణతత్వ మంతటితోను ప్రేమించుట, రెండవది నిన్నువలెనీ పొరుగువానిని ప్రేమించుట యనునవి. పరిసయ్యుడొకడు ఆయనను శోధించుచు అడిగిన ప్రశ్నకు యేసు వానికిచ్చిన జవాబులో యివియున్నవి. అటు తరువాత ఆయన వారిని ఒక ప్రశ్న అడిగెను: "క్రీస్తును గూర్చి మీకేమి తోచుచున్నది? ఆయన ఎవని కుమారుడని అడిగెను. వారు ఆయన దావీదు కుమారుడని చెప్పిరి".

యేసు ప్రభువు అనేకులైన ప్రజలతో మిళితమై సంభాషించుచుండెను. వారందరికి క్రీస్తును గూర్చి కొన్ని అభిప్రాయములుండెను. కొందరు పనికిమాలిన వారిచ్చిన అబద్ధ సాక్ష్యము వలన మాత్రమే యూదులు యేసు దేవదూషణ చేయుచున్నాడని నిందించ గలిగిరి (మార్కు 14:57, 58). యేసును గూర్చి నిష్కల్మషముగా సాక్ష్యమిచ్చిన కొందరి మాటలను ఇప్పుడు గమనించు దాము.

**దేవదూతలు:** కన్యక జననమిచ్చిన సందర్భమును గూర్చి లూకా తెలియజేస్తూ గొర్రెలకాపారులకు దూతలు ఇట్లు చెప్పిరి. "దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకు పుట్టియున్నాడు" (లూకా 2:11).

**తండ్రియైన దేవుడు:** యేసు యొర్దాను లో బాప్తిస్మము పొందినప్పుడు "ఇదిగో ఆకాశము తెరువబడెను, దేవుని ఆత్మపావురమువలె దిగితనమీదికి వచ్చుటచూచెను. మరియు ఇదిగో ఈయనే నా ప్రియకుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశమునుండి వచ్చెను" (మత్తయి 3:16-13).

**బాప్తిస్మమిచ్చు యోహాను:** యోహాను యేసు యొక్క దైవత్వాన్ని గుర్తించి "ఇదిగో లోకపాపములను మోసికొనుపోవు దేవుని గొర్రె పిల్లయని" తన శిష్యులకు చెప్పాడు (యోహాను 1:29).

**పేతురు:** తానెవడనని జనులను కొనుచున్నారని యేసు తన శిష్యుల నడుగగా పేతురు, "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" అని చెప్పాడు (మత్తయి 16:16).

**దయ్యములు:** యేసు ఆయనకున్న గంభీర శక్తివలన అన్ని విధములైన రోగములను బాగు చేసారు. మరియు అపవిత్రాత్మలను వెళ్లగొట్టారు. యేసు వాటిని గద్దింపగా "దయ్యములు నీవు దేవుని కుమారుడవని కేకలు వేసి అనేకులను వదలి పోయెను. ఆయన క్రీస్తు అని వాటికి తెలిసియుండెను గనుక ఆయన వాటిని గద్దించి వాటిని మాటలాడనీయలేదు" (లూకా 4:41).

**ఆయన నప్పగించినవాడు:** యేసు బంధింపబడుట ఇస్కరియోతుయూదా చూచి, "నేను నిరపరాధ రక్తమును అప్పగించి పాపము చేసితినని'' ఒప్పుకొనెను (మత్తయి 27:4).

**పిలాతు:** యేసు అధిపతి యొద్దకు తీసికొనిరాబడగా అతడాయనను విమర్శించి ఇట్లు చెప్పాడు: "ఇదిగో నేను మీయెదుట ఇతని విమర్శింపగా మీరితనిమీద మోపిన నేరములలో ఒక్కటైన నాకు కనబడలేదు. హేరోదునకు కూడ కనబడలేదు" అని పిలాతు చెప్పెను (లూకా 23:14-15).

**పిలాతు యొక్క భార్య:** పిలాతు "న్యాయపీఠము మీద కూర్చుండినప్పుడు అతని భార్య, నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు, ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితినని అతని యొద్దకు వర్తమానము పంపెను'' (మత్తయి 27:19).

**శతాధిపతి:** ఇతడు యేసు సిలువ వేయబడుట చూచాడు. మరియు యేసు ప్రాణము విడువగా కలిగిన గొప్ప భూకంపమును చూచి, "నిజముగా ఈయన దేవుని కుమారుడని'' ప్రకటించాడు. (మత్తయి 27:54).

**తోమా:** యేసు పునరుత్థానుడైన తరువాత తన శిష్యులకు కనబడినప్పుడు తోమావారి యొద్ద లేనందున అతడు శంకించాడు. యేసు అతనికి ప్రత్యక్ష మైనప్పుడాయన చేతులకు మేకులు కొట్టబడిన గాయములలోను, ప్రక్కలోను చేయిపెట్టి చూచుటకు అతనికి తరుణ మీయబడెను. అది చూచి తోమా, "నా ప్రభువా నాదేవా" అనెను (యోహాను 20:28).

సత్యమును గూర్చి మనలను ఒప్పించుటకు మనకు ఎంతమంది సాక్షులు కావాలి? మిత్రులేమి, శత్రువు లేమి యేసును గూర్చి మీరేమనుకొను చున్నారు? ఆయన ఎవని కుమారుడు? అని తలంచుచున్నావు? ఆయనయందు విశ్వాసముంచి, ఆయన ఆజ్ఞలకు ఈనాడే లోబడుము.


– చార్ల్స్ రోజ్



# రొట్టెవలన మాత్రమే కాదు!

## (Not by Bread alone!)

*-Perry N. Hall*



అపవాది యేసును శోధించినప్పుడు, "మనష్యుడు రొట్టె వలన మాత్రము కాదుగాని దేవుని నోటినుండి వచ్చు ప్రతిమాట వలనను జీవించునని" వ్రాయబడియున్నదని వానికి జవాబిచ్చెను (మత్తయి 4:4). యేసు బాప్తిస్మము

పొందిన వెంటనే నలుబది దినములు ఉపవాసముండెను. తదుపరి ఆయన మిక్కిలి ఆకలిగొనగా అపవాది వచ్చి "నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్లను రొట్టెలుగనునట్లు ఆజ్ఞాపించుమని శోధించెను. ఆ శోధనకు బదులుగా యేసు పైరీతిగా జవాబిచ్చెను.


యేసు యొక్క మనస్సులో అపవాది అనుమానము నాటుటకు ప్రయత్నించెను. ఆయన శరీర రీతిగా బలహీనుడై యుండెను. ఆ తరుణమును అపవాది తన కొరకు వినియోగించుకొన ప్రయత్నించాడు. ఏదెను వనము నుండియు కూడ అపవాది సంశయము అనే ఈ అస్త్రమును వినియోగించుచునేయున్నాడు. "దేవుడు అట్లు చెప్పెనా?" యని సంశయము రేకెత్తించ ప్రయత్నిస్తునేయున్నాడు. దేవుని సత్యములను గూర్చి మన మనస్సులో అనుమానము రేకెత్తించుటకే వాడు ఎల్లప్పుడు ప్రయత్నిస్తుయుంటాడు. గనుక మనము వానిని ఎదిరించాలి. అప్పుడు వాడు మన యొద్దనుండి పారిపోవును (యాకోబు 4:7).

మానవునికున్న తీవ్రమైన కోరికలలో ఆకలి ఒకటి. అతడు జీవించాలంటే రొట్టె అవసరము. అపవాదికి జవాబిచ్చుచు యేసు దీనిని గుర్తించారు. అయితే రొట్టె కంటె ముఖ్యమైనవియున్నవని కూడ ఆయన ఎరుగును. దేవునితో మన సంబంధముకు, అపవాదిపై విజయము కు "అని వ్రాయబడియున్న దనునదియే" జవాబు. యేసు అపవాదిని ఆత్మ యొక్క ఖడ్గముతో నేరుగా ఎదుర్కొన్నారు. మనము కూడ అట్లే చేయాలి. మన హృదయాలు తలంపులు దేవుని వాక్యముతో నింపబడాలి. "యెహోవా యిట్లు పలుకుచున్నారు" అనే మాటలు మనం ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి.

మన హృదయములలో దాచబడిన వాక్యము పాపము చేయకుండా మనలను కాపాడును. అపవాదిని మనుష్యుడు రొట్టెవలన మాత్రమే జీవించడు అని చెబుతు ఎదిరించాలి. దేవుని నోట నుండి వచ్చు ప్రతిమాట ప్రకారము మనము జీవిస్తూ యుంటే సాతానును సులభముగా ఓడించగలము.


అందువలననే మన పెద్దలు, బోధకులు, సువార్తికులు మనం అనుదినము వాక్యమును చదువాలని మనకు గుర్తుచేస్తు యుంటారు. దేవుని వాక్యమే మనకు ఆత్మయు జీవమునై యున్నది. మనం కేవలం ఈ లోకసంబంధ ఆహారమునే కాంక్షించితే, మన ప్రాణమును పోగొట్టుకొంటాము. మనం ఆయన యిచ్చు జీవాహారమును భుజించితే ఎన్నడు ఆకలి గొనము, నిత్యము జీవించగలము (యోహాను 6:35, 50-51).

– పెర్రీ హాల్



# క్రైస్తవ్యమనగా యేమిటి?
# (What is Christianity?)

*- Leon Cole*



క్రైస్తవ్యమును నిర్వచింపుమని నిన్నడిగితే యేమి చెప్తావు? అది క్రీస్తుచే స్థాపించబడిన మతమని బహుశా చెబుతాము. ఈ జవాబు సరియేగాని క్రీస్తును ఆయన బోధను ఎరుగని వానికి అదేమీ అర్థము కాదు. క్రైస్తవ్యము నిజానికి కొన్ని విశ్వాససూత్రములు మాత్రమే కాదు, అది క్రియాజనితమైనది.

"దేవుని యెదుట పవిత్రమును, నిష్కళంకమునగు భక్తియేదనగా - దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోక మాలిన్యము తన కంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయునే"యని

యాకోబు 1:27 చెప్పుచున్నది. క్రైస్తవ్యమనగా మనముంచు నమ్మికయేగాక జరిగించుచుయుండు పనులు. లూకా వ్రాసియుంచిన సువార్త గ్రంథము యేసు బోధించుటకును చేయుటకును ఆరంభించిన వాటిని గూర్చి వ్రాయబడినట్టిది (అపొ.కా. 1:1).

క్రైస్తవ్యమనగా చర్చికి వెళ్లుటయేయని కొందరు చెబుతుయుంటారు. దీనిని పురస్కరించుకొని, గత బుధవారం నీవెక్కడ యున్నావు? "నీ బైబిలు పాఠము లను చదివావా?, ఆదివారం చర్చికి రాలేదు?" అనే ప్రశ్నలు వేస్తుయుంటారు. ఈ సంగతులు ప్రాముఖ్యము. క్రైస్తవులు సమాజముగా కూడుట మానరాదు (హెబ్రీ 10:25). అయితే క్రైస్తవ్యము ఆదివారముననే కాదు, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో యేమి జరిగించామో, జరిగించుచుయుందుమో యను దానిపై ఆధారపడియున్నవి.

మంచి సమరయుడిని జ్ఞాపకముంచు కొనుము. దొంగల చేతిలో చిక్కి, కొట్టబడి, దొంగిలించబడి నిస్సహాయ స్థితిలో యున్నవానికి అతడు పరిచర్య చేసాడు. అతడు పరిశుద్ధుల కూటములో లేనేలేడు. నిజానికి ఇద్దరు భక్తిగల యూదులు ఒకడు యాజకుడు, మరియొకడు లేవీయుడు అతని చూచుకుంటూ దాటుకు పోయారు. సహాయం యేమీ చేయలేదు. మనభక్తి అంతా బాహ్యమే అయితే, అది చాల ఘోరము. "గనుక కనికరమునే కోరుచు న్నాను గాని బలిని కోరను అనువాక్య భావమేమిటో మీరు వెళ్లి నేర్చుకొనుడని" యేసు చెప్పారు (మత్తయి 9:13).

మన మెట్లు జీవించాలో తెలియ జేయడానికి యేసు ఈ లోకమునకు వచ్చారు. ఇంట, బయట, పనిలో ఎట్లు ప్రర్తించుచున్నామో అంతా దీనిలో ఇమిడి యున్నది. "కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరి యెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరిన వారి యెడలను మేలు చేయుదము" (గలతీ 6:10).

నీవు క్రైస్తవ్యమును ఎట్లు నిర్వచించుదువు? క్రియాజనక క్రైస్తవ్యమే నిజ క్రైస్తవ్యము. మన శరీరములను పరిశుద్ధమును, దేవునికి అనుకూలము నగు సజీవయాగముగా అర్పించుకొనా లని మనకు ఆజ్ఞాపింపబడినది (రోమా 12:1). మనమెరుగక పోయినను అక్కరలలోను ఆపదలలోను యున్నవారికి మనం సహాయం చేస్తే క్రీస్తు వంటివారమగుదుము. వారు బీదవారు కావచ్చును, అంగహీనులు, బుద్ధి మాంద్యము గలవారు కావచ్చును. అయినను వారు దేవునికి ప్రశస్తమే. మీరు ఒకరినొకరు ప్రేమించిన యెడల నాకు శిష్యులగుదురు అని యేసు చెప్పారు. అదే నిజ క్రైస్తవ్య నిర్వచనము (యోహాను 13:35).

– లియోన్ కోల్

# నేను మరచిపోను

# (I Will not Forget)

*W. A. Holley*



మనం గుర్తుంచుకొనవలసిన సంగతులను ఎన్నిసార్లు మరచిపోతాము? అనేకులు దేవునికిని తమ కుటుంబ మునకును యున్న విధిని మరిచిపోవు దురు. "నేను మరచిపోను" అని చెప్పిన ప్పుడు అందులో కృత నిశ్చయతయున్నది. దేనినైనా సాధించడానికి ధృఢ సంకల్పము లేకపోతే ఎవడు యేమీ సాధించలేడు.

మనం మరచిపోవలసిన కొన్ని సంగతులున్నాయి. "వెనుకనున్నవి మరచి ముందున్న వాటి కొరకై వేగిరపడుచు...." అని అపో.పౌలు వ్రాసాడు. (ఫిలిప్పీ 3:13-14). దావీదు తన అనుభవాన్ని ఈలాగు చెప్పుచున్నాడు:

1. ''నీకట్టడలను బట్టి నేను హర్షించెదను, నీ వాక్యమును మరువక యుందును" అని దావీదు చెప్పాడు (కీర్తన 119:16). మానవ కల్పిత బోధలను, సిద్ధాంతములను మనం మరచిపోవాలి గాని దేవుని వాక్యమును మాత్రము మరచిపోరాదు (మత్తయి 15:1–9; హెబ్రీ 4:12).

2. ''నేను పొగతగులుచున్న సిద్దెవలెనైతిని. అయినను నీకట్టడలను నేను మరుచుటలేదు" (కీర్తన 119:83). కట్టడలనగా దేవుడిచ్చిన ఆజ్ఞలు. మోషేధర్మశాస్త్రము అమలులో యున్నంత కాలము యూదులకు అది వర్తించెను, గాని దానిని క్రీస్తు నెరవేర్చేసారు. ఆయన సిలువపై మరణించినప్పుడు దానిని తొలగించి క్రొత్త నిబంధనను గ్రహించారు (మత్తయి 5:17–18; లూకా 2:44–49; కొలస్స 2:14–17).

3. "నా ప్రాణము ఎల్లప్పుడు నా అరచేతిలో ఉన్నది అయినను నీధర్మశాస్త్రమును నేను మరువను" (కీర్త 119:109). క్రొత్త నిబంధన దేవుని ధర్మశాసనమైయున్నది (రోమా 8:1–2; యాకోబు 1:25; 2:12). క్రైస్తవులు మోషేధర్మశాస్త్రము క్రిందలేరు.

4. "నేను అల్పుడను నిరాకరింప బడినవాడను, అయినను నీ ఉపదేశము లను నేను మరువను'' (కీర్తన 119:141). నామకార్థ క్రైస్తవునిగా యుంటే సరిపోదు. యదార్థముగా ఒకడు క్రైస్తవ జీవితమును జీవించాలి. దేవుని వాక్యము యిందుకు సహాయపడును.

5. "తప్పిపోయిన గొర్రెవలె నేను త్రోవ విడిచి తిరిగితిని, నీ సేవకుని వెదకి పట్టుకొనుము. ఎందుకనగా నేను నీ ఆజ్ఞలను మరచువాడనుకాను" (కీర్తన 119:176). దేవుని బిడ్డయైన వాడు తొలగిపోతే, అతడు దేవుని వాక్యమును మరువని వాడైతే తప్పక దేవుని యొద్దకు తిరిగి వచ్చును. అయితే దేవుని బిడ్డయైనవాడు వాక్యము నెరిగియు తిరిగిరాకపోతే నిత్యము నశించును (గలతీ 5:4; I కొరింథీ 9:27; 10:12; లూకా 8:13; హెబ్రీ 4:4–6; 10: 25–30).

గొర్రెలు కూడ త్రోవ తొలగిపోవును. వాటిని కనుగొని రక్షించకపోతే అవినశించును (మత్తయి 10:6; లూకా 15:1–7; మత్తయి 15:24).


6. "నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము" (కీర్తన 103:3). మనదేవుడు మనలను సమృద్ధిగా దీవించారు. ఆయన చేసిన ఉపకారముల కొరకు నిత్యము కృతజ్ఞత కలిగియుందము. ఆయన నామమును, ఔన్నత్యమును మరువకయుందము.

– **W.A. హోలీ**

## "ఇంతకుముందు గాని, నీవు మాటలాడినప్పటినుండి గాని"...

## (Neither in the Past nor Since ...)

***- John Gipson***



అయ్యోపాపం మోషే! ఇరుకులో పడ్డాడు. తనకు సామర్థ్యము లేని పనిచేయుమని దేవుడతని అడుగు చున్నారు! అతడు తడబడుచు "ప్రభువా ఇంతకు మునుపైనను, నీవునీదాసునితో మాటలాడినప్పటి నుండి యైనను నేను

మాటనేర్పరినికాను, నేను నోటి మాంద్యము నాలుక మాంద్యము గలవాడనని యెహోవాతో చెప్పెను" (నిర్గమ 4:10). ఇంకో మాటలో ప్రభువా, నీకు కావలసిన మనుష్యుడను నేనుకాను.

కనురెప్పపాటులో, ఒక్కక్షణంలో దేవుడు మోషేకు గొప్ప వాక్శక్తి నీయగలరు. మోషే యొక్క సాకును, బలహీనతను దూరము చేయగలరు. గాని ఆయన అట్లు చేయలేదు! సరిగదా తన బలహీనతతోనే దేవుడు మోషేను ఐగుప్తుకు తిరిగి పంపించారు.

అపొ.పౌలు కూడ తన శరీరములో యున్న బలహీనతను గుర్తించి, దానిని తొలగించుమని దేవునికి ప్రార్థించాడు. యిది ఆశ్చర్యమనిపించవచ్చును గాని, "బలహీనతయందు నాశక్తి పరిపూర్ణ మగుచున్నదని" దేవుడతనికి జవాబిచ్చారు. దానిని వినినతరువాత అపొ. పౌలు ఇట్లనుచున్నాడు; "కాగా క్రీస్తుశక్తి నామీద నిలిచియుండు నిమిత్తము విశేషముగా నా బలహీనతలయందే బహుసంతోషముగా అతిశయ పడుదును. నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను గనుక క్రీస్తు నిమిత్తము నాకు కలిగిన బలహీనతల లోను నిందలలోను ఇబ్బందులలోను, హింసలలోను ఉపద్రవముల లోను నేను సంతోషించుచున్నాను" (2 కొరింథీ 12:9-10). తన భౌతిక శక్తి సామర్థ్యములను గనుక పౌలు చూపించియుంటే, తన జీవితంలో దేవునిశక్తి కనబడకపోవును.

మోషేలాంటి బలహీనతలే మనకు వుండవచ్చును. అయతే దేవుడేమైనా మనకు పని అప్పగించితే దానిని జరిగించుట కవుసరమైన శక్తి సామర్థ్యములను ఆయన తప్పక అనుగ్రహించును అని మనం తలుస్తాము. గాని ఆయన అనుగ్రహించలేదు. నా బలహీనతలు జయించాలని ఆయన కోరారు. గాని ఆయన నన్ను వాడుకొనును. నిజం యేమంటే మన బలహీనతలలోనే దేవుని శక్తి ప్రత్యక్షమవును.

మానవుడు పరిపూర్ణ ఆత్మ విశ్వాసము కలిగియుంటే, దేవుని శక్తిని కాదన్నట్లే యగును. అందుకే పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "అయినను ఆ బలాధిక్యము మామూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటిఘటము లలో ఈ ఐశ్వర్యము మాకు కలదు" (2 కొరింథి 4:7).

– జాన్ గిప్సన్



# మనము యాజకులము

## (We are priests)

***- Dwight Fuqua***



క్రైస్తవులు శిష్యులు. క్రైస్తవులు గొర్రెలు. క్రైస్తవులు పత్రికలు క్రైస్తవులు పనివారు. క్రొత్త నిబంధన ప్రకారము క్రైస్తవులు అనేక సంగతులై యున్నారు. ఈ వివరణలన్నియు వివిధ పాత్రలలో మన సంబంధాన్ని వర్ణిస్తాయి. క్రైస్తవులు యాజకులై యున్నారని ఈ వ్యాసములో మనము ధ్యానించబోవుచున్నాము.

మొదటిగా మనము పరిశుద్ధయాజకులమై యున్నాము. "యేసు క్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు మీరును సజీవమైన రాళ్లవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడు చున్నారు" అని అపొ. పేతురు చెప్పెను. (I పేతురు 2:5). దేవుని యాజకులుగా మనము పరిశుద్ధులము. పరిశుద్ధత యనగా ప్రత్యేకింపబడుట, ప్రతిష్టింప బడుటయని అర్థము.

రెండవదిగా మనము రాజులైన యాజకులము. మీరు "ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును పరిశుద్ధజనమును దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు" (I పేతురు 2:9). మనము రాజులకు రాజైన వానికి యాజకులము.

మూడవదిగా, యాజకులుగా మనమేమి చేతుమో ఈ లేఖనభాగములు మనకు తెలియజేయుచున్నవి. మనము యేసుక్రీస్తుద్వారా దేవునికి అనుకూలము లగు ఆత్మసంబంధమైన బలులు అర్పింతుము. దేవుని యాజకునిగా చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మనలను పిలిచిన వాని గుణాతిశయములను మనము ప్రచురము చేయాలి. (I పేతురు 2:9).

నాల్గవదిగా, మనకుగా మనము, లేదా మన స్వకీయ అర్హతను బట్టి యాజకులము కాజాలము. "క్రీస్తు మనలను ప్రేమించుచు తన రక్తము వలన మన పాపములనుండి మనలను విడిపించెను"(ప్రక 1:6). "ఆయనకు మహిమయు ప్రభావమును యుగ యుగములు కలుగునుగాక, ఆమేన్, ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను యాజకులను గాను చేసెను. (ప్రక 1:6; 5:10).

కొందరు ఇతరులను హెచ్చిస్తారు. అట్టివారు క్రైస్తవులందరు యాజకులే యను సంగతిని మరుచుదురు. ఆత్మీయ బలులనెవరు అర్పించరో, ఆయన గుణాతిశయములను ఎవరు ప్రచురించరో అట్టివారు యాజక ధర్మమును నిర్వర్తించుటలో విఫలులు.

సోదరసోదరీలారా, మనందరము యాజకులమే!


–డ్వైట్ ఫక్కువ



# యెహోవా సేవకుడు

## (The Servant of the Lord)

*-Garry Hampton*



యెహోవా సేవకుడైన మోషేను గూర్చి ద్వితీ 34:5లో చెప్పబడి యున్నది. అయినను అతడు వాగ్దానము చేయబడిన దేశములోనికి ప్రవేశింపలేకపోయెను. ఇశ్రాయేలీయులు కాదేషుకు వచ్చుసరికి దేవునికి వ్యతిరేకముగా సణగిరి. వారియొక్క అభియోగములను గూర్చియేమి చేయాలోయని మోషే దేవునినడిగెను (సంఖ్యా 20). మోషే ప్రజలను అక్కడున్న బండ యొద్ద సమకూర్చి, ఆ బండతో మాట్లాడవలెనని దేవుడతనికి తెలియజేసెను. మోషే

ప్రజలమీదనున్న ఆగ్రహముతో వారితో అట్లు మాట్లాడి, ఆ బండతో మాట్లాడుటకు బదులు దానిని తన కఱ్ఱతో కొట్టెను. ఆ సందర్భమును సంఖ్యా 20:9-12లో మనము. ఇట్లు చదువవచ్చును.


"యెహోవా అతనికా జ్ఞాపించినట్లు మోషే ఆయన సన్నిధినుండి ఆ కఱ్ఱను తీసికొని పోయెను, తరువాత మోషే అహరోనులు ఆ బండ యెదుట సమాజమును పోగుచేసినప్పుడు అతడు వారితో ద్రోహులారా, వినుడి; మేము ఈ బండలో మీకు నీళ్లు రప్పింపవలెనా? అనెను. అప్పుడు మోషే తన చెయ్యి ఎత్తి రెండు మారులు తన కఱ్ఱతో ఆ బండను కొట్టగా నీళ్లు సమృద్ధిగా ప్రవహించెను; సమాజమును పశువులును త్రాగెను, అప్పుడు యెహోవా మోషే అహరోనులతో మీరు ఇశ్రాయేలీయుల కన్నుల యెదుట నా పరిశుద్ధతను సన్మానించునట్లు నన్ను నమ్మకపోతిరి గనుక ఈ సమాజమును నేను వారికిచ్చిన దేశములోనికి మీరుతోడుకొని పోరని చెప్పెను". మోషే తన క్రియ ద్వారా దేవుని ఘనపరచలేదు, అక్కడ అవిశ్వాసిగా అగుపడ్డాడు. దేవుని మాటలను బట్టి చేయక పోయినందున అతడు వాగ్దానము చేయబడిన దేశములో ప్రవేశింపలేకపోయెను.

తాను దానిలో ప్రవేశించునట్లును, తన విమోచన క్రియను సంపూర్తి చేయగల్గునట్లును జరిగించుమని మోషే దేవునికి విజ్ఞాపన చేసెను. మిమ్మును బట్టి యెహోవా నామీద కోపపడెనని మోషే ఇశ్రాయేలీయులకు తెలియజేసెను (ద్వితీ 1:37). అయితే మోషే యెరికో యెదుటనున్న పిస్గా కొండ వరకు పోయి దానిపై నుండి దేవుడు ఇశ్రాయేలీయుల కనుగ్రహించు దేశమును చూడగల్గునట్లు దేవుడతనికి సెలవిచ్చెను. మరియు అతని తరువాత యెహోషువాను నాయకునిగా నియమించెను.

యెహోవా మాట చొప్పున మోషే మృతి బొందెను (ద్వితీ 34:5). యెహోవా మాట చొప్పున అనగా యెహోవా యొక్క ముద్దుతో మోషే మృతి బొందెను. పరమందలి తండ్రియైన దేవుని ముద్దుతో మోషే నిద్రించెను. దేవుడే అతని శరీరమును ఎవరికీ తెలియని ప్రదేశమందు పాతిపెట్టెను. మోషే చనిపోవుసరికి 120 సంవత్సరముల వయస్సు గలవాడు. అతనికి దృష్టి మాంద్యములేదు, అతని సత్తువ తగ్గలేదు.

ఇది మనకు చాలా మంచి పాఠము. నేను దేవుని సేవకుడనైనను పరలోకము పోగొట్టుకొనగలను. ఆయనకు విధేయత చూపకపోతే అట్లు జరుగును. అయితే మనం మారు మనస్సు పొందితే దేవుని ముద్దుతో ప్రభువునందు నిద్రించగలము.


–గేరీ హేంప్టన్



# నిష్ప్రయోజకులైన దాసులా?

# (Worthless Servants?)

***- Bonnie Rushmore***



"ఆదినములయందు ఆయన ప్రార్థన చేయుటకు కొండకు వెళ్లి దేవుని ప్రార్థించుట యందు రాత్రి గడిపెను. ఉదయమైనప్పుడు ఆయన తన శిష్యులను పిలిచి, వారిలో పండ్రెండు మందిని ఏర్పరచి, వారికి అపొస్తలులని పేరు పెట్టెను. వీరెవరనగా – ఆయన ఎవనికి పేతురు అనుమారు పేరు పెట్టెనో ఆసీమోను, అతని సహోదరుడైన అంద్రెయ, యాకోబు, యోహాను, ఫిలిప్పు, బర్తొలొమయి, మత్తయి, తోమా, అల్ఫయి కుమారుడగు యాకోబు, జెలోతే అనబడిన సీమోను, యాకోబు సహోదరుడైన యూదా ద్రోహియగు ఇస్కరియోతుయుదా అనువారు" (లూకా 6:12-16).

అపొస్తలులుగా యేసునియమించిన ఈ మనుష్యులెవరు? వీరు గలిలయలోని ఉత్తర భాగానికి చెందినవారు, వారు విద్యలేని పామరులు, కష్టజీవులు, యూదయ ప్రాంతపు యూదులు గలిలయులను తక్కువగా చూచేవారు (అపొ.కా. 2:7). మత్తయి పన్ను వసూలు చేసే సుంకరి. పన్ను వసూలు చేసే వారిని పరిసయ్యులు పాపులతో లెక్క వేసేవారు (మత్తయి 9:9,10). సీమోను ఒక జెలోతే, అంటే నేటి పరిభాషలో తీవ్రవాది. పేతురేమో ఒక దుడుకు వాడు, అనాలోచితంగా మాట్లాడే స్వభావి. యాకోబు యోహానులు బొత్తిగా సహనములేనివారు, కోపిష్టులు (మార్కు 9:38-39), మరియు పగతీర్చుకొనే

స్వభావము గలవారు. యేసు వీరిని ఉరిమెడువారన్నారు.

పౌలుగా మారిన సౌలు క్రైస్తవులను చంపుటకు, చెరలో వేయించుటకు సమ్మతించాడు. అతడు అపొస్తలుడైన తరువాత, తానును యితర క్రైస్తవులును తమ బోధ నిమిత్తము చెరసాల ననుభవించారు, యేసు క్రీస్తు దేవుని కుమారుడనే విశ్వాసము వలన యోహాను తప్ప మిగతా అపొస్తలులందరు ఘోరముగా చంపబడ్డారు, పద్మాసు ద్వీపమందు యోహాను జీవిత ఖైదీగా బహిష్కరింపబడ్డాడు.

క్రీస్తువంటి స్వభావము మొదట్లో యేమిలేని ఈమనుష్యులు యేసు క్రీస్తుకు నిష్ప్రయోజకులైన దాసులా? కానే కాదు? యేసు వీరిని ప్రత్యేకముగా ఎంచు కొన్నారు. "ఆయన పండ్రెండు మంది శిష్యులను పిలిచి సమస్తమైన దయ్యముల మీద శక్తిని అధికారమును రోగములను స్వస్థపరచు వరమును వారికనుగ్రహించి దేవుని రాజ్యమును ప్రకటించుటకును రోగులను స్వస్థపరచుటకును వారి నంపెను" (లూకా 9:1-2). కాలము గడుచు కొలది ఈ మనుష్యులు దేవుని కుమారుడైన క్రీస్తునందలి విశ్వాసములో ఎదిగి శ్రద్ధగల దాసులయ్యారు.

యేసు కోరుచున్న రీతిగా తాము జీవించలేమని తలంచి కొందరు క్రీస్తు సువార్తకు లోబడరు. సువార్తద్వారా రక్షింపబడుటకు వారు చాల చెడ్డవార మనుకొంటారు. అయితే అపొస్తలులను చూడుడి. వారి జీవితములు దేవుడుకోరురీతిగా ఏ మాత్రమును లేవు. గాని "నన్ను వెంబడింపుము" అని యేసు పిలువగానే వారు సమస్తమును విడిచి ఆయనను వెంబడించారు.

కొందరు తమ సామర్థ్యము కొలది ప్రభువు సేవ చేయరు. విద్యావంతులము కామని వారు తమ్మును తక్కువగా అంచనా వేసికొంటారు. అపొస్తలుడైన పౌలు తప్ప మిగతా అపొస్తలులందరు విద్యావంతులు కారు. యూదులు కూడా వారిని తక్కువ చూపుచూచేవారు.

ప్రజలు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందగానే ప్రభువు తమ గత పాపములన్నింటిని క్షమించారని కొందరు క్రైస్తవులు తలంచరు. వారి గతం ఘోరం గనుక వారికి ప్రభువు సేవ తప్పదు గాని మనం ఆయనకు నమ్మకమైన దాసులుగా యుండాలని హెచ్చరింపబడ్డాము.

ప్రభువుకు లోబడి ఆయనకు సేవ చేయకుండా నిన్ను ఆటంకపరచుచున్న దేమిటి? అపొస్తలులు విశ్వాసములోను జ్ఞానములోను ఎట్లు ఎదిగారో, దేవుని వాక్యమును బట్టి మనమును జ్ఞానము లోను విశ్వాసములోను ఎదుగగలము. మనము ఎదుగుచు దేవునికి శ్రేష్టమైన సేవకులము కాగలము. తమ గతమును బట్టి అపొస్తలులు వెనుకంజ వేయలేదు మనము కూడా వేయకూడదు!

–బోనీ రష్మోర్.

# దానియేలు

## ( Daniel)

***- Adrew Hinton***

"రాజు భుజించు భోజనమును పానము చేయు ద్రాక్షారసమును పుచ్చుకొని తన్ను అపవిత్ర పరచుకొన కూడదని దానియేలు ఉద్దేశించి, తాను అపవిత్రుడు కాకుండునట్లు వాటిని పుచ్చుకొన కుండసెలవిమ్మని నపుంసకుల యధిపతిని వేడుకొనెను" (దానియేలు 1:8).

మోషే ధర్మశాస్త్ర ప్రకారము తిన కూడని కొన్ని ఆహార వస్తువులుండెను. దాని యేలు దేవుని నెరిగిన యూదుడు. కొన్ని రకములైన మాంసములను వారు తినకూడదు. దాని యేలు రాజు బల్ల యొద్ద నుండి వచ్చు అన్నపానములు పుచ్చుకొనకూడదని కాదు గాని రాజు యొక్క జీవిత విధానములో పాలుపుచ్చు కొనకుండుటకు దానియేలు సెలవడిగెను. సొలొమోను చెప్పినట్లు ఈ రాజులు తాము ఆశించినది యావత్తు ఆరగించే వారు (ప్రసంగి 2:10). తన శరీరాశలను బట్టి జీవిస్తే తాను దేవుని నుండి దూర మగుదునని దానియేలు ఎరిగి యుండెను. అట్టి ప్రజలను గూర్చి ఫిలిప్పీ 3:19లో పౌలు వర్ణించెను. దాని యేలు వలె క్రైస్తవులు కూడ అట్టి వాటినుండి దూరముగ యుండవలెను.

దానియేలు తన హృదయములో ఉద్దేశించెను అనగా నిశ్చయించుకొనెను. యిది చాలప్రాముఖ్యమైన మాట. ఈ లోకమర్యాద చొప్పున తాను జీవించనని దానియేలు తన హృదయములో నిశ్చ యించుకొన్నాడు. అతని విశ్వాసము ఎంత గొప్పదంటే దాని కొరకు ప్రాణమునైనా కోల్పోవుటకు సిద్ధపడ్డాడు. అనేకులు తమ చుట్టుయున్న వారి ననుకరిస్తు జీవిస్తారు. వారు మద్యము సేవిస్తే, వీరు సేవిస్తారు. క్రైస్తవులు జీవించు స్థాయిని గూర్చి పౌలు రోమా 12:1-2; I కొరింథీ 6:14-18; 2 తిమో 2:21,22; 3:1-5లో మనకు వివరించాడు, దాని యేలువలె యుండుట ఎన్నడు సులభము కాదు.


"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమలాడు కొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును అనుకూలమును సంపూర్ణము నైయున్న దేవుని చిత్త మేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందుడి" (రోమా 12:1-2).

-ఎంద్రూ హిన్టన్

# మరణము యొక్క అష్ట చిత్రములు

# (Eight Pictures of Death)

*- Allen Webster*



మరణము యొక్క భావమును బైబిలు ఎనిమిది రూపకములుగా మనకు వర్ణించు చున్నది. గమనించుము:

1. మరణమనగా ఇక్కడ నిద్రపోయి వేరొక చోటలేచుట, యోహాను 11:11-14; I థెస్స 5:9-11; ప్రక 14:12-13).

2. మరణమనగా క్రొత్త ప్రదేశమునకు ప్రయాణమగుట. అది మన నిత్య ఉనికి పట్టు, నివాసము. ప్రసంగి 12:5;

మరణము ఒక నిష్క్రమణ (2 పేతురు 1:15).

3. మరణమనగా పరదైసుకుపోవుట. లూకా 24:43, నిజానికి దేవదూతలతో కొనిపోబడుట. నిజానికి పరిశుద్ధులు ఏదెనును తిరిగి పొందుదురు (ప్రక 22:1–5). అక్కడ దుఃఖము బాధలు వుండవు (ప్రక 21:4).

4. మరణము గొప్ప లాభ సాధనము. ఫిలిప్పీ 1:21. లాభమనగా ఆర్థిక లాభము, పెట్టుబడిపై వచ్చిన లాభము. పాపికైతే భూమి మీద జీవితం బాగుండవచ్చును గాని....

ఒకడు డబ్బు కొరకే జీవించినట్లయితే మరణం అతనికి నష్టం.

ఒకడు తన కొరకే జీవిస్తే, మరణం గొప్ప నష్టం.

ఒకడు అత్యాసతోజీవిస్తే, మరణం గొప్ప నష్టం, ఆశాభంగం.

ఒకడు పాపంలో జీవిస్తే, మరణం నష్టం

5. ఒకడు క్రీస్తు కొరకు జీవిస్తే, మరణం లాభం, మనకు అక్కరలేని సంగతులను విడిపెట్టుదుము. ఈ లోకం, శరీరం, అపవాది, శోధనలు, బాధలు, భయం, బలహీనత మొ॥నవి మనకుండవు.

ఇంతవరకు లేని సంగతులను పొందుతాము. పరలోకానికి ప్రవేశించే అర్హత, పరిశుద్ధులు, దూతలు, దేవుడు, యేసును చూచే అవకాశం.

6. మరణం స్వగృహానికి చేరుకొనుట. క్రైస్తవునికైతే మరణం ఒక సాహసయాత్ర కాదుగాని, సింపుల్‌గా తన స్వంత గృహానికి చేరుకొనుటయే (అపో.కా. 7:54–60). అపో. పౌలు వెడలిపోయి క్రీస్తుతో యుండగోరాడు (ఫిలిప్పీ 1:23).

మరణం ముందుగా వెడలిపోయిన బంధువులను మిత్రులను దర్శించుటకు వెళ్లుట (ఆది.కా 25:8; I థెస్స 4:13–18).

7. మరణం గుడారమునుండి నిష్క్రమించుట (2 కొరింథీ 5:1–8), గుడారమునుండి ఒక భవనమునకు చేరుకొనుట (ప్రసంగి 12:5; యోహాను 14:1–3). మరణం వలన ఒకడు తన కేంప్ జీవితము ముగించుకొని, నిత్య గృహ జీవితమును ఆరంభించును (I పేతురు 2:11).

8. మరణం అంధకారము నుండి వెలుగులో ప్రవేశించుట (ఎఫెసీ 6:12). ఈ లోకం అంతా అంధకారములో యున్నది (I పేతురు 2:9). గాని పరలోకంలో చీకటి లేదు, రాత్రి లేదు (ప్రక 21:23–25; 22:5). అందువలననే....


"యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువైనది" (కీర్తన 116:15).

–ఎలెన్ వెబ్‌స్టర్

# మరణమనగా...

## (Death is....)

*- Kevin L. Moore*



### మరణము తథ్యము:

ఈ భౌతిక లోకములో మన ఉనికి శాశ్వతము కాదు. గనుక ఈ జీవితమును విడనాడుట ప్రతివానికి సంభవించును (2 కొరింథీ 5:1-10). "బ్రదికి యుండువారు తాము చత్తురని ఎరుగుదురు" (ప్రసంగి 9:5).

### మరణము ఖచ్చితము:

అది ఎప్పుడు సంభవించునోమన మెరుగము. అనేకులకు అకస్మాత్తుగా వచ్చును. ధనవంతుడైన వ్యవసాయకుడు తన జల్సా జీవితమును గూర్చి సంకల్పించుకొనుచుండగా అతడు మరణము నెదుర్కొనవలసి వచ్చెను. (లూకా 12:16-21). "రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమేపాటిది? మీరు కొంత సేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే", యని యాకోబు మనలను హెచ్చరించాడు (యాకోబు 4:14).

### మరణముకు వివక్షత లేదు:

వృద్ధులైనా, యౌవనులైనా, ధనికులైనా, జ్ఞానులైనా, మూఢులైనా, నీతిమంతులైనా, అనీతిమంతులైనా అందరు మరణ పిలుపునకు తలొగ్గవలసినదే (కీర్తన 49:10). "మరణ దినము ఎవరికిని వశము కాదు" (ప్రసంగి 8:8).

### సిద్ధపడలేనివారికి మరణము భయంకరము: (యోబు 24:17).

తెలియని సంగతులను గూర్చి భయము కలిగియుండుట మానవులకు స్వాభావికమే అయినను రాబోవు దానిని గూర్చి సిద్ధపడియుండకపోవుట ఆందోళనకరమే. నీతిమంతుడు దావీదు



వలె, "నాకేమియుతోచకున్నది, గొప్ప చిక్కులలో ఉన్నాను, యెహోవా బహువాత్సల్యముగలవాడు గనుక మనుష్యుని చేతిలో పడుటకంటె యెహోవా చేతిలోనే పడుదునుగాక" యని ప్రార్థించవలెను (2 సమూ 24:14). అయితే నిత్యత్వమును గూర్చి సిద్ధపడలేనివారు "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీ 10:31).

**ఈ జీవితానంతరం నిరీక్షణలేని వారికి మరణము భయంకరము:**

మన ప్రియులు ఎవరైనా మరణించినప్పుడు ఏడ్చేవారికి ఏడ్వని వారికి యుండే తేడాకాదుగాని, నిజానికి నిరీక్షణ గల వారికి నిరీక్షణలేనివారికి తేడా యుంటాది (I థెస్స 4:13). అందుకే "ఈ జీవిత కాలముమట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించు వారమైన యెడల మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమై యుందుము" అని (పౌలు చెప్పాడు (I కొరింథీ 15:19).

**దేవునితో అన్నీ సరిచేసుకొనే తరుణాలకు మరణము అంతము:**

ధనవంతుడు లాజరుయొక్క కధనములో వారు భూమి మీద బ్రదికి యున్నపుడే తమ జీవిత గమ్యమును మార్చుకొనుటకు అనేక తరుణములు కలిగియుండిరి. మరణించిన తరువాత మన స్థితిగతులను యేమీా మార్చుకొనలేము (లూకా 16:19-31).

**మరణము ఒక ద్వారము:**

"మన యెడల ప్రత్యక్షము కాబోవు

మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాము" (రోమా 8:18). ఈ జీవితము నుండి మరొక జీవితానికి వెళ్లాలంటే మనం మరణద్వారము గుండానే వెళ్లవలెను (I కొరింథీ 15:50). అనేకులు ఈ తాత్కాలిక జీవితాన్ని విడిచిపెట్టగోరరు, అది దురదృష్టము గాని ఆయనకు విధేయులైన వారికి ఆయన దాచియుంచిన మేలు ఎంతో గొప్పది.

**మరణము ఒక ప్రయాణము:**

"మనము వెలిచూపువలన కాక విశ్వాసము వలననే నడుచుకొను చున్నాము. గనుక ఈ దేహములో నివసించుచున్నంత కాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని ఎరిగియుండియు ఎల్లప్పుడును ధైర్యము గలవారమై యున్నాము" (2 కొరింథీ 5:6-8). "నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే, చావైతే లాభము అయినను శరీరముతో జీవించుటయే నాకున్న పనికి సాధనమైన యెడల నేనేమి కోరుకొందునో నాకు తోచలేదు" (ఫిలిప్పీ 1:21-23).

**మరణము ఒక విశ్రాంతి:**

"అంతట, ఇప్పటినుండి ప్రభువు నందు మృతినొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోకమునుండి యొక స్వరము చెప్పగా వింటిని. నిజమే; వారుతమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు; వారి క్రియలు వారి వెంటపోవునని ఆత్మ చెప్పుచున్నాడు" (ప్రక 14:13). సృష్టి అంతయు జరిగించిన తరువాత దేవుడు 7వ దినమున తన పనులు ముగించుకొని విశ్రాంతి బొందెను (ఆది. కా 2:2). పూర్వకాల ఇంశ్రాయేలీయులు పొందిన స్వాస్థ్యము అరణ్యములోవారు ఎదుర్కొనిన శ్రమలకు, అనిశ్చితికి విశ్రాంతి (యెహోషువా 21:43-45). అదే రీతిగా మన భవిష్యత్ పరలోక విశ్రాంతి, ఈ భువిలో మనము పడిన శ్రమల నుండి దుఃఖము నుండి, బాధల నుండి కలుగుమనకు విశ్రాంతియగును హెబ్రీ 4:1-11).

**మరణము కొరకుమనము సిద్ధపడాలి:**

"ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొనితన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యివ్వగలడు? (మత్తయి 16:26). జీవిత భీమా, వీలునామా మొ॥గు వాటి కంటే ఒక మనుష్యుడు మరణము కొరకు ఎట్లు సిద్ధపడగలడు? "కావున దేహమందు న్నను దేహమును విడిచినను ఆయన కిష్టులమై యుండవలెనని మిగుల అపేక్షించుచున్నాము" (2 కొరింథీ 5:9).


– కెవిన్ మూర్



# సమృద్ధి జీవము

## (Abundant Life)

***-David Macy***



అమెరికా దేశములో ప్రతి సంవత్సరము రెండు లక్షల మంది ఆత్మహత్య చేసికొనుచున్నారు. 5 లక్షల 25 వేల మంది ఆత్మహత్యకు ప్రయత్నము చేయుచున్నారు. వారికి తమ జీవితం జీవించదగినదిగా అగుపడదు.

నీవు క్రీస్తులోను క్రీస్తు నీలోను వుంటే ఈ జీవితం జీవించదగినది. "గొర్రెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని" యేసు ప్రభువు చెప్పారు. (యోహాను 10:10). క్రీస్తులోనున్న సమృద్ధియైన జీవితం విస్తారమైన కృప ననుగ్రహించును. "మరణము ఒకని అపరాధ మూలమున వచ్చినదై ఆయొకని ద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై మరి నిశ్చయముగా యేసు క్రీస్తను యొకని ద్వారానే యేలుదురు" (రోమా 5:17).

ఒక మనుష్యుని పాపము ద్వారా మానవజాతి యంతటి మీద మరణము ఏలుచున్నది. యేసునందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞలకు లోబడువారు కృపాబాహుళ్యతను పొంది క్రీస్తుతో కూడ ఈ జీవితంలో ఏలుదురు. ఆయన తన నీతిగల జీవితము ద్వారాను, సిలువ

మరణము ద్వారాను మనకు నిత్య జీవమును సాధ్యపరిచారు గనుక ఆయనతో కూడ మనమును ఏలుదుము.

ఆదాము యొక్క పాపఫలితముగా మనము మరణించుచున్నాము. అయితే మనము జీవించి ఆయనకు లోబడిన యెడల క్రీస్తుయొక్క నీతివలన జీవితమువలన మనము జీవింతుము. యిది దేవుని యొక్క శ్రేష్ఠమైన ప్రేమ, విస్తారమైన కృప అయ్యున్నది. మరణమునుండి, నాశనమునుండి తప్పించుకొనుటకుగాను మనము చేసినది యేమిలేదు. గాని మనలను రక్షించు నిమిత్తము దేవుడు తనకుమారుని పంపెను. ఆయన ప్రేమగలవాడు, కృపామయుడైన తండ్రి.

మరణపర్యంతము విధేయతగలవారు దేవునితో పరలోకములో నిత్యనివాసము చేతురు. అది ఆయన కృపయే. అందు వలననే అపొ. పౌలు ఎఫెసీయులకు ఇట్లు వ్రాసాడు. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు, ఇది మీవలన కలిగినదికాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు. గనుక ఎవడును అతిశయపడవీలులేదు" (ఎఫెసీ 2:8-9).

యేసు ప్రభువునందు విశ్వాస ముంచకుండా, మారుమనసు పొంద కుండా, ఆయన నామమును ఒప్పుకొన కుండా, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందకుండా మనము రక్షింపబడలేము. తదుపరి నీతిక్రియలు చేయకుండా రక్షింపబడలేము. అయితే మన విధేయత వలనను, నీతి క్రియలవలనను రక్షణను సంపాదించు కొనలేము. రక్షణ, నిత్యజీవము అనునవి ప్రేమామయుడైన దేవుని చేతినుండి కలుగు ఉచిత వరములు. మన విధేయత ద్వారా నీతి క్రియలద్వారా ఈ వరములను మనము పొందుదుము.

"ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణ సిద్ధిపొందినవాడై మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవునిచేత పిలువబడి తనకు విధేయులైన వారందరికి నిత్య రక్షణకు కారకుడాయెను" (హెబ్రీ 5:8-10). "సత్‌క్రియను ఓపికగా చేయుచు మహిమను, ఘనతను అక్షయతను వెదకువారికి ఆయన నిత్యజీవము నిచ్చును" (రోమా 2:7). సమృద్ధియనగా నిండిపొర్లిపారుచున్నదియని అర్థము. నీతి ఘటములు కృపతో నిండి పొర్లిపారు చున్నవి. ఇందు నిమిత్తమై మనము దేవునిస్తుతించాలి, ఘనపరచాలి. ఆత్మహత్యలు చేసికొనేవారు నిరీక్షణను పూర్తిగా కోల్పోవుదురు. క్రైస్తవుని జీవితం అట్టిదికాకూడదు. క్రైస్తవుడు పాపముల విషయమై మృతినొంది క్రీస్తులో నూతనంగా జీవించువాడు.

– డేవిడ్ మేసీ

# జీవితము యొక్క విలువను గుర్తించుట

## (Realising the Value of Life)

*-Mike King*

మనము చాలాసంగతులు ఊహించుకొంటాము. ఈ ఉదయం తిరిగి లేస్తానని ఊహించుకొంటూ గత రాత్రి నిద్రపోయాను. దేవుడు మంచివాడు గనుక నేను లేచాను. అయితే ఈ భూమిపై నా సమయం సంపూర్తి అయిపోతే నేను మరణంలేని మరొక లోకంలో నిద్రమేల్కొనుట సులువే.

ఈ ఉదయం నా ఉద్యోగానికి వెళ్లుచు ప్రతివారు తమ ఉద్యోగాలకో, ఆఫీసులకో, స్కూళ్లకో త్వరత్వరగా వెళ్లుట గమనించాను. వారెంత ఆతురతతో వెళ్లుచున్నారంటే జీవితము యొక్క విలువలను మరచిపోయి ఆదుర్దాపడుచున్నట్లగుపడ్డారు.

ఈ నాటికి ఒక సంవత్సరం క్రితం నేను నాతల్లి మంచము యొద్ద నిలబడి ఆమె ప్రాణము విడుచుట చూచాను. నాటినుంచి ప్రతి దినము కొరకు నేను దేవునికి మరింత కృతజ్ఞత కలిగి యున్నాను. మానవ శరీరము జీవించుటకొరకే పోరాడుతాది. మనం జీవించి, ఈ జీవితానందములను ఆస్వాదించాలని కోరుకొనడం మన సహజలక్షణం. ఈ లోకము విడిచి వెళ్లిన వారి సందర్భములో మనకు కలగు దుఃఖానికి అదొక కారణం.


మనం దినదినం జీవించడానికి, ప్రేమించడానికి, సంతోషించడానికి మరణం ఒక గొప్ప జ్ఞాపికయై యున్నది. మన దినములెన్ని యున్నవో ఎరుగము గనుక మనకియ్యబడిన సమయంలోని ప్రతిక్షణాన్ని అనుభవించగోర్తాము. దైవజనుడైన దావీదు ఇట్లు చెప్పాడు: “ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము. దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము” (కీర్తన 118:24). మరణించిన తరువాత మన జీవితాన్ని వర్ణించుటకు ఏశిలాఫలకము వర్తించును? సణిగేవారమా? విమర్శించేవారమా? స్వార్థపరులమా? గమ్యములేనివారమా? కోపిష్టులమా? ఏమని మన జీవితం చెబుతాది?

ఈ జీవితం శ్రేష్టమైనది. అది అనుగ్రహించు ఆనందాలు, తరుణాలు అంతులేనివి. నీ సమయములో కొంత వ్యక్తిగతాభివృద్ధి కొరకు, దేవుని సేవకొరకు, యితరుల క్షేమాభివృద్ధి కొరకు ఎందుకు వినియోగించరాదు? మన జీవితాన్ని యితరుల కొరకు వెచ్చించితే, దాని విలువను తిరిగి పొందే అవకాశాలు మెండు! – మైక్ కింగ్

# దేవుని హస్తము

## (The Hand of God)

*-Bobby Dockery*



దేవుని హస్తము, దేవుని చేయి అను పదములు తరచు లేఖనములలో మనకు కనబడును. మనం పాడేపాటలలో కూడ యిది తరచు మనకు కనబడును. అనేక అపూర్వవిధములుగ దేవుని హస్తము మనకు కనబడ్తాది.

**సృష్టియొక్క హస్తము:** దేవుని హస్తము వలన మనం నివసించు ఈ లోకము సృజింపబడెను. నిర్దేవులు, నాస్తికుల యుగములో మనము నివసించు చున్నాము. బైబిలు చెప్పుసృష్టి క్రమము కాదనుచు అమెరికాలో వార్తాపత్రికల లోను, విద్యార్థుల పుస్తకములలోను వ్యాసములు ముద్రించబడుచున్నాయి. ఈ లోకం ఎట్లు కలిగింది? దీనికి ఒకే ఒక్క జవాబున్నది: సర్వశక్తిగల దేవుడు మాట్లాడారు, ఆయన హస్తము ఈ విశ్వాన్ని నిర్మించింది. "ఆదియందు నీవు భూమికి పునాది వేసితివి, ఆకాశములు కూడ నీ చేతి పనులే (కీర్తన 102:25).

**సంరక్షించు హస్తము:** మనలను సృజించిన హస్తమే మనలను పోషించు హస్తము కూడాను. "జీవరాసుల ప్రాణమును మనుష్యులందరి ఆత్మలును ఆయన వశమున నున్నదిగదా" (యోబు 12:10). అన్ని విషయములలో దేవుని హస్తమున్నదని మనము తెలిసికొన గలము. సంరక్షించు దేవుని హస్తము, దీవించే హస్తము, కాపాడే హస్తము. "దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆ పత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు" (కీర్తన



46:1). "శ్రేష్ఠమైన ప్రతియీవియు, సంపూర్ణమైన ప్రతివరమును పరసంబంధమైనదై జ్యోతిర్మయుడగు తండ్రియొద్ద నుండి వచ్చును; ఆయన యందు ఏ చంచలత్వమైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు" (యాకోబు 1:17). ఆకాశపువాకిండ్లు విప్పి ఆయన హస్తము తరచు మానవజాతిని ఆశీర్వదించుచునే యున్నది (మలాకీ 3:10).

**రక్షణ హస్తము:** ప్రేమించు దేవుని హస్తమునకు మానవుడు తిరుగుబాటు చేసి పాపము చేసాడు. "ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను" (రోమా 5:12; ఆది. కా. 3:1–6). గాని దేవుడు తన కృప చొప్పున మానవుని రక్షింప గోరారు. ఆయన యొద్దకు తిరిగి రమ్మని దేవుడు తన చేతులు చాచియుంచారు. "అవిధేయులై యెదురాడు ప్రజలకు నేను దినమంతయు నా చేతులు చాచితిని'' యని ఆయన చెప్పుచున్నారు" (రోమా 12:21). పాపములో బడియున్నవారిని రక్షించుటకు యేసు ఈ లోకమునకు వచ్చిచేసిన పరిచర్య చాచిన దేవుని చేతికి గొప్ప ఉదాహరణయై యున్నది. "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను, దీన మనస్సు గలవాడను గనుక మీ మీద నాకాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నాకాడి సుళువుగాను, నా భారము తేలికగాను ఉన్నవి" యని ఆయన చెప్పెను (మత్తయి 11:28–30).

మనం దేవుని చేతిలో యుంటే సురక్షితం. లేకుంటే శిక్షార్హులం!

**–బాబీ డోక్రీ**

# నమ్మకమైన దేవుని బిడ్డలు
## (God's Faithful Children)

*-Dale Grissom*

"యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువ గలది" (కీర్తన 116:15). కీర్తనల గ్రంథములోని ఈ వచనము మరణించిన అనేకమంది క్రైస్తవులను గూర్చి మనలను ఆలోచింప జేయుచున్నది. వైద్యరంగములో మానవులు ఎంతో పురోభివృద్ధిని సాధించినా, మరణం అందరికీ సంభవిస్తాదని మనం ఎరుగుదుము. మనం ఎంత ఖచ్చితముగా జన్మించామో, అంతే ఖచ్చితముగా మరణిస్తాము. ప్రభువు మరల వచ్చేసరికి మనలో ఎవరైనా బ్రతికి యుంటేతప్ప, అందరం మరణించుట తథ్యము. ఏలయనగా ''మనుష్యులు ఒక్కసారే మృతి బొందవలెనని నిర్ణయింపబడెను. ఆ తరువాత తీర్పు సంభవించును" (హెబ్రీ 9:27). నమ్మకమైన దేవుని బిడ్డలు దేవునితో యుండుటకు నిత్యగృహమునకు అప్పుడు పోవుదురు.

సృష్టి ఆరంభములోనే మానవునికి రక్షకుడు అవుసరం అని దేవుడు గుర్తించారు. గనుక ఆయన సంకల్పము చొప్పున సమయం ఆసన్నమైనప్పుడు దేవుడు తన ఏకైక కుమారుని ఈ లోక రక్షకునిగా పంపించారు. పాపము లేనివాడు గనుక యేసు పరిపూర్ణ బలియాగమయ్యారు. రక్షణ సువార్తకు లోబడువారందరిపాపములను ఆయన రక్తము నిర్మూలించును మరియు ఆయనకు నమ్మకముగా యున్నవారిని ఆయన రక్తము పాపమునుండి కడుగుచు యుండును. గనుక క్రీస్తు సంఘ సభ్యులుగా యున్నందున మనం ఆయనకు ఎంతో కృతజ్ఞత కలిగియుండాలి. ఆయన వాగ్దానము చేసిన నిత్య జీవము కొరకు కూడ కృతజ్ఞత కలిగియుండాలి (ప్రకటన 2:10).

నమ్మకమైన దేవుని బిడ్డలు పరలోకంలో అనుభవించే నిత్యశాంతిని ప్రకటన 21:4 ఇట్లు వర్ణించుచున్నది: ''ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు. దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు. మొదటిసంగతులు గతించిపోయెను". పరలోకము చాలా ఆశ్చర్యకరమైనది. మనం సంతోషముతోను, శాంతితోను నిత్యము నింపబడియుందుము. నమ్మకమైన దేవుని బిడ్డలకు ఈ వాగ్దానం ఎంత ఆశ్చర్యకరమైనదో!!

–డేల్ గ్రిసమ్

# ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము?

## How Shall we escape if we neglect so great Salvation

*-Leroy Brownlow*

*"ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? (హెబ్రీ 2:3).*

**దేవుని వాక్యమును విని విడిచి పెట్టకూడదని మనకు హెచ్చరిక చేయబడినది:**

"కావున మనము వినిన సంగతులను విడిచి పెట్టికొట్టుకొని పోకుండునట్లు వాటియందు మరి విశేష జాగ్రత్త కలిగియుండవలెను" (హెబ్రీ 2:1). మనము వినిన సంగతులు మన మనస్సులో నుంచుకోవాలిగాని కొట్టుకొని పోనీయకూడదు. ప్రతిచోట ప్రతి సందర్భములో దేవుని వాక్యమును గట్టిగా పట్టుకొనియుండాలి. కొట్టుకొనిపోనీయ కూడదు. దేవుని రాజ్యమును వెదకుటే మానవుని ప్రాధమిక విధి (మత్తయి 6:33; ప్రసంగి 12:13). క్రీస్తును సంపాదించుకొనుటకు మనం సమస్తాన్ని నష్టముగా ఎంచుకోవాలి. (ఫిలిప్పీ 3:7-8).

దేవుని వాక్యమును విడిచిపెట్టుటకు గల కారణములు అనేక స్థావరములనుండి వచ్చును: గ్రహింపకపోవడం ఒక కారణం (మత్త 13:19); ఐహిక విచారములు మరొక కారణం. భూమి కొనుగోలు ఎడ్లు కొనుగోలు, పెండ్లాడుట మొదలగునవి (లూకా 14:16-20); ధన భోగములు (మత్త 13:22; తిమో 6:9-10), శ్రమలు లేక శోధనలు (మత్త 13:20-21), దురభిమానము (మత్త 13:15); ఈ లోకాశలు, వాటి ప్రేమ (I యోహా 2:15-17), సుఖ భోగములు (2 తిమో 3:4;I తిమో 5:6); మనుష్యులను సంతోషపెట్ట వలెననే కోరిక (గలతీ 1:10); మరియు సత్యము యెడల ప్రేమ లేకపోవుట మొదలగునవి (2 థెస్స 2:10-12).

**నిర్లక్ష్యము వలన కలుగు ప్రమాద ముల హెచ్చరికలో రెండు సత్యములు:**

1. దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడి యున్నది. అది అటుయిటు కొట్టుకొని పోవునది కాదు. స్థిరముగా యుండేది. అది ఖచ్చితం.

2. ప్రతి అతిక్రమమును, అవిధేయతయు న్యాయమైన ప్రతి ఫలము



పొందియున్నది. అతిక్రమము అనగా హద్దుదాటి వెళ్లుట, క్రియాజనక పాపము (I యోహాను 3:4), అవిధేయత అనగా ఆజ్ఞాపింపబడిన దానికి లోబడకుండుట, అశ్రద్ధ వలన పాపము (యాకోబు 4:17). ఈ రెండు రకాల పాపములకు న్యాయమైన ప్రతిఫలము దొరికింది. న్యాయపరంగా వారు శిక్షింపబడ్డారు. "దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక పాతాళలోకమందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను. మరియు ఆయన పూర్వకాలమందున్న లోకమును విడిచిపెట్టక భక్తిహీనుల సమూహము మీదికి జల ప్రళయమును రప్పించినప్పుడు, నీతిని ప్రకటించిన నోవహును మరి యేడుగురిని కాపాడెను. మరియు ఆయన సొదొను, గొమొఱ్ఱాలను పట్టణములను భస్మము చేసి, ముందుకు భక్తిహీనులగువారికి వాటిని దృష్టాంతములుగా నుంచెను" (2 పేతురు 2:4-6). గనుక మనకనుగ్రహించిన రక్షణను నిర్లక్ష్యము చేస్తు, శిక్షను తప్పించుకొందుమని మనం భావించరాదు.

**ఈ రక్షణ గొప్పదైనను, మానవుడు వింటేనే గాని అది అతనికి లభించదు: (హెబ్రీ 2:3)**

ఆశీర్వాదములననుభవించాలంటే వాటిని మనం సొంతము చేసికోవాలి. గ్రంథము మంచిదే కావచ్చునుగాని ఏమైనా మేలు పొందాలంటే దాన్ని మనం చదువాలి. సూర్యుని వెలుగు చీకటిని దూరపరుస్తోంది. దాన్ని చూడాలంటే మన కళ్లు తెరవాలి. తోటలో కూరగాయలు మంచివే, గాని వాటిని తింటేనే గాని మనకు బలం రాదు. రోగానికి మందు బిళ్లలు మంచివే, గాని వాటిని మ్రింగితేనే రోగం నయమవుతాది.

క్రైస్తవ్యములో యున్న సత్యములు కూడ అంతే, అవి క్రీస్తునుండి కలిగాయి, స్థిరపరచబడ్డాయి (హెబ్రీ 2:3). గాని వాటిని మనం నిర్లక్ష్యం చేస్తే అవి రక్షించవు. వాక్యము నిచ్చుటలో క్రీస్తు తన వంతు నెరవేర్చారు, దానికి లోబడుచు, మానవుడు తన వంతు నెరవేర్చాలి (హెబ్రీ 5:8-9).

**రక్షణను నిర్లక్ష్యము చేయువారు తప్పించుకొనలేరు:**

ఘోరనేరస్థులు మాత్రమే శిక్షింప బడుటయేగాక రక్షణను నిర్లక్ష్యము చేసిన వారందరు శిక్షింపబడుదురు. దొంగలు దోపిడీదారులు, నరహంతకులు, వ్యభిచారులు మాత్రమేగాదు, రక్షణను నిర్లక్ష్యము చేసిన వారందరు శిక్షపాలగుదురు. నిర్లక్ష్యము మాత్రమే మానవుని నాశనం చేయును. రోగియైనవాడు ఔషధమును సేవించు టకు నిర్లక్ష్యము చేస్తే మరణిస్తాడు. పాప విరుగుడును నిర్లక్ష్యము చేస్తే నిత్య మరణము తప్పదు.

భౌతికంగా విలువైన ప్రతి దానిని నిర్లక్ష్యము నాశనం చేస్తాది. అది పళ్లను నాశనం చేస్తాది, ఆరోగ్యాన్ని కూలదోస్తాది, స్నేహములను విడగొడ్తాది, మంచిపొలాన్ని బీడుభూమిగా చేస్తాది, వ్యాపారాన్ని కూలగొడ్తాది, అందమైన యిల్లు పాడు చేస్తాది.

**నిర్లక్ష్యము తీర్పుదినాన్న అనేకులను నాశనం చేస్తాది:**

1. నిర్లక్ష్యము వహించిన వాడు యిసుక మీద తన యిల్లు కట్టుకొనును (మత్త 7:24-27).

2. సువార్తకు అవిధేయులైన వారి గతి యేమవును? అని పేతురు ప్రశ్నించుచున్నాడు (I పేతురు 4:17). 2 థెస్స 1:7-9లో దాని జవాబున్నది: "ప్రభువైన యేసు తన ప్రభావమును కనపరచు దూతలతో కూడ పరలోకమునుండి అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగని వారికిని మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయును".

3) ఒకే తలాంతును పొందినవాడు నిర్లక్ష్యము వలన శపించబడ్డాడు (మత్త 25:41-46).

**క్రైస్తవుడు తన పిలుపును, ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు జాగ్రత్తపడాలి (2 పేతురు 1:10).**

1. అతడు తన స్వంత రక్షణను కొనసాగించు కొనాలి (ఫిలిప్పీ 2:12). అతడు గురియొద్దకే పరుగిడాలి (ఫిలిప్పీ 3:13-14). మంచి నిర్ణయాలుగైకొంటేనే చాలదు. కృషి చేయాలి.

2. అపొస్తలులు గైకొనిన నిర్ణయాలను గూర్చి మనం పెద్ద చదువముగాని వారి క్రియలను గూర్చి ఎక్కువ చదువుతాము.

3. ఫేలిక్స్‌వలె అనేకులు మరొక తరుణము కొరకు కనిపెడ్తారు (అపొ. కా. 24:24-25). అది ఎన్నడు రాదు. ఇదిగో ఇదియే రక్షణ దినము, ఇదియే అనుకూల సమయము. "నేడు మీరాయన మాట వినిన యెడల మీ హృదయములను కఠిన పరచుకొనకుడి" (హెబ్రీ 4:7).

**–లీరోయ్ బ్రౌన్లో**

# GOD GAVE US CHILDREN

**Joslyn Ramsubhag**

God gave us  Children
So small and so cute;
We hug them and kiss them
And play peek a boo.

God gave us children
They grow every day;
we spank them and train them
And watch them not stray.

God gave us children
So restless are some;
We groom them and prune them
And teach them good fun.

God gave us children
They try us each day
Though kicking and fussing,
we demand they obey.

God gave us children
who insist on their own way;
we give in and ignore them
And spoil them everyday.

God gave us children
Each one to discipline,
To shape them and rule them
Then give back to Him.

# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

Telugu : Subhavartha Channel Sunday 6.00 p.m
Rakshana Channel Wednesday 6.30 p.m
Rakshana Channel Thursday 2.30 p.m
Kanthi TV : Everyday 7:30 AM
Kanthi TV : Everyday 3:30 PM
Speakers : Ricky, Ronnie & Joshua Gootam

Hindi : Shubhasandesh Channel Sunday & Tuesday 7.00-7.30 pm
Speakers : Francis, Vinay, & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

Malayalam: Jai Hind Channel Saturday 6.00-6.30 a.m
Speaker : P.K. Varghese

Tamil : Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6.45 - 7.00 p.m.
Holy Cross T.V. Sunday 6.30-6.45 a.m (Only in Puducherry)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m (in Tirunelveli Dist)
Speakers : Philemon & Kingsley

Tamilan T.V. Monday 7.00 - 7.15 a.m
Thursday 9.30 - 10 p.m.
Saturday 7.15 - 7.30 a.m.
Speaker : Rajanayagam

Tamilan T.V. Monday 6.00 - 6.15 a.m.
Saturday 6.15 - 6.30 p.m.
Speaker : Arjunan

**TAMIL RADIO PRAGRAMS FROM SRI LANKA RADIO**
Sunday to Wednesday 5.30 - 5.45 p.m.
Speakers : Douglas & P.R. Swamy
Saturday 5.30 - 5.45 p.m., speakers : Arjunan

Please write to these addresses for
Bible correspondence courses, Magzines,
and other Christian Literature in your language.

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**